సంపుటము VIII
నెం. 1

21 ఏప్రిల్, 1990,
శనివారము,
(శక సం. 1912,
వైశాఖం-1)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

విషయ సూచిక


| | | పేజీ.నెం. |
|---|---|---|
| 1. | ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు. | .. 1 |
| 2. | స్వల్పవ్యవధి ప్రశ్న - వాగ్రూప సమాధానములు. | .. 31 |
| 3. | సభా కార్యక్రమము. | .. 33 |
| 4. | హోం శాఖామంత్రి ప్రకటన: నిజామాబాదు జిల్లా, బన్సువాడలో పోలీసుల కాల్పుల గురించి. | .. 45 |
| 5. | సభా కార్యక్రమము | .. 50 |
| 6. | రూల్ 304 క్రింద సభ దృష్టికి తీసుకువచ్చిన విషయము. | |
| | (1) తెలుగుగంగ ప్రాజెక్టులో భాగమైన కండలేరు జలాశయం కోసం సేకరించిన భూములకు నష్టపరిహారం చెల్లింపులో జరిగిన అవకతవకలను గూర్చి, నిధుల దుర్వినియోగాన్ని గూర్చి. | .. 53 |
| | (2) మెదక్ జిల్లా కోహిర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన సబ్ ఇన్స్‌పెక్టరు ఇద్దరు అడ్వకేట్లను చట్టవిరుద్ధంగా నిర్బంధించి బాధ పెట్టుట గూర్చి. | 74 |


(తరువాయి 3వ కవరులో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.
1990.

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

### ప్రధానాధికారులు

| | |
|---|---|
| సభాపతి | : శ్రీ పి. రామచంద్రారెడ్డి |
| ఉపసభాపతి | : శ్రీ ఎ. ధర్మారావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : శ్రీ కె. ప్రభాకరరావు |
| | : శ్రీమతి ఎస్. ఉమాదేవి వెంకటారామరెడ్డి |
| | : శ్రీ డి. శ్రీపాదరావు |
| | : శ్రీ కె. కళావెంకటరావు |
| | : శ్రీ కె. ఎర్రన్నాయుడు |
| | : శ్రీ జి. యాదగిరిరెడ్డి |
| కార్యదర్శి | : శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శి | : శ్రీ పి. సత్యనారాయణశాస్త్రి |
| ఉపకార్యదర్శులు | : శ్రీ వి.వి. భాస్కరరావు |
| | : శ్రీ ఎస్. సూర్యనారాయణమూర్తి |
| సహాయ కార్యదర్శులు | : శ్రీమతి ఎస్.జి. సుమిత్రాబాయి |
| | : శ్రీ ఏ. పద్మనాభన్ |
| | : శ్రీ జి. సూర్యనారాయణరెడ్డి |
| | : శ్రీమతి ఎం.వి.ఎస్. జయలక్ష్మి |
| | : శ్రీ టి.వి. రామారావు |
| | : శ్రీ జి. రంగారెడ్డి |
| | : శ్రీ కె. శౌరిరెడ్డి |
| | : శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| | : శ్రీ ఏ.డి. భాస్కరరెడ్డి |
| చీఫ్ రిపోర్టర్ | : శ్రీ ఎం.హెచ్. కేశవరావు |

పేజి నెం.


| | | | |
|---|---|---|---|
| 7. | సభా సమక్షములో వుంచిన పత్రము | .. | 75 |
| 8. | సభా సమక్షములో వుంచిన సభాసమితి నివేదిక | .. | 76 |
| 9. | సభా కార్యక్రమము. | .. | 76 |
| 10. | 1990-91 సంవత్సరమునకు బడ్జెటు గ్రాంట్లకొరకు అభ్యర్థన. | .. | 77 |

| | | |
|---|---|---|
| 1. అభ్యర్థన నెం. | XII | పోలీస్ పరిపాలన |
| 2. అభ్యర్థన నెం. | XIII | జైళ్ల పరిపాలన |
| 3. అభ్యర్థన నెం. | XVI | అగ్నిమాపక సేవలు |
| 4. అభ్యర్థన నెం. | XIV | స్టేషనరీ, ముద్రణాశాఖ |
| 5. అభ్యర్థన నెం. | X | ట్రెజరీ లెక్కల మరియు ఇతర కోశ సంబంధ సేవలు |
| 6. అభ్యర్థన నెం. | XVII | పింఛనులు |
| 7. అభ్యర్థన నెం. | L | ప్రభుత్వోద్యోగులకు రుణములు మరియు ఇతర వివిధ ఋణములు |
| 8. అభ్యర్థన నెం. | III | న్యాయపాలన |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(రెండవ సమావేశము : ఇరవై ఐదవ రోజు)

శనివారము, ఏప్రిల్ 21, 1990.

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

## ప్రశ్నలు — వాగ్రూప సమాధానములు

### ఎస్.ఎఫ్.డి.సి. ఋణాలతో మండలస్థాయిలో మినీ థియేటర్లను నిర్మించుట

294—

*1648—శ్రీ ఎం. మోహన్‌రెడ్డి:— యువజన వ్యవహారాల, క్రీడల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) మండల కేంద్రాలలో మిని థియేటర్ల, శాశ్వత థియేటర్లు నిర్మించుటకు రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థ ఎన్నింటికి ఋణాన్ని ఇచ్చింది;

(ఆ) ఇంకా ఎన్ని దరఖాస్తులు అపరిష్కృతంగా ఉన్నాయి;

(ఇ) సదరు సంస్థ నష్టాలలో నడుచుచున్నదా?

యువజన వ్యవహారాల, క్రీడల శాఖామంత్రి (శ్రీ వి. హనుమంతారావు):— (అ) తెలుగు చలనచిత్ర కళా వికాసం పథకం క్రింద తేదీ 31-3-1990 నాటికి మొత్తం 52 సెమీ పర్మనెంటు/పర్మనెంటు థియేటర్లకు చలనచిత్ర అభివృద్ధి మండలి ఋణాలు మంజూరు చేసింది.

(ఆ) ఒకటి మాత్రమే.

(ఇ) లేదండీ.

శ్రీ డి. చిన్నమల్లయ్య (ఇందుర్తి):— మొత్తము రాష్ట్రములో ఉన్న అన్ని మండలాలలో చలనచిత్ర పరిశ్రమకు సంబంధించిన థియేటర్లను 52 మాత్రమే చేపట్టారా? మిగిలిన 80 థియేటర్లను చేపట్టడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తుందా? ఈ 52 థియేటర్లు కూడా ఏ ఏ మండలాలలో చేపట్టారు?

శ్రీ వి. హనుమంతరావు:— మొత్తం 368 మండలాలను ఐడెంటిఫయి చేశాము. అందులో 53 అప్లికేషన్స్ రావడం జరిగింది. 52కు శాంక్షన్ చేశాము. గౌరవ సభ్యులు అడిగారు. ఆ థియేటర్ల పేర్లు ఏమని అడిగారు. అది పెద్ద లిస్టు ఉంది.

మిస్టర్ స్పీకర్:— కరీంనగర్‌కు సంబంధించి ఏమి వుంది?

---

* An asterisk before the name indicates confirmation by the Member.

శ్రీ వి. హనుమంతరావు:– వెంకటేశ్వర టాకీస్; తాండూరు అదిలాబాదు, పరమేశ్వరి థియేటర్, దిల్వార్‌పూర్ బోత్ మండల్, అదిలాబాదు జిల్లా. శాంతి పిక్చర్ ప్యాలెస్ .....

మిస్టర్ స్పీకర్:– ఆ లిస్టును సర్క్యులేట్ చేయండి.

శ్రీ వి. హనుమంతరావు:– టేబుల్ మీద పెడతాను.

శ్రీ ఎ. మోహన్‌రెడ్డి (మదనపల్లి):– మిని థియేటర్లకు ఎంత లోను శాంక్షన్ చేశారు? శాశ్వత థియేటర్లకు ఎంత లోను శాంక్షన్ చేశారు?

శ్రీ వి. హనుమంతరావు:– మినీ థియేటరు అని అనరు. సెమి–పర్మనెంటు థియేటర్, పర్మనెంటు థియేటర్ అని అంటారు. సెమి–పర్మనెంట్ థియేటరుకు 2 లక్షలు ఇస్తాము. దానితోపాటు 55 వేలు సబ్సిడీ ఇస్తాము. అదేవిధంగా, పర్మనెంటు థియేటరుకు 3 లక్షలు ఇస్తాము. 87 వేలు సబ్సిడీ ఇస్తాము. ఆ లిస్టు టేబుల్‌మీద పెడతాను.

Mr. Speaker:- Q.No. 295(*943) postponed at the request of the Minister.

### ప్రభుత్వ పంపిణీ వ్యవస్థకు బియ్యం కేటాయింపు

296–

*550–శ్రీ ఎ. మాధవరెడ్డి (భువనగిరి):– పౌర సరఫరాలశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1988–89, 1989–90 సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పంపిణీ వ్యవస్థకు కేంద్ర ప్రభుత్వం ఎంత పరిమాణపు బియ్యాన్ని కేటాయించి, సరఫరా చేసింది;

(ఆ) మొత్తం పరిమాణం బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వం సరఫరా చేసిందా? లేనిచో తగ్గుదలకు కారణాలేమి?

పౌరసరఫరాల శాఖమంత్రి (శ్రీ ఎం. పద్మనాభం):– (అ) 1988–89 పంట సంవత్సరంలో 8.50 లక్షల టన్నులు, 1989–90 పంట సంవత్సరంలో ఏప్రిల్ నెల వరకు 4.80 లక్షల టన్నుల బియ్యాన్ని కేంద్రప్రభుత్వం సరఫరా చేసింది.

(ఆ) ప్రజా పంపిణీ వ్యవస్థకు కావలసిన దానిలో కొంత భాగాన్ని మాత్రమే కేంద్ర ప్రభుత్వం సరఫరా చేస్తున్నది. మిగిలిన పరిమాణాన్ని పౌరసరఫరాల సంస్థ కొనుగోలు చేసింది. రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వం చేసే విడుదలలో సబ్సిడీని పరిమితం చేయాలని భావించినందువల్ల అధిక పరిమాణాన్ని జారీ చేయడానికి కేంద్ర ప్రభుత్వం విముఖతను చూపుతున్నది.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– 1988–89లో 8.50 లక్షల టన్నులని అన్నారు. 1989–90లో 4.8 లక్షల టన్నులు అన్నారు. అంటే గతములో కేంద్రములో అధికారంలో

వున్న కాంగ్రెసు ప్రభుత్వము, అప్పుడు ఇక్కడ అధికారంలో తెలుగుదేశం ప్రభుత్వముప్తై సవతితల్లి ప్రేమ చూపి. రైస్ ఎలాట్‌మెంట్‌లో తక్కువ చేసిందన్నమాట వాస్తవమేనా? అదే విధంగా ఈ సంవత్సరం సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ నుండి ఎంత ప్రొక్యూర్ చేస్తున్నారు? ఎఫ్.సి.ఐ.కి ఎంత ఇస్తున్నారు? రాష్ట్రానికి కావలసిన రు. 2 ల కె.జి. బియ్యం పథకానికి కావలసిన బియ్యం కేంద్రం నుండి ఎన్ని లక్షల టన్నులు ఇవ్వబోతున్నారు?

శ్రీ ఎం. పద్మనాభం:– 1983–84లో ఎఫ్.సి.ఐ. ప్రొక్యూర్ చేసింది 14,84,263 టన్నులు. అందులో రాష్ట్రానికిచ్చింది 10 లక్షల 10 వేల టన్నులు. 1984–85లో 15 లక్షల టన్నులయితే, రాష్ట్రానికి 10 లక్షల 75 వేల టన్నులు యిచ్చారు. 1985–86లో 15 లక్షల 72 వేల టన్నులయితే, 11 లక్షల 50 వేల టన్నులు ఇచ్చారు. 1986–87లో 14 లక్షల 68 వేలు అయితే, 11 లక్షల 60 వేల టన్నులు ఇచ్చారు. 1987–88 లో 15 లక్షల 20 వేలు అయితే, 9 లక్షల 65 వేల టన్నులు ఇచ్చారు. 1988–89లో 14 లక్షల 82 వేలు అయితే, 8 లక్షల 50 వేల టన్నులు, 1989–90లో 20 లక్షల టన్నులు ప్రొక్యూర్ చేయాలి. అందులో 13 లక్షల, 34 వేల టన్నులు వారు ఇస్తామని చెప్పడం జరిగింది. 1989–90 అంటే ఈ సంవత్సరం సెప్టెంబరు వరకు అన్నమాట.

శ్రీ కె. రామచంద్రరావు (కొల్హాపూర్):– గత ఫిబ్రవరిలో 22 వ తేదీన మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారు కేంద్ర ప్రభుత్వాన్ని సబ్సిడీ బియ్యం ఏదయితే వుందో దాన్ని కేంద్రం భరించాలని ఏమైనా కేంద్ర ప్రభుత్వానికి లేఖ వ్రాశారా? వ్రాస్తే, ఆ లేఖ వివరాలేమి. గతములో 185 పైసలకు బియ్యాన్ని కేంద్రం సప్లయి చేస్తుందని గత ప్రధాన మంత్రి రాజీవ్‌గాంధీగారు చెబుతూ వున్నారు. దానివల్ల రాష్ట్రానికి ఆదాయం పెరుగుతుందనే మాట వాస్తవమేనా? ఆ ఆదాయం వస్తే, ఆ ఆదాయాన్ని కేంద్ర ప్రభుత్వమే భరించాలని చెప్పడంలో వున్న ఆంతర్యం ఏమి? ఆ లేఖ వివరాలు ఏమో తెలుపుతారా?

శ్రీ ఎం. పద్మనాభం:– 1990–91లో ఎఫ్.సి.ఐ. 30 లక్షల టన్నులు ప్రొక్యూర్ చేస్తే, 20 లక్షల టన్నులను రాష్ట్ర అవసరాలకు ఇమ్మని లెటరు వ్రాశాము. దానిమీద వారు 20 లక్షల టన్నులు ఇవ్వడానికి అంగీకరించారు. తరువాత, ముఖ్యమంత్రిగారు 25 లక్షల టన్నులు ఇమ్మని వ్రాశారు. అది 1990–91లో అమలు జరగడం కోసము. దానివల్ల రాష్ట్రానికి 87 కోట్ల వరకు సబ్సిడీలో మిగులుతుందనే ఉద్దేశముతో ఆ లేఖ వ్రాయడం జరిగింది.

డా. ఎం.వి. మైసూరారెడ్డి (కమలాపురం):– ఇంతకు ముందు ఈ పథకానికి కావలసిన సబ్సిడీ అయితేనేమి, మొత్తం కేంద్రమే భరాయించాలని గత ప్రభుత్వము అడుగుతూ వుంది. మీరు అదే విధంగా కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతారా?

శ్రీ ఎం. పద్మనాభం:– కొంతవరకు ఎఫ్.సి.ఐ. ప్రొక్యూర్ చేసిన దానిలో కేంద్ర ప్రభుత్వము 100 కోట్ల వరకు సబ్సిడీ క్రిందనే భరిస్తున్నది. మిగతాది వ్రాయడానికి అభ్యంతరం ఏమీ లేదు. వారు భరించే స్థితిలో వుంటారో లేదో తెలియదు.

శ్రీ డి. చిన్నమల్లయ్య:– కేంద్ర ప్రభుత్వము ఏ ధరకు మనకు ఇస్తుంది? మనము రాష్ట్ర ప్రజలకు ఏ ధర ప్రకారం సరఫరా చేస్తామనే వివరణ ఇస్తే బాగుంటుంది.

శ్రీ ఎం. పద్మనాభం:– అధ్యక్షా, మన ఎఫ్.సి.ఐ. వారు సూపర్‌ఫైను వచ్చి 335 రూపాయల 65 పైసలకి కొంటున్నారు. ఫైను వచ్చి రూ. 319–90 పైసలు, కామన్ వచ్చి రూ. 304–15 పైసలు అధ్యక్షా, మన సివిల్ సప్లయిస్ శాఖ కొనుగోలు వేసిన ధరలు సూపర్‌ఫైన్ రు. 341.15 పైసలు ఫైను వచ్చి రు. 325–40, కామన్ వచ్చి రు. 309.65 పైసలు అధ్యక్షా, ఎఫ్.సి.ఐ. రాష్ట్రానికి, మన అవసరాల కోసం విడుదల చేస ధర వారు రు. 335 కి కొంటే రు. 235 కి ఇస్తున్నారు. ఫైను వచ్చి 304 రూపాయలకి ఇస్తున్నారు. కామన్ వచ్చి రు. 244 కి ఇస్తున్నారు అధ్యక్షా.

శ్రీ డి. రాజగోపాల్ (అచంట):– అధ్యక్షా, మంత్రివర్యుల సమాధానములో 1990–91కి ఈ రాష్ట్రం మొత్తం మీద ఈ పథకం అమలుజరపడానికి ఎన్ని లక్షల టన్నులు మనకు అవసరం అందులో మన కేంద్ర ప్రభుత్వాన్ని ఎంత అడుగుతున్నారు? ఎన్ని లక్షల టన్నులు మనకు అవసరం? కేంద్ర ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉందా? వారు ఇవ్వకపోతే రాష్ట్ర ప్రభుత్వం ఏమి ఆలోచిస్తున్నారు?

శ్రీ ఎం. పద్మనాభం:– అధ్యక్షా, మన అవసరాలు 25 లక్షల టన్నులు, కేంద్ర ప్రభుత్వము వారు 30 లక్షలకు 20 లక్షల టన్నులు ఇవ్వడానికి అంగీకరించారు. మిగతా 5 లక్షలు ఇవ్వమని కోరడం జరిగింది. వారు ఇచ్చినా ఇవ్వకపోయినా మనం ఆ బాలెన్సు 5 లక్షల టన్నులు కూడ కొనుగోలు చేయడానికి ఎటువంటి అభ్యంతరము ఉండదు.

శ్రీ పి. పురుషోత్తమరావు (సిరిపూర్):– అధ్యక్షా, ఈ నోటిఫైడు గ్రామాలను మరియు సబ్–ప్లాన్ ఏరియాలో ఎల్లో కార్డు ఇస్తున్నట్లు వారికే అన్ని వర్గాల వారికి బియ్యము ఇవ్వాలి అన్న ప్రతిపాదన ఇంతకు ముందు ఉండె. కాని దానిని అమలు చేయడం లేదు. ప్రభుత్వము అమలు చేయడానికి చర్యలు తీసుకుంటుందా?

శ్రీ ఎం. పద్మనాభం:– గౌరవ సభ్యులు గతములోనే నా దృష్టికి తీసుకువచ్చారు. కమిషనరుగారికి చెప్పి వెంటనే ఆ జిల్లాలో ఉన్న అధికారులకు ఆదేశాలు ఇవ్వమని చెప్పాను. ఆ ఆదేశాల ప్రకారంగా ఇప్పటికే ఇస్తూ ఉంటారని అనుకుంటున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం):– 1989–90 లో మొత్తం ప్రభుత్వ పంపిణీ గురించి ఎంత డిస్ట్రిబ్యూట్ చేశారు? ఇప్పుడు 40 శాతము, 80 శాతము ఫీడౌట్ చేస్తున్నామని చెప్పి చెప్పడం జరిగింది. ఇప్పుడు 40 శాతము 50 శాతము బోగస్ కార్డులు అన్ని వైడౌట్ స్టార్టు అయింది. ఈ సంవత్సరం ఎంత మీరు డిస్ట్రిబ్యూట్ చేయబోతున్నారు?

శ్రీ ఎం. పద్మనాభం:– రాష్ట్ర అవసరాలు 25 లక్షల టన్నులు అని చెప్పడం జరిగింది. అర్వాత ఉంది, కార్డులు లేని వారి లిస్టు కూడ తయారవుతున్నది. అందుచేత

ఇప్పుడే చెప్పేది కష్టము. రెండవది 1989–90 అన్నారు. ఇప్పటికి 1989–90 మార్చి వరకు రిలీజుచేసింది 9 లక్షల 40 టన్నులండి అధ్యక్షా.

శ్రీ సిహెచ్. వెంకట హరరామ జోగయ్య (పాలకొల్లు):– అధ్యక్షా, గతములో 15 లక్షల టన్నులు ఎఫ్.సి.ఐ. ప్రొక్యూరు చేసేది. దీంట్లో సుమారు 10 లక్షల టన్నులు వరకు స్టేటుకి ఇచ్చేది. 15 లక్షల టన్నులు ఎఫ్.సి.ఐ. ప్రొక్యూరు చేయడం వల్ల 1:1 రేషియో ప్రకారంగా ఇతర రాష్ట్రాలకి, దక్షిణాదికి ఎగుమతి చేయడానికి ఇంకొ 15 లక్షలకు పర్మిట్ ఇచ్చేవారు. ఎఫ్.సి.ఐ. ప్రొక్యూరుమెంటు అంటే 20 లక్షలు అదే స్టేటు గవర్నమెంటుకి ఇచ్చే పద్ధతిలో 30 లక్షలు కొంటాము అంటున్నారు. అంటే 30 లక్షల టన్నులు ఇతర స్టేట్సుకి ఎగుమతి చేయడానికి 1:1 రేషియో ప్రకారంగా రైతులకు తిరిగి పర్మిట్ ఇవ్వవలసి వస్తుంది. దీని ప్రకారం రాష్ట్రంలో ఉండేటటువంటి సర్‌ప్లస్ ఇంకా ఎక్కువగా ఇతర రాష్ట్రాలకు ఎగుమతి అయ్యేటటువంటి దానికి అవకాశం ఉంది. దీంట్లో రాష్ట్రంలో ప్రయివేటు మార్కెట్‌లో అమ్మే రైసు మరింత పెరిగేటటువంటి అవకాశం ఉంది. కాబట్టి ఈ పోలసీ ప్రభుత్వం సరిగా ఆలోచించి నిర్ణయం చేసిందా?

శ్రీ ఎం. పద్మనాభం:– రెండు రూపాయల కిలో బియ్యం రాష్ట్రములో అమలు జరపాలి కాబట్టి ఆ ప్రొక్యూరుమెంటు అవసరం. రెండవది, ఇందాక చంద్రబాబునాయుడు చెప్పింది – ఇప్పటిదాకా 1989–90 లో ఎంత ఇచ్చారు అన్నారు. నవంబరు నుంచి ఏప్రిల్ దాకా 11 లక్షల 11 వేల 128 టన్నులు అధ్యక్షా. ఇందాక నేను మార్చి వరకు చెప్పాను. 9 లక్షల 40 వేలు చెప్పాను. సవరణ చేసుకోమని కోరుతున్నాను. అధ్యక్షా, సవరణ చేసుకుంటారని మనవిచేస్తున్నాను.

శ్రీ డి. శివరామరాజు (అత్తిలి):– అధ్యక్షా, మంత్రిగారి సమాధానములో, సరిపోయినంత కేంద్రం కూడ అంగీకరించింది, మరి 5 కే.జీల బియ్యము కె.జి. రెండు రూపాయలకు బియ్యానికి బదులు గోధుమలు ఇవ్వడానికి గల కారణం ఏమిటి ఒకవేళ డబ్బు ఏమైనా కలిసి వస్తుందా? ఎమైనా కొన్ని కోట్లు కలిసి వస్తాయనే ఉద్దేశం ఉంటే ఎన్ని కోట్లు ఆ ప్రకారంగా ప్రభుత్వానికి కలిసి వచ్చే అవకాశం ఉంది?

శ్రీ ఎం. పద్మనాభం:– గోధుమలు ఆరోగ్యరీత్యా మంచిదనే ఉద్దేశంతో 4:1 రేషియోతో కలెక్టర్సు కాన్‌ఫరెన్సులో ఒక ప్రపోజల్ వచ్చింది. దాని మీద నెలకు 40 వేల టన్నులు మన అవసరాల కోసము కేంద్ర ప్రభుత్వాన్ని అడగడం జరిగింది అధ్యక్షా. రెండవది 4:1 రేషియోతో పెట్టడంవల్ల ఈ 40 వేలు గోధుమలకు బదులు బియ్యము వల్ల మనకు సబ్సిడీ మిగులు సుమారుగా రైసు వచ్చి నాలుగున్నర లక్షల టన్నులు మిగిలేది. దానికి 74 కోట్ల రూపాయలు మనకు సబ్సిడీ మిగులుతుందనే ఉద్దేశంతో ఆ రోజు ఆ ప్రపోజల్ రికమెండు చేశారు. అయితే కేంద్రప్రభుత్వం నుంచి సమాధానం వచ్చిన తరువాత ప్రభుత్వం పరిశీలన చేసిన తరువాతనే ఇది అమలు చేయాలా వద్దా అనేది ఆలోచన చేయడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్:– క్వశ్చన్ నంబర్లు 297 (*1187) మరియు 298 (*[illegible]) సభ్యుల కోరిక పైన పోస్టుపోన్ చేయబడ్డవి.

**వరద సహాయక నిధుల మళ్లింపు**

299–

*1483–సర్వశ్రీ సిహెచ్. జయరాం బాబు (గుంటూరు–2), కె. లక్ష్మీనారాయణ:– రెవిన్యూ శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:–

(అ) 1988–89 సంవత్సరంలో, వరద సహాయక నిధులను ఇతర పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం మళ్లించినట్లుగ సి.ఎ.జి. నివేదికలో వెల్లడించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అందుకు కారణాలేవి?

రెవిన్యూ శాఖామంత్రి (శ్రీ డి.కె. సమరసింహారెడ్డి):– (అ) (ఆ) 1988–89 సంవత్సరానికి చెందిన కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరలు నివేదిక ప్రభుత్వానికి అందలేదు.

శ్రీ సిహెచ్. జయరాంబాబు:– అధ్యక్షా, గోదావరి బ్యారేజికి జరిగిన బ్రీచెస్‌కి రాష్ట్రప్రభుత్వం డబ్బు ఖర్చు పెడుతూ మరి రాష్ట్రప్రభుత్వం నుంచి వచ్చినటువంటి నిధులను దుర్వినియోగం చేసినట్లుగా, మరి అప్పటిలో కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ రిపోర్టులో ఇవ్వడం జరిగింది. కాకపోతే ఇక్కడ టెక్నికల్‌గా 1988–89 ఉండడంవల్ల డిపార్టుమెంటు వారు ఆన్సరు ఈ రకముగా వచ్చింది. ఇది అన్ని పేపర్లలో రావడం జరిగింది. రాష్ట్ర వ్యాపితంగా ఆందోళన జరగడం కూడ జరిగింది. కనుక మంత్రిగారు 1987–88 నివేదికలో అయిన మరి ఈ సంవత్సరంలో ఇప్పుడైనా రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రం ఇచ్చిన నిధులను దుర్వినియోగం చేసినట్లుగా మరి సి.ఏ.జి. రిపోర్టులో ఉన్నదా?

Sri D.K. Samarasimha Reddy:- Sir, when I answer a question, I have to be specific. I cannot give an answer on the basis of my recollection of what has been there. Here, the question has been very very specific about the C.A.G's. Report of 1988-89. On that basis, I have to reply that the Report is not with the Government till now. Second, 1987-88, whatever the Hon'ble Member wants to have, if he writes to me, I will write to him in detail.

శ్రీ పి. వెంకటరావు (నూజివీడు):– అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారికి టెక్నికల్‌గా సి.ఏ.జి రిపోర్టు సంగతి తెలియదు గాని, ఇక్కడ మెయిన్ ఇంటెన్షన్ ఏమిటంటే ఏ హెడ్ క్రింద ఫండ్సు వస్తున్నాయో ఆ హెడ్సు క్రింద ఖర్చు పెడుతున్నారా, లేదా అన్నది ఉన్నది. దానికి సంబంధించి 1989–90లో కూడ 52 కోట్ల రూపాయలు వస్తే డైవర్టు చేసి ఖర్చు పెట్టడం జరిగింది. ఆ విషయంలో ఒకసారి జిల్లా పరిషత్తు మొత్తం జనరల్ బాడీ తీర్మానం చేయడం కూడ జరిగింది. ఆ విషయంలో ఒకసారి జిల్లా పరిషత్తులో మొత్తం దీనివల్ల పడ్డ బ్రీచెస్‌గాని టాంక్సు గాని ఖాళీ అయిపోయినవి. ఆ రకంగా వచ్చినటువంటిది ఏ హెడ్ క్రింద వచ్చినది ఆ హెడ్ క్రింద ఖర్చు పెట్టకుండా కమీషనరుగారు, లేకపోతే

గవర్నమెంటు డైవర్టు చేసిందా, లేదా అనేది మెయిన్ ఇన్‌టెన్షన్. 1988-89 లేకపోతే 1990-91 లో జరిగింది. ఈ రాష్ట్రానికి వచ్చినటువంటి ఏ డబ్బు అయినా కానివ్వండి ఆ హెడ్ క్రింద దానికి ఖర్చు పెడుతున్నారా, లేదా అనేది చెప్పమనండి. కాని అది కూడ స్పెసిఫిక్‌గా.

Sri D.K. Samarasimha Reddy:- Sir, I do appreciate the intention of the Hon'ble Member. I am sorry, I cannot answer to that supplimentary question because it has been totally different. Whenever a C.A.G. report is presented it will be presented to the House and the House will be taken into confidence. The report is not with me. That is why, I cannot answer. 8·50 ఉ.

శ్రీ పి. వెంకటరావు:- మంత్రిగారి వద్ద స్పెసిఫిక్‌గా లేదు. జనరల్‌గా డైవర్ట్ అవుతుందా లేదా? ప్రజలకు ఇబ్బంది కలుగుతోంది. వాస్తవమా? కాదా? అది కూడా మంత్రిగారి దృష్టికి రాలేదా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, వేగ్ రికలెక్షన్ ప్రకారం సమాధానం చెప్పడం భావ్యం కాదు. I have to discharge the responsibility. I will do it with all responsibility.

## ప్రకృతి వైపరీత్యాల వ్యయమును ఎదుర్కొనుటకు అధిక ఆదాయ వర్గాలవారిపై ప్రత్యేక పన్ను

300-

*1595-శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట):- రెవెన్యూ శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రకృతి వైపరీత్యాల వ్యయాన్ని భరించుటకై ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయుటకు అధిక ఆదాయవర్గాలవారిపై ప్రత్యేక పన్నును విధించుటకు ప్రతిపాదన యేదైనా కలదా;

(ఆ) అయినచో, అందుకు సంబంధించిన వివరాలేమి?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- (అ) ప్రకృతి వైపరీత్యాల వ్యయాన్ని భరించేందుకు ప్రత్యేక నిధి ఏర్పాటుకై అధిక ఆదాయ వర్గాల వారిపై ప్రత్యేక పన్నును విధించడానికి ఈ రోజు వరకు ఎట్టి ప్రతిపాదనలు లేవు.

(ఆ) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ ఎం. ఓంకార్:- మన రాష్ట్రం తరచు వరదలకు, దుర్భిక్ష పరిస్థితులకు గురి అవుతూ సగటున సంవత్సరానికి రు. 15 వందల కోట్లు జాతీయ సంపద నష్టపడుతున్న

దృష్ట్యా, దాని నుంచి రాష్ట్రాన్ని విముక్తి చేయ్యడానికి - ఇరిగేషన్, పవర్ ప్రాజెక్టులను తీసుకుంటే సుమారు రు. 20 వేల కోట్ల వరకూ అవుతుంది కదా? దానిని ఏ విధంగా ఖర్చు చేస్తారు? ఇప్పుడయిన ధనిక వర్గాల మీద ప్రకృతి విపత్తు పన్ను వేస్తారా? మాస్టర్ ప్లాన్ తయారు చేస్తారా? ఎప్పుడు చేస్తారు?

Sri D.K. Samarasimha Reddy:- Mr. Omkar definitely deserves to be congratulated because he has been championing the subject from the very beginning and he has been to some extent right also. అని సవినియంగా మనవిచేస్తున్నాను. Keeping in view the tax structure and basing on the financial structure of the State, we have to take very careful look at the subject. So far, we have not contemplated anything on this subject.

Sri P. Asokagajapathi Raju (Vizianagaram):- Sir, the Government have the will to levy the tax under whatever name they call it. I want one clarification from the Minister. Will this Government atleast initiate such steps?

Sri D.K. Samarasimha Reddy:- Sir, I do appreciate the will of the Member but in questioning the will of the Government, I humbly submit to the Member that there is no lack of will from the part of the Government. The only thing is that the tax structure and the sweeping changes that are to be likely taken are to be kept in mind. A decision will be taken after careful consideration. That we will do it.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):- అధ్యక్షా, ప్రకృతి వైపరీత్యాల వ్యయాన్ని తగ్గించడానికి ప్రత్యేకంగా నిధి అంటే అధికాదాయం గల వారి మీద ఈ ప్రభుత్వం పన్ను వేయడానికి చర్య తీసుకుంటారా? చిత్తశుద్ధి ఉందా? లేకపోతే వారిని మినహాయిస్తారా? నిధులు సేకరించవలసిన అవసరం ఉంది.

మిస్టర్ స్పీకర్:- ఆన్సర్ వచ్చింది. అడిగిందే మళ్ళీ అడగవద్దు.

శ్రీమతి ఇ. సీతారామమ్మ (కూచినపూడి):- రైతాంగం నష్టపడుతోంది. వారిని ఆదుకోడానికి ప్రభుత్వం ఏదయినా రైతు సహకార ఆర్థిక సమాఖ్యను ఏర్పాటు చేస్తుందా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- రైతుల సహకార సమాఖ్యకు, ఈ పన్నుకు సంబంధించిన ప్రశ్నకూ సంబంధం లేదు.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- About the tax burden, if you want, you can answer.

Sri D.K. Samarasimha Reddy:- So far as that is concerned tax is on the other side and so far as burden is concerned, we will take it. Already there is luxury tax and it is in vogue. అదే పద్ధతిలో ఇంకా ఎక్కడెక్కడ వేయాలనేది ఆలోచిస్తాము.

శ్రీమతి ఇ. సీతారామమ్మ:- ప్రత్యేకంగా రైతాంగాన్ని ఆదుకోడానికి ప్రయత్నం చేస్తారా?

మిస్టర్ స్పీకర్:- చెప్పారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నకిరేకల్):- ధనవంతుల మీద ప్రకృతి విపత్తు పన్ను వేయమంటే ఆలోచిస్తామన్నారు. ప్రతి సంవత్సరమూ మన రాష్ట్రం ప్రకృతి వైపరీత్యాల వల్ల బాగా నష్టపోతోందని మంత్రిగారే అంగీకరించారు. దానిని ఎదుర్కోడానికి ఏ రకంగా ఆలోచిస్తున్నారు? పిల్లికి బిచ్చం వేసినట్లు మూడు మెతుకులు వేస్తే ఎట్లా? నెల్లూరు జిల్లాలో కరువు అంటే రు. 2 కోట్లు ఇస్తే ఏ మూలకూ చాలదని సభ్యులు ఆందోళన చెందారు. పిల్లికి బిచ్చం వేసినట్లు, ఇదే పద్ధతి ఉంటే ఎట్లా? ఎట్లా ప్రకృతి వైపరీత్యాల నష్టాన్ని ఎదుర్కోడానికి ఆలోచిస్తున్నారు? బడ్జెటులో 10 శాతం ప్రక్కకు పెట్టండి అంటే పెట్టారు. పన్నువేయండి అంటే ఆలోచిస్తామంటారు. ఎట్లా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- నెల్లూరు జిల్లా విషయంలో రు. 2 కోట్లు ఇస్తే మొత్తం కరువుపోతుందని మేమూ చెప్పడం లేదు. I have made it very clear that this is only a tentative release and further releases will be made. టాక్సేస్ విషయం చెప్పాను. ప్రతిపక్షనాయకులను సమావేశపరచి కొందరు అధికారులతో డిస్కస్ చేస్తాను. About the tax structure - we will take you into confidence. We will brief you in advance. With your consent and co-operation, we will take up the action.

శ్రీ ఎం. ఓంకార్:- మంత్రిగారు మాటలతో ఆకలి దప్పులు తీర్చడానికి ప్రయత్నిస్తున్నారు. ఫరవాలేదు. నేను రెండు ఉప ప్రశ్నలు అడుగుతాను. ఈ రాష్ట్రాన్ని కరువు కాటకాల నుంచీ, వరదల నుంచీ విముక్తి చెయ్యడానికి ఒక శాశ్వతమైన పథకాన్ని రూపొందించడానికి ఒక మాస్టర్ ప్లాన్ తయారు చేస్తారా? చెయ్యాలి. మొదటి నుంచీ నేను చెబుతున్నాను. ప్రశ్న కూడా వర్డింగ్‌లో సరిగ్గా రాలేదు. ప్రకృతి విపత్తు ఖర్చు పూడ్చడానికి అని కాదు. ప్రకృతి విపత్తు పన్ను విధించి, ఇరిగేషన్, పవర్ ప్రాజెక్టుల నిర్మాణానికి రు. 20 వేల కోట్లు సుమారు ఖర్చవుతుంది కనుక ఆ డబ్బు బడ్జెటులో సాధారణ పన్నుల ద్వారా రాదు కనుక రు. 5 లక్షలు అంత కంటే ఎక్కువ ఆదాయం గల వారి మీద నేచురల్ కెలామిటీస్ టాక్స్ అనో సర్‌ఛార్జి అనో చెప్పి వేస్తే బాగుంటుంది. దానిని నిపుణుల కమిటీ వేసి ఆలోచిస్తారా? మాస్టర్ ప్లాన్ తయారు చేసి, ప్రకృతి విపత్తు పన్ను విధిస్తూ, కరువు, వరదల నుంచి రాష్ట్రాన్ని విముక్తి చేయడానికి ఆలోచిస్తారా?

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- పరిశీలిస్తాము·

·00 శ్రీ జి· ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు):- చిత్తూరు జిల్లాలో కరువు పరిస్థితి ఉంది· నిన్న నెల్లూరుకు రు· 2 కోట్లు ఇచ్చామని చెప్పారు· చిత్తూరు జిల్లాకు ఎంత ఇస్తున్నారు? చిత్తూరు జిల్లాలో కరువుగా ఎన్ని మండలాలను ప్రకటించారు?

మిస్టర్ స్పీకర్:- ప్రశ్న ఏమిటంటే - "Whether there is any proposal to levy a special tax on higher income classes to constitute a special fund to meet the expenses of natural calamities". చిత్తూరుకు వేరే అడగండి చెపుతారు·

శ్రీ జి· ముద్దుకృష్ణమనాయుడు:- మేము 304 ఇచ్చాము, రాలేదు, సార్· కాలింగ్ అటెన్షన్ క్రింద కూడా ఇచ్చాము· నెల్లూరుకి వచ్చింది, కడపకి వచ్చింది కాని చిత్తూరు జిల్లాకు రాలేదు· We have allowed notices given on all 'natural calamities". You may please findout in my office.

శ్రీ జి· ముద్దుకృష్ణమనాయుడు:- కరువు కూడా ప్రకృతి వైపరీత్యమే· మినిస్టర్‌గారు చెప్పడానికి రెడీగా ఉన్నారు· చెప్పమనండి·

మిస్టర్ స్పీకర్:- రిలవెన్సీ ఉండాలి· It is not at all relavant. It is my duty to find out whether there is relavancy or not.

Sri G. Muddukrishnamanaidu:- He is ready to answer. Please ask him.

Mr. Speaker:- No, I will not ask him.

### తహశీల్దార్ల పదవుల పునరుద్ధరణ

301-

*1692-(క్యూ)-సర్వశ్రీ ఎన్· రాఘవరెడ్డి, టి· వెంకటేశ్వరరావు, కుంజ బొజ్జి, కె· రాములు:- రెవిన్యూ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) తహశీల్దార్ల పదవులను పునరుద్ధరించుటకు, ఎం·ఆర్·ఓ·ల అధికారాలను తగ్గించుటకు ప్రభుత్వం ఆలోచించుచున్నదా;

(ఆ) అయినచో, సదరు పదవుల పునరుద్ధరణకు కారణాలతో సహా అందుకు సంబంధించిన వివరాలేమి?

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- (అ) (ఆ) మండల రెవిన్యూ అధికారి, రెవిన్యూ డివిజనల్ అధికారి/సబ్-కలెక్టరుల మధ్య పాలనాపరమయిన సౌలభ్యం కోసం ఒక అధికారిని ప్రవేశపెట్టాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది· ఈ ఏర్పాటును, ఆమోదించినట్లయితే,

సంబంధిత అధికారుల విధులు, బాధ్యతలలో కొన్ని మార్పులు చేయవలసి ఉంటుంది. వీటిని అధ్యయనం చేయడం జరుగుతున్నది.

ప్రజల అవసరాలకు అనుగుణంగా పరిపాలనను మరింత సమర్థవంతంగాను, ప్రయోజనకరంగాను, బాధ్యతాయుతంగాను తీర్చిదిద్దాలన్నదే ఈ పునర్ వ్యవస్థీకరణ ఉద్దేశ్యం. జిల్లాస్థాయిలోని కార్యాలయాలలో సమన్వయం, పర్యవేక్షణలను మెరుగు పరచాలని కూడా ఇది ఉద్దేశిస్తున్నది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ఇప్పుడు మంత్రిగారు మధ్యన ఒక వ్యవస్థను పెట్టాలని ఆలోచిస్తున్నాము అన్నారు. మధ్యన ఒక అధికారిని ప్రవేశపెట్టాలని, వద్దంటే ఇంకో తీరుగా అనే పద్ధతిలో. ఈ ఏర్పాటును ఆమోదించినట్లయితే సంబంధిత అధికారుల విధులు, బాధ్యతలతో కొన్ని మార్పులు చేయవలసి ఉంటుందని చెప్పారు. అసలు ఆ మార్పులు ఏమిటి? అసలు ఈ ఉన్న మండలాలను అలాగే ఉంచి మీరు కొన్ని రెవెన్యూ డివిజన్స్ పెంచితే సరిపోతుంది. అలా అయితే సమన్వయం కూడా కుదురుతుంది. ఇప్పుడు డివిజన్స్‌కు పని ఎక్కువగా ఉన్న మాట వాస్తవం. అందుకొరకు ఆ పని చేయండి. ఆ విధంగా చేసే దానికి బదులు మొత్తం వ్యవస్థను కుదించవలసిన అవసరం ఏమిటి?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– ఇప్పుడు రాష్ట్రములో మొత్తంగా 1110 మండలాలు ఉన్న సంగతి గౌరవసభ్యులకు తెలుసు. దానిలో రూరల్ మండలాలు 805 ఉన్నాయి; అర్బన్ మండలాలు 305 ఉన్నాయి. రూరల్ మండలాలకు ఈ ఎమ్.ఆర్.ఓ.గా ఇదివరకు డెప్యూటీ తహసిల్దారు కేడర్ వారు ఉన్నారు. అర్బన్ మండలాలను తహసిల్దారు కేడర్ వారు ఉన్నారు. ఈ విషయం – దానిలో ఉన్న సాధకబాధకాలు, ఇబ్బందులు, పరిపాలనలో కలిగిస్తున్నటువంటి కొన్ని క్లిష్టతరమైన సమస్యలను అన్నిటిని ఈ మధ్యన జరిగిన కలక్టర్స్ కాన్ఫరెన్స్‌లో చాలా వివరంగా, తీవ్రంగా చర్చించడం జరిగింది. నిన్ననే ప్రతిపక్ష నాయకులు అందరికి, శాసనసభ్యులందరికి కూడా కలక్టర్స్ కాన్ఫరెన్స్‌కి సంబంధించిన పూర్తి నివేదిక పుస్తక రూపంగా ప్రింటు చేసినది ఇవ్వడం జరిగింది. కలక్టర్స్ కాన్ఫరెన్స్‌లో various terms were framed. This have made an indepth study on the subject and a report was submitted asking a Tahsildar post must be created in between. In Mandal level, there is already an M.R.O. of Tahsildar cadre. In the event of Government accepting the Report, it is all done in the best interest of the administrative structure in the State. Still we have to take a decision. After we take a decision, we will inform the House. We will take Hon'ble Members into confidence. దీనిని ఏ పద్ధతిలో అడ్జెస్టు చేయాలనే విషయాన్ని గురించి We have to take a decision. అనే ఉద్దేశముతో మనవిచేస్తూ ఉన్నాను. Still we have to take a decision. వారికి చెప్పి చేస్తాము. దీనిని ఏమి చేసినా కూడా it is only in the best interest of the administration. అని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. జయరాంబాబు:– ఈ రాష్ట్ర ప్రభుత్వం మరి మండల్స్ విషయములో కొత్తగా ప్రవేశపెట్టే విధానం చాలా హర్షదాయకం. కాని గుంటూరుకు సంబంధించిన విషయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. గుంటూరులో తహసిల్దారు స్థాయిలో ఎమ్.ఆర్.వోను ఈ వేళ ఉంచడం జరిగింది. నాలుగు లక్షల పాపులేషన్ ప్లస్ దానికి రూరల్ మండలం, గుంటూరిది నలభై వేల జనాభా. ఈ మొత్తానికి ఒకే ఎమ్.ఆర్.ఓ. ఉండడముతో అక్కడ ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. గుంటూరు జిల్లా కలక్టరేట్ నుంచి రూరల్ ఎమ్.ఆర్.ఓ.గా ఒకరిని ఏర్పాటు చేయమనే ప్రతిపాదన రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చింది. గుంటూరు రూరల్ మండలానికి ఎమ్.ఆర్.ఓ.ను ప్రత్యేకంగా ఇచ్చే విధానం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నదా!

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– ఆ ప్రపోజల్ ఏదయినా ఉంటే అది మేము ఎగ్జామిన్ చేస్తాము.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర):– మంత్రిగారు చాలా ఓపికతో సమాధానం చెప్పారు. వారు చెప్పిన దానిలో ఏదైనా ప్రభుత్వ యంత్రాంగాన్ని, ఇప్పుడు ఉన్న పరిపాలనా వ్యవస్థను సమర్థవంతముగా అమలుపరచడానికి చేస్తున్నామని. కలెక్టర్స్ కాన్ఫరెన్స్‌లో కూడా చెప్పింది అది అని. నేను తమరి ద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను. ఇప్పటికే మండలాలు ఇంట్రడ్యూస్ చేయబడ్డాయి. దానికి అనేక లోపాలు ఉన్న మాట నిజమే. సగానికి క్వార్టర్స్ లేవు, తగినంత సిబ్బంది లేదనేటటువంటి మాట కూడా నిజమే. ఈ పరిస్థితులు ఉన్న తరువాత ఈ వ్యవస్థకు అలవాటు పడ్డారు జనం; పరిపాలనా వ్యవస్థ తమ దగ్గరకు వచ్చిందని. మళ్లీ మధ్యలో తహసిల్దార్స్‌ను పెడితే ఈ దొంతర ఆలస్యం కావడానికి తోడ్పడుతుంది. దయచేసి తమరు ఆలోచించండి. అట్లాగే, రెవెన్యూ డివిజన్స్ గురించి రాఘవరెడ్డిగారు ఒక సూచన చేశారు. ఒక్కొక్క రెవెన్యూ డివిజన్‌కు 8, 10 మండలాలు ఉన్నాయి. ఆ రకంగా రెవెన్యూ డివిజన్స్‌కు ఎక్కువ చేయండి. నాల్గవ దొంతర లేకుండా పోతుంది. అందుకని దయచేసి అలా చేస్తే దీనిని సమర్థవంతముగా అమలుపరచడానికి ఉపయోగపడుతుంది. ఇంకా కొన్ని చోట్ల మండల కేంద్రాలలో బిల్డింగ్స్ లేవు. వాటిని సమకూర్చండి కాని ఈ వ్యవస్థను దెబ్బ తీయకుండా అధికారులలో వచ్చేటటువంటి లోపాలు ఏమైనా ఉంటే దానిని ఏ రకంగా అధిగమించాలనే ఆలోచన చేయండి. అంతేకాని ఇంకో దొంతర మాత్రం పెంచవద్దండి. రెవెన్యూ డివిజన్స్‌ను పెంచండి. సమన్వయం చేయడానికి అవి ఉపయోగకరంగా ఉంటాయి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– గౌరవసభ్యులకు నేను ఎంతో వినయపూర్వకంగా మనవి చేసేది ఏమిటంటే వ్యవస్థను దెబ్బ తీసే పరిస్థితి ఎట్టి పరిస్థితులలోను చేయమండి. వ్యవస్థ ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితిని దెబ్బ తీసే పరిస్థితులలో ప్రవర్తిస్తున్న దానిని సరిదిద్దడానికి మటుకు మాత్రమే ఉద్దేశంగా చేయడం తప్ప వేరే ఏమీ లేదు. I hope the Hon'ble Member will understand the subtle difference between the two. అందుకొరకు గౌరవసభ్యులను సహృదయంతో స్వీకరించండని మనవి చేస్తున్నాను. Still we have to take a decision. We are examining it indepth. అని కూడా గౌరవసభ్యులతో మనవిచేస్తున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి):– మంత్రిగారు సూటిగా జవాబు చెప్పాలని అడుగుతున్నాను. 1. Whether there is any intention to reduce the powers of the Mandal Revenue Officer, 2. Whether the area of the Tahsildars will be co-terminus with the Constituencies. అంటే దానికి సమాధానం చెప్పలేదు. రెండు, క్లారిఫికేషన్ ఏమిటంటే పత్రికా ప్రకటనలు చూశాము. నియోజకవర్గాలు కోటెర్మినస్ అన్నారు. ఈనాడు మండలాలు కోటెర్మినస్‌గా లేవు. అంటే మీ ఉద్దేశం ఓవర్ ఆల్ రీషఫుల్ చేయాలని. ఆ ఉద్దేశముతో ఓవర్ ఆల్‌గా మండల వ్యవస్థను రీ–ఆర్గనైజ్ చేయాలనే ఆలోచన ఈ ప్రభుత్వమునకు ఉందా అన్నది స్పష్టంగా చెప్పాలని మంత్రిగారిని తమ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– నేను స్పష్టంగానే సమాధానం చెపుతాను, కానీ సూటిగా మటుకు చెప్పను. ఎందుకంటే సూటిగా అంటే ఇట్లా పోవలసి వస్తుంది. తమ ద్వారా పోవాలి కాబట్టి సూటిగా ఉండదు; కాబట్టి నేను మనవిచేస్తున్నాను ..... 9.10

శ్రీ కె. విద్యాధరరావు:– మంత్రిగారి ఉద్దేశం ఏమిటో నాకు అర్థమవుతోంది దీనిని బట్టి డొంక తిరుగుడు అని.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– తమరి ద్వారా సమాధానం చెప్పాలని రూల్స్‌లో ఉంది. దానిని డొంక తిరుగుడు అంటే నేనేమి చెప్పగలను. కాని నేను మొదటే మనవిచేశాను బోడేపూడి వారు అడిగినప్పుడు. అయ్యా; ఇది వ్యవస్థ తీస్తున్నటువంటి దెబ్బను చెక్ చేయడానికి ఉద్దేశించింది తప్ప మేము వ్యవస్థను దెబ్బ తీయడానికి ఉద్దేశించినది కాదని గౌరవసభ్యులకు మనవిచేశాను. అంతేగాక This is not going to create any financial commitment on the state exchequer అని మనవి చేస్తున్నాను. within the available ... I gave a lead to drawing a line of distinction between the rural mandal and urban mandal – and as to what is competence of the person manning urban mandals and what is the competence of manning rural mandals. మొదటే మనవిచేశాను. దీనిని దృష్టిలో ఉంచుకుంటూ how we have to make it co-terminus గురించి ఆలోచిస్తాము. Still no decision has been taken and we still are examining in depth అని చెప్పి కూడా మనవిచేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:– నేను అడిగిన దానికి జవాబు రాలేదు. in the guise of co-terminus are they going to reshuffle అనిచెప్పి అడిగితే సమాధానం రాలేదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. యతిరాజారావు (చెన్నూరు):- తెలుగుదేశం అధికారంలోకి రాకముందు ఒక ఖచ్చితమైన ప్రణాళికతో ముందుకు వచ్చి మేము అధికారంలోకి కనక వస్తే మండలాలు ఏర్పాటు చేస్తామని ఎన్నికలలో చెప్పాము. ప్రకాశం పంతులుగారి "ఫిర్కా డెవలప్‌మెంట్" కార్యక్రమంగా ముందుకు వచ్చి అదే ప్రకారంగా ప్రజా ప్రతినిధులందరితో సంప్రదించి అక్కడ కూర్చున్న పెద్దలు శ్రీనివాసులరెడ్డిగారు రెవెన్యూ మంత్రిగారు ఉన్నారు. వారందరూ కూడా దానిని పరిశోధించి, పరిశీలించి దానిని ఒక పద్ధతిగా రూపొందించారు. రూపొందించిన తరువాత దానిని మార్చే ప్రయత్నంతో వారు ఆలోచిస్తున్నారు. అది సరయినది కాదని నేను మనవిచేస్తున్నాను. అదేవిధంగా - అందులో మా డెప్యూటీ లీడర్‌గారు చెప్పినట్లుగా పవర్స్ విషయం అనేది ఉంది. దానికి జవాబు చెప్పలేదు. దానికి సమాధానం సూటిగా చెప్పకుండా - మీ ద్వారా కూడా చెప్పలేదు. వరంగల్లు జిల్లాలో 50 మండలాలు ఉన్నాయి. 13 ఒక డివిజన్‌లో, 16 ఒక డివిజన్‌లో, 21 ఒక డివిజన్‌లో ఉన్నాయి. మండలాలు ఒక యూనిఫారమ్‌గా లేవు. అందుకొరకు రెవెన్యూ డివిజన్స్‌ను మీరు తీసుకొని చేస్తారా అనేది నా ప్రశ్న. తరువాత, మీ ఎన్నికల ప్రణాళికలో మీరు అధికారానికి వస్తే మండలాలు తగ్గిస్తామని చెపితే తప్పనిసరిగా తగ్గించండి. మాకు అభ్యంతరం లేదు. అది చెప్పకుండా డొంక తిరుగుడుగా ఈ వ్యవస్థను వేరే విధానంగా మీరు చేస్తున్నారు. అది సరయినది కాదని మరొకసారి నేను మనవిచేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- గౌరవసభ్యులు యతిరాజారావుగారు he wants to organise it. He is very clear and clean in his mind - equally my answer is also very clear and clean. I thought it will go into his mind in a clear mannerఅని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. Sir, I hope he will appreciate the humour in it Sir. నా మనవి ఏమిటంటే ఇప్పుడు వారు దీనిని మీరు దెబ్బ తీయడానికి, అధికారాలు కుదించడానికి ప్రయత్నం చేస్తున్నారు అన్నారు. అయ్యా, మేము ఎవరి అధికారాలు కుదించాలని కాని, దెబ్బ తీయాలని కాని మా యొక్క అభిమతం కాదు. మరి ఉన్న అభిమతమల్లా - మీకు ఏ విధంగా ఒక ప్రణాళిక ఉందని అనుకుంటున్నారో మాకూ ఖచ్చితమైన ప్రణాళికలు ఉన్నాయి People have voted for usఅ ఇచ్చినటువంటి మాండేట్‌ను దృష్టిలో పెట్టుకొని ఏ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందో ఆ వ్యవస్థ పరిస్థితులపై తీస్తున్నటువంటి దెబ్బను చెక్ చేయడానికి మాకు ఇచ్చిన మాండేట్‌తో మేము నిర్ణయాలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను. నిర్ణయం ఇంకా తీసుకోలేదు. తీసుకోబోయే నిర్ణయం అందరికి ఆమోద యోగ్యం కావడానికి వారితో కూడా కన్‌సల్టు చేస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీమతి పి.జె. అమృతకుమారి (పాలకొండ):- విలేజ్ అసిస్టెంట్స్ స్థానే గ్రామాలలో గ్రామాధికారులను నియమిస్తున్నారా, లేదా అని నేను మంత్రిగారిని చెప్ప మంటున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అది దీనికి సంబంధం లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):– ప్రభుత్వం ఎమ్.ఆర్.వో. ఆఫీసుకి, ఆర్.డి.వో ఆఫీసుకి మధ్యన ఒక లయజన్ ఆఫీసును పెట్టాలనే ఆలోచనలో ఉందని అంటున్నారు. ఈ ఆలోచన ఏ ప్రాతిపదిక మీద మీకు వచ్చింది? ఏమయినా కమిటీని వేశారా? మరి ఎవరిలో ఏదో ఆలోచన వస్తే ప్రభుత్వం మీద రుద్దాలని అనుకుంటున్నారా? గత ప్రభుత్వం రుస్తుం జీ కమిటీని పరిపాలన విషయములో మెరుగుపరచడానికి సూచనల కోసం నియమించింది. మీరు ఏ విధంగా తెలుసుకుంటారు? మీ బుర్రలో ఏ ఆలోచన వస్తే ఆ ఆలోచన చేయగలరా?

Mr. Speaker:- I think you have not heard the earlier statement of the Minister. In the Collector's conference, a consensus has come and they submitted a Report, which will be considered. Now, about Rusthomji Committee, let the Minister say if he wants please.

Sri D.K. Samarasimha Reddy:- Sir, I am aware of that Rusthomji Committee Report. Equally we have an Expert Committee. It has also gone into hat matter - added to that it was consensus that was arrived at, during the Collectors' conference.

శ్రీమతి ఇ. సీతారామమ్మ:– అమృతకుమారిగారు అడిగిన ప్రశ్నకు మంత్రివర్యులు సమాధానం చెప్పలేదు. అది వేరే ప్రశ్న అని చెప్పేసి అన్నారు. మహిళా సభ్యులు ఏ ప్రశ్న ఎప్పుడు వేసినా దానికి జవాబు చెప్పడానికి మంత్రులు రెడీగా ఉండాలి. మహిళా సభ్యులు వేసిన ప్రశ్నలకు వారి సమాధానం సరిగా ఉండాలి. వేసే ప్రశ్నలు అనుబంధ ప్రశ్నలు కావని అనడానికి వీలులేదని మీ ద్వారా మనవిచేస్తున్నాను. మహిళలకు 30 శాతం రిజర్వేషన్స్ అంటున్నారు కాబట్టి మహిళా శాసనసభ్యుల హక్కుగా ఏ ప్రశ్న వేసినా మంత్రులు సమాధానం చెప్పవలసిందిగా కోరుకుంటున్నాను.

Mr. Speaker:- Suggestion will be taken.

(ఇంటరప్షన్స్)

నిర్ణయం కాలేదు. దీనిప్పైన ఇంత టైమ్ ఎందుకు? మిమ్ములను అడగందే ఫైనల్వైజ్ చేయము అంటున్నారు కదా!

డాక్టర్ ఎమ్.వి. మైసూరారెడ్డి:– ఈ మండల వ్యవస్థ రెవెన్యూ డివిజన్ మధ్య తాలూకా వ్యవస్థ గురించి ప్రతిపాదించే విషయం కలక్టర్స్ కాన్ఫరెన్స్‌లో ఆలోచనకు వచ్చింది అంటున్నారు. మరి తెలుగుదేశం వారు తాము పెట్టిన కుందేటికి మూడు కాళ్ళే అని మేము పెట్టిన మండలాలను మాత్రం మీరు తీసేయవద్దని అంటున్నారు. కాని ప్రజలు ఇప్పుడు ఓట్లు వేశారు. ఆ మండల వ్యవస్థ సక్రమంగా పని చేయడం లేదని, పని

చేయనందు వల్ల దానిని రీఆర్గనైజ్ చేసి ప్రజలకు అనుకూలముగా ఉండేటట్లు చేయాలని ప్రజలు తీర్పు ఇచ్చారు ......

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:– వారు మంత్రి అయ్యాక సమాధానం చెప్పవచ్చు.

Mr. Speaker:- No Member is supposed to answer any question on behalf of any Minister please. You can put a question, which, I cannot prevent.

డాక్టర్ ఎమ్.వి. మైసూరారెడ్డి:– నేను క్వశ్చన్ వేస్తున్నాను. క్వశ్చన్ వేసే ముందు చెపుతున్నాను. ఈ మండలాల వ్యవస్థ ఏర్పాటు చేశారు.

(ఇంటరప్షన్స్)

ఈ మండలాలు ఆర్గనైజ్ చేసేటప్పుడు మండలాలను రాజకీయ దురుద్దేశముతో సక్రమంగా ఏర్పాటు చేయలేదు. వాటిని రీఆర్గనైజ్ చేసి మండలానికి, రెవెన్యూ డివిజన్‌కి మధ్య ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి అనుకున్నారు. ఆ ఏర్పాటు చేసేటప్పుడు ఈ మండలాలను రీఆర్గనైజ్ చేస్తే బాగుంటుందని, ఇంతకు మునుపు రాజకీయ దురుద్దేశముతో చేసినారు కాబట్టి మీరు తప్పకుండా ఈ మండలాలను రీఆర్గనైజ్ చేసే ఆలోచన చేస్తారా? తరువాత ఈ తాలూకా పరిధిని శాసనసభ నియోజకవర్గం పరిధితో ఏర్పాటు చేసుకుంటారా? దీనిని దృష్టిలో పెట్టుకొని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

Sri D.K. Samarasimha Reddy:- Sir, while taking the decision, we will definitely bear in mind about the suggestion given by the Hon'ble Member.

20 శ్రీ సిహెచ్.వి. హరరామ జోగయ్య:– అధ్యక్షా, రెవిన్యూ మండలాలు పెట్టిన తరువాత, ఒక డెప్యూటీ తాసిల్దారు క్యాడర్‌లో ఉండే వ్యక్తితో నడపబడుతున్నాయి. గతంలో సీనియారిటీ ఉండి, ఎఫిసియెన్సీ ఉన్న తాసిల్దార్ల స్థానంలో ఒక డెప్యూటీ తాసిల్దారును తీసుకునే పరిస్థితుల్లో అక్కడ వారు ఎఫిసియెంట్‌గా పనిచేయలేకపోతున్నారు. ఇది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? వచ్చినప్పుడు ఒక తాసిల్దారు క్యాటగిరీ వారితో యీ మండలాలలో చేయవలసిన అవసరం ప్రభుత్వం గుర్తించిందా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– నేను మొదటే మనవిచేశాను. The answer is there at the beginning itself.

శ్రీ పి. శ్రీరామమూర్తి (అమదాలవలస):– మండలాలను కాన్‌స్టిట్యూట్ చేసినప్పుడు ప్రీవియస్ గవర్నమెంటు ఏమిచేసిందంటే – ఎన్నికలకు .....

Mr. Speaker:- You are not supposed to say. You are a Senior Member. You can criticise the previous Government at a proper time but not during the supplementaries.

శ్రీ పి. శ్రీరామమూర్తి:- నేను వారిని క్రిటిసైజ్ చేయడం లేదు .... దారులు కూడా ....

Mr. Speaker:- Tell at proper time -

శ్రీ పి. శ్రీరామమూర్తి:- క్రిటిసైజ్ చేయడం కాదు. కన్వీనియెంటుగా లేని విలెజెస్‌ను కొన్ని మండలాలలో మెర్జ్ చేశారు. కలెక్టరుకు అప్పీల్ పెట్టుకున్నాము. అప్పుడు కన్సిడర్ చేయలేదు. రిప్రజెంటేషన్ ఇస్తున్నాము. అది కన్సిడర్ చేస్తారా? రెండవది - వారు ఎలక్షన్స్ ముందు కొన్ని కొత్త మండలాలను ప్రివియస్ గవర్నమెంటు ఎనౌన్సు చేసి జివో ఇష్యూ చేశారు. మండలాలను పెట్టడానికి ఏదైనా ప్రాతిపదిక ఉన్నదా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- గౌరవసభ్యులు వేసిన ప్రశ్నకు జవాబు చెప్పుతూ, ఉంటే, మరి ఇంకొక గంటసేపు డిస్కషన్ చేసినా కూడా పూర్తి కాదు. కాని ఒక విషయం మటుకు నేను మనవిచేస్తున్నాను. కొన్ని అస్తవ్యస్థంగా కొన్ని ప్రాంతాలలో జరిగిన మాట వాస్తవమే. వాటిని సరిదిద్దడానికి తగిన చర్య తీసుకుంటామని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. రామచంద్రరావు:- మండల రెవెన్యూ వ్యవస్థకు, ఆర్‌డివో వ్యవస్థకు మధ్య తాసిల్దారు వ్యవస్థ పెడతామన్నారు. గత ప్రభుత్వము రద్దు చేసినది; ఈ ప్రభుత్వము పెడతామంటున్నారు. మేము రద్దు చేసినది తిరిగి పెట్టడం, ఉంచినది తీసి వేయడం జరుగుతున్నది. ఎన్నికల ప్రణాళిక, విధానాలు అని చెప్పుతున్నారు. ప్రజలు ఏమి కోరుతున్నారు? ఆర్‌డివో ఆఫీసులో నీతి నిజాయితీ కోరుతున్నారు. ఎంఆర్‌వో ఆఫీసులో అవినీతి పెరిగిపోయింది. వాటిని నిర్మూలించడానికి చర్య తీసుకుంటారా అని అడుగుతున్నాను. ప్రజలు స్వచ్ఛమైన పరిపాలనను అడుగుతున్నారు. అవినీతి ఎంఆర్‌వో, ఆర్‌డివో ఆఫీసులలో పెరిగిపోయింది. దానికి సరైన ఆలోచన చేయండని కోరుతున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ఎంఆర్‌వోకు ఆర్‌డివోకు మధ్య లైజాన్ ఆఫీసర్‌ను - తహసీల్దారును పెడతామని చెప్పుతున్నారు. అదే విధంగా ఎంఆర్‌వో ఆఫీసులు ఉన్నాయి - డిడివో మధ్య కూడా లయజాన్ ఆఫీసర్‌గా బిడివోను కూడా ఆ వ్యవస్థను కూడా ప్రవేశ పెడుతున్నారా? గతంలో ఎంఆర్‌వో ఆఫీసులు వచ్చాక ఎండివో ఆఫీసులు వచ్చాయి.....

Sri D.K. Samarasimha Reddy:- Sir, I am not answering that question. We believe in constructive and creative theory but not in a destructive and disslutionay theories.

శ్రీ డి. చిన్నమల్లయ్య:- ప్రభుత్వం ఈ మధ్య ఒక కమిటీని లేదా ఆఫీసర్‌ను మద్రాసు పంపించి అక్కడున్న పద్ధతి ఇక్కడ కూడా మండలాలను తగ్గించి అంటే రెండు మండలాలను ఒకటి చేయాలనే ఆలోచనకు వచ్చినట్లు తెలిసింది. ఇది వాస్తవమేనా?

మిస్టర్ స్పీకర్:- అనలేదు ... మినిస్టరు స్టేటుమెంటు ఇచ్చారు .....

శ్రీ టి. అచ్యుత కుమార్ (కొండపి):- ప్రకాశం జిల్లాలో ఒక మండలంలో ఉన్న గ్రామాన్ని దూరంగా ఉన్న మండలంలో కలిపిన మాట వాస్తవమా? అయితే, అటువంటి

దూర ప్రాంతంలో ఉన్న గ్రామాలన్నిటిని గవర్నమెంటువారు తగు చర్య తీసుకుని దగ్గర ఉన్న మండలాలలో కలిపే ఉద్దేశ్యం ఉన్నదాయని తమ ద్వారా కోరుతున్నాను.

(ఇంటరప్షన్)

చాలా తీవ్రమైన విషయం. ఎద్దూరు పేట గ్రామాన్ని తీసుకువచ్చి ఎక్కడో ఒంగోలు దగ్గర ఉన్న ప్రాంతం దాదాపు 50 కి.మీ. దూరంలో ఉన్న మండలంలో కలిపారు. అటువంటి గ్రామాల్లో ప్రజలు చాలా బాధపడుతున్నారు. తక్షణమే చర్య తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

Sri D.K. Samarasimha Reddy:- Sir, what the Hon'ble Member say, to some textent, is correct. While the formation of these mandals and all those things have been done; the political convenience has takne precedence over the administrative conveniences. We would like to give preference to the administrative convenience rather than the political convenience. అని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

మంచిర్యాల సమీపాన గోదావరిపై వంతెన

302-

*1099-శ్రీ డి. నరసయ్య (అసిఫాబాద్):- రోడ్లు, భవనాలశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) అదిలాబాద్ జిల్లాలో మంచిర్యాల సమీపాన గోదావరిపై వంతెన నిర్మాణమును 10 సంవత్సరాల క్రితమే చేపట్టిన విషయము, ఇంతవరకు పూర్తి చేయని విషయము వాస్తవములేనా;

(ఆ) అయినచో, దానిని ఎప్పటిలోగా పూర్తి చేసి, రాకపోకలను ప్రారంభిస్తారు?

రోడ్లు, భవనాలశాఖమంత్రి (శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి):-(అ) అవునండి.

(ఆ) 1991, జూన్.

శ్రీ డి. నర్సయ్య:- అధ్యక్షా, రామగుండం, బెల్లంపల్లి కోల్‌బెల్టును లింక్ చేయడానికి గోదావరి నదిపైన మినెరల్ బ్రిడ్జిని 1977లో ప్రారంభించారు. 1977 నుంచి ఇంతవరకు, ఈ రోజు వరకు యీ బ్రిడ్జి పూర్తి కాలేదు. ఈ జాప్యానికి కారణం ఏమిటి? ఈ జాప్యం వల్ల ఎస్టిమేట్స్ పెరిగిన మాట వాస్తవమా? ఈ జాప్యానికి కారకులైన అధికారులపై, లేదా కాంట్రాక్టరు పైన చర్యలు తీసుకుంటున్నారా? ఎంత ఎస్టిమేట్ పెరిగింది? మొదట ఎంత వుండే? ఇప్పుడు ఎంత పెరిగింది?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- ఇది 4-8-1977లో జివో ఎంఎస్ 553 ద్వారా ఎడ్మినిస్ట్రేటివ్ ఎప్రూవల్ రు. 210 లక్షలకు ఇవ్వడం జరిగింది. తరువాత ఎప్రోచెస్

1981కే పూర్తి చేయడం జరిగింది. ఈ ప్రాజెక్టు వర్కు పయనీర్ ఇంజనీరింగు సిండికేట్‌కు 2-5-80వ తేదీన ఎగ్రిమెంటు కన్‌క్లూడ్ అయింది. వారు సకాలానికి చేయక జాప్యం చేస్తున్నందువల్ల దఫాలవారిగా 9 వేల రూపాయలు పెనాల్టీ వేయడం జరిగింది. తరువాత అది క్యాన్సిల్ చేసి బ్యాలెన్సు వర్కు దీ. 23-2-85 తేదీన టెండరు కమిటీ హిందుస్థాన్ ఇంజనీరింగు సిండికేట్ - విజయవాడ వారికి అప్పగించడం జరిగింది. ఇప్పటివరకు 361 లక్షల 10 వేల రూపాయలు ఖర్చు అయింది. ఈ సంవత్సరం బడ్జెట్‌లో కోటి రూపాయలు కేటాయించారు. జూన్. 1991 నాటికి పూర్తి చేయాలనే కోరికతో ఉన్నాం. ఇప్పుడు రివైజ్డ్ ఎస్టిమేట్ యాజ్ ఆన్ టుడే 5 కోట్ల 80 లక్షలకు పెరిగింది మొత్తం.

శ్రీ డి. శ్రీపాదరావు (మంథని):- అధ్యక్షా, 1990 డిసెంబరు వరకు ఇది టోటల్‌గా కంప్లీట్ చేస్తారని చెప్పారు. What is the expenditure so far booked? What is the revised estimate? What would be the scheduled period to be completed?

Sri Nallapa Reddy Sreenivasulu Reddy:- Sir, I have already answered that. అధ్యక్షా, నేను ముందే చెప్పాను. ఇది మొదట పయనీర్ ఇంజనీరింగ్ సిండికేట్‌కి ఇచ్చి, 11.2.83 లోగా చేయాలని అంటే 1985 సంవత్సరంలో కూడా వర్క్ పూర్తి చెయ్యలేకపోవడంతో చాలా వర్క్ మిగిలి ఉంది. అందువల్ల వేరే కాంట్రాక్టర్‌కు ఇచ్చాము. హిందూస్థాన్ అమ్మోనియా సిండికేట్‌కు ఇచ్చాము. మార్చి నెలాఖరు నాటికి ఖర్చు రు. 361.10 లక్షలు. మొత్తం ఎస్టిమేట్ రు. 5 కోట్ల 80 లక్షలకి పెరిగింది. 1991 జూన్ నాటికి తప్పకుండా పూర్తి చేయాలని గట్టిగా కృషి చేస్తున్నాము. 9.30 ఉ.

శ్రీ పి. పురుషోత్తమరావు:- 1986-87లో వచ్చిన గోదావరి వరదలకు అప్పటి కాంట్రాక్టరుకు సంబంధించి మెషినరీస్ కొట్టుకుపోయాయి. అతడు కాంపెన్‌సేషన్ కోసం ప్రభుత్వం మీద దావా వేశాడు. ఎట్లా పరిష్కారం చేస్తారు? నష్టపరిహారం ఇచ్చారా లేదా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- కాంట్రాక్టరు ఇంటెరెస్టుతో వేసిన ప్రశ్న కానీ పబ్లిక్ ఇంటెరెస్టుతో వేసింది కాదు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు మౌళిక సదుపాయాలు

303-

*256-సర్వశ్రీ వి. రాంభూపాల్ చౌదరి, ఎల్.టి. దుక్కు, కుంజ బొజ్జి, డి.రాజగోపాల్, ఎన్. రాఘవరెడ్డి, టి. వెంకటేశ్వరరావు:- రోడ్లు, భవనాల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో చాలావాటికి మౌళిక సదుపాయాలు లేని విషయం ప్రభుత్వానికి విదితమేనా;

(ఆ) ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్ల, హెల్త్ వర్కర్ల పదవులు అనేకం ఖాళీలున్న విషయం కూడా ప్రభుత్వానికి విదితమేనా;

(ఇ) అయినచో, రాష్ట్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను క్రమబద్ధం చేయుటకు తీసుకోదలచిన చర్య యేమి?

శ్రీ నల్లపరెడ్డి (శ్రీనివాసులురెడ్డి):– (అ) అవునండీ, కొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆపరేషన్ థియేటర్లు, సర్జికల్ పరికరాల కొరత మరికొన్ని కేంద్రాలకు ఫర్నిచరు, పరికరాలు అవసరమున్నది. మొత్తం మీద రాష్ట్రంలోని చాలామటుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అవసరమైన మౌలిక సదుపాయాలను సమకూర్చడమయింది.

(ఆ) అవునండీ.

(ఇ) ఖాళీగా ఉన్న డాక్టర్ల పదవులను భర్తీ చేయడానికి చర్యలను తీసుకోవడం జరుగుతున్నది. జోనలు, జిల్లా స్థాయి పదవుల ఖాళీలన్నింటిని ఒక నెలలోపల భర్తీ చేయవలసిందిగా రీజనల్ డైరెక్టర్లకు అవసరమైన ఆదేశాలను కూడా జారీ చేయడం జరిగింది. చాలినన్ని పరికరాలు మొదలయినవి లేని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను గుర్తించడం జరిగింది. ఈ కొరతలను తీర్చడానికి చర్య తీసుకోవడం జరుగుచున్నది, 1990–91 సంవత్సరంలో ఈ కార్యక్రమం కోసం అవసరమైన కేటాయింపులను చేయడం జరిగింది.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, మంత్రిగారు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. స్పెసిఫిక్‌గా 1, 2 ఉదాహరణలు చెప్పదలచుకున్నాను. గత 5 సంవత్సరాలుగా డాక్టర్స్ కొరత, డాక్టర్స్ కొరత అని అంటున్నాము. దురదృష్టం ఏమంటే రు. 50 వేతనం పైన డాక్టరుని కూలికి పెట్టారు. రెగ్యులర్ డాక్టర్లను పెట్టలేదు. నా నియోజకవర్గం మధురలోని బనిగళ్లపాడులోని ప్రయిమరీ హెల్త్ సెంటర్‌ను 30 పడకల హాస్పటల్‌గా మార్చి నాలుగు సంవత్సరాలయినా కాని ఒకే డాక్టరు, ఫర్నిచరు లేదు. మధుర పట్టణంలోని పాత తాలూకా కేంద్రంలో 30 పడకల హాస్పిటల్‌లో మంచాలు, పరుపులు, దుప్పట్లు లేవు. డాక్టర్లు లేరు. అయిదుగురు డాక్టర్లకు గాను ఒకరే ఉన్నారు. ఇది దయనీయమైన పరిస్థితి. ఈ రకంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలున్నాయి. డాక్టర్లను వెంటనే నియామకం చేస్తారా? ఎప్పటిలోగా నియమిస్తారు? మొత్తం డాక్టర్స్ ఖాళీలు రాష్ట్రవ్యాప్తంగా ఎన్ని ఉన్నాయి?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:– ఖాళీలు అంటూ లేకుండా, వాటిని భర్తీ చేయడం జరుగుతుంది. పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు 195 మంది ఉన్నారు. వారు పని చేస్తూ, పోస్ట్ గ్యాడ్యుయేట్ సర్వీస్ కాండిడేట్స్‌గా వెళ్లారు కనుక, ఆ అడిషినల్ పోస్టులలో వారు డ్రా చేస్తున్నారు కనుక అవి పెయిడ్ పోస్ట్సు కనుక వాటిని భర్తీ చేయ్యలేదు. మిగిలిన సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులకు క్రొత్త పేనల్ నుంచి వేసాము. రెండు నెలలలోగా వారు ఆ పోస్టులలో చేరకపోతే, ఆ అప్పాయింట్‌మెంట్స్ కాన్సిల్‌చేస్తారు మరొక పేనల్ కాండిడేట్స్ ఉన్నారు. కనుక భర్తీ చేస్తాము. ఈ పరికరాలకు సంబంధించి, భవనాలకు సంబంధించి – మొత్తం పి.హెచ్.సి లు రాష్ట్రంలో 1243 ఉన్నాయి. 8.327 సబ్ సెంటర్స్ ఉన్నాయి. ఫ్యామిలీ ప్లానింగ్ సబ్ సెంటర్స్ సుమారు 1200 క్రొత్తగా వ్యాప్తి చేయాలని అనుకున్నాము. బహుశా ఈ నెలలో దానికి ఒక స్వరూపం ఏర్పాటు చేస్తున్నాము. ఇది కాక అడిషినల్ కమీషనరేట్, వైద్య విజ్ఞాన పరిషత్, ఇంటర్‌మీడియరీ

హెల్త్ హాస్పిటల్‌కు ఒక ప్రపోజల్ రిపోర్టు గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు ఎక్స్టర్నల్ ఎయిడెకి గాను రు. 127 కోట్ల 50 లక్షల ఎస్టిమేషన్‌తో పంపాము. డ్వైరెక్టర్ ఆఫ్ హెల్త్‌ని కూడా ఒక రిపోర్టు ఇవ్వమన్నాము. రూరల్ ఏరియాలలో హెల్త్ సెంటర్స్, భవనాలు, ఎక్విప్‌మెంట్, అడిషనల్ పోస్ట్లు మొదలైన విషయాలను పరిశీలించి రాష్ట్ర వ్యాప్తంగా రూరల్ ఏరియాస్‌లో పి.హెచ్.సి కేంద్రాలు కానీ ఇతర ఇన్స్టిట్యూషన్స్, డ్వైరెక్టర్ ఆఫ్ హెల్త్ క్రింద ఉండే వాటికి సంబంధించి మంచి ప్రాజెక్టు రిపోర్ట్ పంపమని అడిగాము. దానిని ఎక్స్టర్నల్ ఎయిడ్ కోసం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ద్వారా పంప దలచుకున్నాము. తప్పకుండా రూరల్ ఏరియాస్‌కు ప్రాముఖ్యత ఉంటుంది. టీచింగ్ ఇన్స్టిట్యూషన్స్‌కు సంబంధించి కూడా డ్వైరెక్టర్ ఆఫ్ మెడికల్‌ను ప్రాజెక్టు రిపోర్టు ఇవ్వమని కోరాము.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– మొత్తం ఎన్ని ఖాళీలున్నాయో చెప్పమంటే, చెప్పలేదు.

డా. పి. శంకరరావు (షాద్‌నగర్):– అధ్యక్షా, ముఖ్యంగా పి.హెచ్.సి.లు రిమోట్ ప్లేసెస్‌లో ఉంటాయి. ఇక్కడకు పని చేయడానికి డాక్టర్స్ వెళ్ళరు. ఈ ప్రాంతాలలోని పి.హెచ్.సి.లకు కేటాయించిన బడ్జెటు కనీసం 10 సంవత్సరాల క్రితం మందులకు కేటాయించినది. ప్రస్తుతం మందుల రేట్లు ఎక్కువగా ఉన్నాయి. ఈ డబ్బు ఎంత మాత్రం చాలదు. ఎమర్జెన్సీకి కావాలంటే మందులు ఉండవు. ఎమర్జెన్సీలో అవసరమయితే మీట్ కావడానికి రు. 200 ఉంటాయని పి.హెచ్.సి. లో ఉండే వారే చెప్పారు. ఇది చాలా తక్కువ. ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో మందుల ధరలు పెరిగాయి. కనుక కనీసం రు. 2000 లకు పెంచాలి. పి.హెచ్.సి. కేంద్రాలలో ఎం.డి., ఎం.ఎస్. డిప్లొమాకు సంబంధించిన పోస్టులు ఉండడం వల్ల, ఆయా డాక్టర్స్ అక్కడకు వెళ్ళకుండా, హైదరాబాదులోనో, డిస్ట్రిక్టు హెడ్‌క్వార్టర్స్‌లోనో ఉంటారు. దీని వల్ల పి.హెచ్.సి.లకు ఎమర్జెన్సీలో వచ్చే పేషెంట్స్‌కు చాలా ఇబ్బందిగా ఉంటుంది. కనుక వారిని కాకుండా బేసిక్‌గా ఎం.బి.బి.ఎస్. డిగ్రీ కలవారిని వేస్తే బాగుంటుంది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:– ఒక నిర్ణయం తీసుకున్నాము. పి.హెచ్.సి.లలో పని చేసే పోస్టు గ్రాడ్యుయేట్స్, అక్కడ మినిమం రెండు సంవత్సరాలు రూరల్ సర్వీస్ చేసిన వారిని టీచింగ్ ఇన్స్టిట్యూషన్‌కు తీసుకోవాలని. అది కూడా సబ్జెక్టు టు అవైలబిలిటీ తీసుకోవాలని అన్నాము. ఆ సబ్జెక్టులో క్వాలిఫికేషన్, సీనియారిటీని బట్టి పి.హెచ్.సి.లలో పని చేసే పోస్టు గ్రాడ్యుయేట్స్‌ని టీచింగ్ హాస్పటల్స్‌కు బదిలీ చేయడం జరుగుతుంది. అది కూడా సీనియారిటీ, క్వాలిఫికేషన్, వేకెన్సీలున్న ప్రకారం చేయడం జరుగుతుంది. త్వరలోనే టీచింగ్ ఇన్స్టిట్యూషన్స్‌కు చెందిన ఖాళీలను భర్తీ చేస్తాము. వారి స్థానాలలో శంకర రావుగారు చెప్పినట్లు ఎం.బి.బి.ఎస్. డాక్టర్లను వేస్తాము. గ్రామీణ ప్రాంతాలలో పని చేయ్యడానికి కొందరు వైద్యులు ముందుకు రావడం లేదు. నిజమే. వేసినా చేరడం లేదు. కొందరు పట్టణాలలో ఉంటూనే, బస్సులలో వెళ్ళి వచ్చే సందర్భాలు కూడా ఉన్నాయి. సరిగ్గా విధులు నిర్వర్తించడం లేదు. కొన్ని సందర్భాలలో కొంత మంది వైద్యులకే వర్తిస్తుంది. కానీ అందరకూ అన్వయించదు. ఇటువంటివి రెక్టిఫై చేయ్యాలి. తప్పకుండా వీలయినంత త్వరగా జోనల్ మరియు డిస్ట్రిక్టు కేడర్ పోస్టులను ఫిలప్ చేయడం జరుగుతుంది. జోనల్ నుంచి స్టాఫ్ నర్సెస్, డిస్ట్రిక్టు కేడర్ నుంచి ఎ.ఎన్.ఎం.లు ఉంటారు.

ఉంటారు. ఒక్క డైరెక్టర్ ఆఫ్ హెల్త్ క్రింద, ఇతర హెడ్స్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్, లేదా డి.ఎం.ఇ. క్రింద కానీ, కమీషనరేట్ ఆఫ్ వైద్య విజ్ఞాన పరిషత్, కమీషనరేట్ ఆఫ్ ఫ్యామిలీ వెల్‌ఫేర్ క్రిందకు రాకుండా, ఒక్క డైరెక్టర్ ఆఫ్ హెల్త్ క్రింద ఉండే ఎ.ఎన్.ఎం.లు 1063 పోస్టులు, హెల్త్ అసిస్టెంట్స్ 356, హెల్త్ విజిటర్స్ 193, స్టాఫ్ నర్సెస్ 983, ల్యాబ్ టెక్నీషియన్స్ 392, ఫార్మాసిస్టులు 394, అప్తమలాజికల్ అసిస్టెంట్స్ 25, నాన్ మెడికల్ 201 ఖాళీగా ఉన్న పోస్టులు. ఇవే కాకుండా, ఇతర డిపార్ట్‌మెంట్స్‌లో గల వేకెన్సీలు కూడా త్వరలోనే ఫిలప్ చేయాలని అనుకుంటున్నాము.

40 శ్రీ టి. వెంకటేశ్వరరావు:– ఇప్పుడు ఆన్సర్ వచ్చింది. దయచేసి సర్క్యులేట్ చేయమనండి.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, ఫారిన్ ఎయిడ్ కోసం ఈ గవర్నమెంట్ ప్రయత్నం చేస్తోందనీ, రు. 127 కోట్లు వస్తుందనీ మంత్రిగారు చెబుతున్నారు. ప్రస్తుతం నేను అడిగేది ఏమంటే, ఎన్ని ప్రైమరీ హెల్త్ సెంటర్స్ పెండింగ్‌లో వున్నాయి? వాటికి ఎంత కాస్ట్ అవుతుంది? ఈ సంవత్సరం ఎంత ప్రొవయిడ్ చేశారు? రెండు – కొన్ని వేల పోస్టులు ఖాళీగా వున్నాయి. నా కన్‌స్టిట్యుయెన్సీలో 15 ఎ.యస్.యం. పోస్టులు, 8 డాక్టర పోస్టులు ఖాళీగా వున్నాయి. మీరు చెప్పిన డిటెయిల్స్ ప్రకారం, ఆ పోస్టులను ఎప్పటిలోపల భర్తీ చేస్తారు? స్పెసిఫిక్‌గా చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– 1243 హెల్త్ సెంటర్స్ మన రాష్ట్రంలో వుంటే, భవనాలు 490 సెంటర్సకు మాత్రమే వున్నాయి 753 ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌కు భవనాలు కావలసియున్నది. 43 భవనాలు శాంక్షన్ కాగా 14 యిటీవల పూర్తి చేయడం జరిగింది. ఇవి గాక 1990–91 సంవత్సరంలో 29 భవనాలను శాంక్షన్ చేయదలచుకున్నాము. ఏ పరిస్థితులలో కూడా, మిగిలినవి కూడా ఎక్స్‌టర్నల్ ఎయిడ్‌తోనో మరొక విధంగానో భవనాలను కట్టాలనే కోరిక, ఆకాంక్ష వుంది. చంద్రబాబునాయుడుగారు అడిగిన ప్రశ్నతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. నా బాల్య స్నేహితుడు ఆయన. మొన్నటి ప్రభుత్వం పోతూ, పోతూ భవనాలు, పరికరాలు, మందులు, స్టాఫ్. వీటన్నింటికి వెకెన్సీస్ పెట్టి, మాకు అప్పచెప్పకుండా, ఫిలప్ చేసి పోయివుంటే ఎంతో బాగుండేది.

శ్రీ యన్. రాఘవరెడ్డి:– మంత్రిగారు చెప్పిన సమాధానంలో మాకు అర్థం అయింది ఏమంటే డాక్టర్స్ లేరు, బిల్డింగ్స్ లేవు, కత్తెర లేదు, ఆపరేషన్ థియేటర్స్ లేవు, స్టాఫ్ లేదు అనేది. వెనుకటికి ఒక కథ వుంది ' రెడ్డిగారికి మూడు ఎడ్లు, ఏడు దొడ్లు వున్నాయి' అని. అట్లాగే యింకో 12 వందల ఫ్యామిలీ వెల్‌ఫేర్ సెంటర్స్ పెడతారట. ఇప్పుడున్న పబ్లిక్ హెల్త్ సెంటర్స్‌లోనే డాక్టర్లు లేరు. కత్తెర్లు లేవు. అవి అలా వుండగా, క్రొత్తగా ఫ్యామిలీ వెల్‌ఫేర్ సెంటర్స్ పెట్టేకంటే, వున్న వాటిని చక్కగా కత్తెర, ఆపరేషన్ థియేటర్ సమకూర్చడం డాక్టర్ పోస్టులను ఫిలప్ చేయడం, ఇలాంటివి ముందుగా చేయాలి. వీటన్నింటికీ స్టాఫ్, పరికరాలు, డాక్టర్స్, ఆపరేషన్ థియేటర్స్‌ను సమకూర్చినట్లయితే, మీరు వారికి ఫ్యామిలీ ప్లానింగ్ చేయించవచ్చు. అది లేకుండా సెంటర్స్‌ను ఓపెన్ చేసుకుంటూ పోతే, డాక్టర్స్‌ను, స్టాఫ్‌ను పెట్టకపోతే ఏమి ఉపయోగం? ఇవి మొదట చేయండని మంత్రిగారిని కోరితే, గత ప్రభుత్వం వారు యిచ్చి పోలేదంటారు. మీరు ఎపాయింట్ చేస్తే మీకే లాభం వస్తుందని, వారలా వుంచారు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– అధ్యక్షా, ఫ్యామిలీ వెల్‌ఫేర్ ప్రోగ్రామ్ క్రింద 1200 ఫ్యామిలీ వెల్‌ఫేర్ సబ్‌సెంటర్స్ విషయంలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సెంట్ పర్సెంట్ రియంబర్స్‌మెంట్ యిస్తుంది. దీన్ని డైవర్టు చేసి పబ్లిక్ సెంటర్స్ కొరకు భవనాలను కట్టడానికి వీలులేదు. ఈ యొక్క 1200 ఫ్యామిలీ వెల్‌ఫేర్ సబ్ సెంటర్స్ విషయంలో గత రెండు సంవత్సరాలుగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యిచ్చే సహాయాన్ని వాడుకోకుండా the previous Government has slept over the matter. యిప్పుడు దీన్ని తిరగతోడి 1200 ఫ్యామిలీ వెల్‌ఫేర్ సబ్ సెంటర్స్ పెట్టడానికి నిర్ణయం తీసుకున్నందుకు రాఘవరెడ్డిగారు మమ్మల్ని అభినందించాలి. We cannot divert from one ఇకపోతే, భవనాలకు సంబంధించి 1990–91 సంవత్సరంలో రూ. 372 లక్షలు కేటాయించాము. ఇదిగాక ఎక్స్‌టర్నల్ ఎయిడ్ తీసుకోవడానికి కూడా సిద్ధపడుతున్నాము. మేము ఏ పరిస్థితుల్లో కూడా ఇవి మెరుగుపరచడానికే శాయశక్తులా కృషి చేస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీమతి పి.జె. అమృతకుమారి:– అధ్యక్షా, డైలీ వేజెస్‌పై పని చేస్తున్న డాక్టర్లను రెగ్యులరైజ్ చేస్తారా, లేదా అనే విషయం తమ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– ఇది పెర్మినెంట్ సప్లిమెంటరీ కాకపోయినా, పాపం ఆడకూతురు అడిగిందనీ, ఇందాక సమరసింహారెడ్డిగారు కూడా చెప్పలేదనీ, యిప్పుడు నేనైనా చెబుతాను. విషయం ఏమిటీ అంటే, అల్లోపతిక్ డాక్టర్స్‌ను, ఇండియన్ మెడిసిన్ అండ్ హోమియోపతి డాక్టర్స్‌ను గత ప్రభుత్వం డైలీవేజెస్ మీద, కొంతమందిని నియమించింది. వారిని అప్పుడు ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌ఛేంజ్ ద్వారా తీసుకోలేదు. రిజర్వేషన్ విధానం కూడా పాటించలేదు. ఇంకా కొన్ని నిబంధనలను పాటించలేదు. అలోపతిక్ డాక్టర్స్, సివిల్ సర్జన్స్ యింటర్‌వ్యూస్ కండక్టు చేసినప్పుడు, కొంతమంది డైలీ వేజెస్‌కు పని చేస్తున్న డాక్టర్లు సెలెక్టు అయ్యారే తప్ప, పూర్తిగా వారందరినీ – ఆ విధంగా పని చేసే వారిని – తీసుకోలేదు. వారి పరిస్థితి మాత్రం అగమ్యగోచరంగా, అన్యాయంగా, సానుభూతికరంగా వుంది. అన్ని బాధలూ వున్నాయి. మాకు కూడా సానుభూతి వుంది. The matter is being referred to the Cabinet for taking a policy decision in the regard.

డాక్టర్ పి. శంకరరావు:– అధ్యక్షా, 10 సంవత్సరాల క్రితం ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌కు ఏ బడ్జెట్ ఫిక్స్ చేశారో, అదే బడ్జెట్ ఈనాటికీ యిస్తున్నారు. ప్రస్తుతం వున్న రేట్స్ ప్రకారం ఏమి మందులు వస్తాయి? ప్రజలకు ఏమి సౌకర్యాలు అందుతాయి? మెడికల్ ఎమర్జెన్సీ క్రింద రూ. 200 పెడతారు. ఎపిడెమిక్ ఎమర్జన్సీలో ఒకేసారి పదిమంది వస్తే ఏమి ట్రీట్‌మెంట్ చేయగలరు. మంత్రిగారిని సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఎమర్జెన్సీ ఫండ్‌ను యింక్రీజ్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– అధ్యక్షా, నేను గౌరవసభ్యులతో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. మందుల కొరత వుంది. మందులకు కేటాయించే డబ్బు చాలదనే విషయం నాకూ తెలుసు. నేను సమితి ప్రెసిడెంట్‌గా పది సంవత్సరాలు పని చేసిన వాడిని

కనుక ప్రైమరీ హెల్త్ సెంటర్స్ విషయం క్షుణంగా తెలుసు. మందుల విషయంలో మెరుగుపరచడానికి తప్పకుండా ప్రయత్నం చేస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. అచ్యుతకుమార్:— అధ్యక్షా, రూరల్ ఏరియాస్‌లో డైలీ వేజెస్ మీద పనిచేసే డాక్టర్స్‌ను పర్మినెంట్ చేస్తారా? డైలీ వేజెస్ మీద పనిచేసే డాక్టర్లు, కొందరు కోర్టుకు పోయిన మాట వాస్తవమా? వాటిని కూడా కన్సిడర్ చేస్తారా? నా నియోజకవర్గంలో వున్న కముకోలు పబ్లిక్ హెల్త్ సెంటర్‌ను 20 సంవత్సరాల క్రితం పెట్టారు. ఈ రోజుకూ ఏమీ డెవలప్ కాలేదు. ఆ పబ్లిక్ హెల్త్ సెంటర్‌ను 30 పడకల ఆసుపత్రిగా చేసే విషయం ఏదైనా ప్రభుత్వ పరిశీలనలో వుందా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:— అంతకుముందు శంకర్‌రావుగారు అడిగిన ప్రశ్నకు సంబంధించి ఒక మాట యాడ్ చేస్తాను. అంతకుముందు రూ. 12,000 సంవత్సరానికి మందులకుగాను పబ్లిక్ హెల్త్ సెంటర్స్‌కు యిచ్చే దాన్ని రూ. 30,000కు పెంచడం జరిగింది. గౌరవ సభ్యులు అచ్యుతకుమార్ అడిగిన ప్రశ్నకు సమాధానం, కొంతమంది డైలీ వేజెస్ మీద పనిచేస్తున్నా డాక్టర్లు కోర్టుకు పోయిన మాట వాస్తవం. ఇండియన్ మెడిసిన్ అండ్ హోమియోపతి డాక్టర్స్‌కూడా కోర్టుకు వెళ్లారు. 111 మందికి సంబంధించిన సర్వీస్ కమిషన్ వారు, వారిని యింటర్వ్యూస్ చేసి సెలక్టు చేయవలసిందిగా ఆదేశాలు యిచ్చారు. కోర్టు ఉత్తర్వులను అందులో పాటించడం జరుగుతుంది. వారి నియోజకవర్గంలోని పబ్లిక్ హెల్త్ సెంటర్‌ను అప్‌గ్రేడ్ చేయవలసిందిగా అడిగారు. వారు రిప్రజెంటేషన్ యిస్తే, తప్పకుండా రిపోర్టు తెప్పించి తగుచర్యలు తీసుకోడానికి ప్రయత్నిస్తాను.

శ్రీ ఎం. జానకిరాం (ఉదయగిరి):— అధ్యక్షా, మంత్రిగారు, ఈ యొక్క రూరల్ ఏరియాస్‌లోవుండే పబ్లిక్ సెంటర్స్‌లోని డాక్టర్స్ విషయంలో, వెంటనే చేరని వారి మీద యాక్షన్ తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ఆ ప్రదేశాలలో వేరే డాక్టర్స్‌ను ఎప్పాయింట్ చేయవలసిందిగా కోరుతున్నా నా నియోజకవర్గంలో ఒక్క హాస్పిటల్‌లో కూడా డాక్టర్స్ లేరు. మంత్రిగారు వచ్చినప్పుడు వారు చెప్పారు, ఆ విషయంలో కాగితం కూడా వ్రాసి పంపితే అధికారులు ఏదో కారణంలో వెనక్కు పంపిస్తున్నారు. Can you appoint Doctors who give their willingness to go to backward areas like Udayagiri without looking into anything? మీరు వేసిన డాక్టర్స్ చేరకపోతే, వారి మీద డిసిప్లినరీ యాక్షన్ తీసుకుంటారా? ఎంతోమంది నిరుద్యోగులు వున్నారు. వారిని అట్టిపెట్టి, ఉద్యోగాల్లో చేరనివారిని కంటిన్యూ చేస్తూ ప్రభుత్వం జీతాలు యిస్తోంది. ఈ విషయంలో సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:— అధ్యక్షా, ఈ నెలలో మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్ ట్రాన్స్‌ఫర్ విషయంలో బ్యాన్ లిఫ్టు చేసాము. బదిలీల మీద నిషేధం తొలగించాము. నేను జానకిరాంగారితో సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. ఫస్టు పోస్టింగ్ యిచ్చినప్పుడు, డాక్టర్స్ వెళ్ళి చేరకపోతే, క్యాన్సిల్ చేస్తున్నాము. మరొకటి, ఉదయగిరి

సెంటర్, మెడికల్ లీగో కేసెస్‌ను డీల్‌చేసే సెంటర్. అక్కడ నేటివ్ డిస్ట్రిక్ట్‌గా వున్న వారిని వేయడం కష్టంగా వుంది. ఇంకొకటి హెడ్స్ ఆఫ్‌ది డిపార్ట్‌మెంట్స్ ఎక్కువ అయ్యాయి.

డైరెక్టర్ ఆఫ్ హెల్త్, డైరెక్టర్ ఆఫ్ ఫేమిలీ వెల్ఫేర్, కమీషనరేట్ ఆఫ్ హెల్త్, 9·50
డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, డైరెక్టర్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ ఇవన్నీ కూడా ఒక డైరెక్టర్ క్రింద నుంచీ ఇంకొక డైరెక్టర్ క్రిందకు పోవాలంటే ఇంతకు ముందు ఇబ్బందులున్నాయి. నేను మొన్న అన్ని హెడ్స్ ఆఫ్ డిపార్టుమెంట్సునూ పిలిచి సెక్రటరీగారి సమక్షంలో కూడా చెప్పాను. ఇక మీదట ఒక డైరెక్టర్ దగ్గర నుంచీ ఇంకొక డైరెక్టర్ దగ్గరకు పోవాలంటే, ఈయన కన్సెంట్ నుంచీ ఆయన తీసుకోకుండా మీరే తీసుకోండి గవర్నమెంటుకు రానక్కరలేదు వెంటనే వేకెన్సీస్ ఫిలప్ చేయాలి, వాళ్ళు చేరకపోతే యాక్షన్ తీసుకోవాలి, కనీసం రెండు సంవత్సరాలు రూరల్ సర్వీస్ అయితే వాళ్ళను టీచింగ్ ఇన్‌స్టిట్యూట్‌కు పంపిస్తామూ అని చెప్పాము. ఇంకొకటి కూడా కమీషనరేట్ వైద్య విధాన పరిషత్తులో దాదపు 60 సివిల్ అసిస్టెంటు వేకెన్సీస్ వుంటే డైరెక్టర్ ఆఫ్ హెల్త్ దగ్గర ఉన్నటువంటి ప్యానెల్‌నుంచీ వెంటనే వాళ్ళను ఇంకొక చోటుకు సీనియర్స్‌గా ఉన్న వాళ్ళను కమీషనరేట్‌కు ఇచ్చేయమని చెప్పాము. వేకెన్సీస్ అన్నీ ఫిలప్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము చేరకపోతే తప్పకుండా యాక్షన్ తీసుకొంటాము. బ్యాన్ లిఫ్టు చేసింది ఈ నెలలోనే కాబట్టి సక్రమంగా జరుగుతుందన్న నమ్మకం, విశ్వాసం ఉంది. గౌరవ సభ్యులు ఇచ్చిన రిప్రజెంటేషన్స్ అన్నీ కూడా వెంటనే వారంరోజులలో నాకు పంపించమని సెక్రటరీ టు గవర్నమెంట్, మెడికల్ అండ్ హెల్త్‌ను తీవ్రంగా ఆదేశించాము. ఒకవేళ రిపోర్టు, రాకపోతే, ఫైల్ ఒక్కటి కూడా సెక్రటేరియట్‌లో పెండింగ్ వుండడానికి లేదూ, ఫైల్స్ మీ కాలంలో నిద్ర పోయినట్టుగా నిద్రపోవడానికి వీలు లేదు, వారం రోజులలోగా ఫైల్స్ నాకు యధాతధంగా ఫైనల్ రిపోర్టు రాకపోయినా, ఇంటరిమ్ స్టేజ్‌లోనయినా ఫైల్స్ సర్క్యులేట్ చేయమన్నాను. వెంటనే యాక్షన్ తీసుకోంటామని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. అంజనేయులు (ఎల్లారెడ్డి):— రాష్ట్రంలో ఎన్నో హాస్పిటల్స్‌లో ఎక్స్‌రే ప్లాంట్స్ సక్రమంగా పనిచేయకపోవడం వల్ల ప్రలకు ఎంతో ఇబ్బంది జరుగుతోంది. వాటికి కారణాలు కొన్ని ప్రాంతాలలో ఎక్స్‌రే ప్లాంట్స్ సక్రమంగా పనిచేయకపోవడం, కొన్ని ప్రాంతాలలో రేడియోగ్రాఫర్స్ లేకపోవడంవల్ల ప్రజలకు ఇబ్బంది కలుగుతోంది. ఎక్స్-రే ప్లాంట్స్ సాంకేతిక లోపం వల్ల పనిచేయడం లేదు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో గాంధారి మండలంలో రూరల్ ఏరియాలో 30 పడకల హాస్పిటల్‌తో గత 5 సంవత్సరాలుగా అక్కడ ఎక్స్-రే ప్లాంట్ పనిచేయడం లేదు. ఎక్స్-రే ప్లాంట్ పనిచేయకపోయినా రేడియోగ్రాఫర్స్‌కు వేలాది రూపాయలు జీతం ఇచ్చి అక్కడ ఉంచడం జరిగింది. ఇప్పుడు ఎక్స్-రే ప్లాంట్ పనిచేస్తున్న తరుణంలో రేడియోగ్రాఫర్‌ను తీసివేసి అక్కడ నుంచీ ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. ఆయన ఉన్నప్పుడు పనిచేయలేదు. పనిచేస్తున్నప్పుడు రేడియోగ్రాఫర్ లేదు. అలాగే ఎల్లారెడ్డి గూడ హెడ్‌క్వార్టర్స్ హాస్పిటల్‌లో రేడియోగ్రాఫర్ లేక ఎక్స్‌రే ప్లాంట్ పనిచేయడం లేదు. రేడియోగ్రాఫర్స్‌ను ఎప్పుడు వేస్తారు? ఎక్స్‌రే పనిచేసే అవకాశం కలుగచేస్తారా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:— మేము ఒక డెసిషన్ తీసుకొన్నాము, ఇర్‌రిపేరబుల్ ఎక్విప్‌మెంట్ ఉంటే కండెమ్న్‌చేసి ఆక్షన్ వేయమన్నాము. రిపేరబుల్ ఎక్విప్‌మెంట్

ఉంటే వెంటనే రిపేర్ చేయమన్నాము· 'సబ్జెక్టు టు అవైలబిలిటీ ఆఫ్ ఫండ్స్' ఎక్స్‌రే ప్లాంట్ కూడా ఇస్తున్నాము· ఇటీవల గోవర్ధనరెడ్డి బాపట్ల ఎం·ఎల్·ఏ· గారు మాకు రిప్రజెంటేషన్ ఇస్తే దానికి ఎక్స్ రే ప్లాంట్ ఒకటి మంజూరు చేసాము· అవసరాన్ని బట్టి ఆర్థిక వనరులను బట్టి 'సబ్జక్టు టు అవైలబిలిటీ ఆఫ్ ఫండ్స్' మంజూరు చేస్తూనే ఉన్నామని మీకు మనవిచేస్తున్నాను·

శ్రీ సి· నర్సిరెడ్డి:– ఈ ప్రైమరీ హెల్త్ సెంటర్స్ ఎక్కడా కూడా ఎఫెక్టివ్‌గా పని చేయడం లేదు· దానికి కారణం ప్రతి ప్రైమరీ హెల్త్ సెంటర్‌కూ రు· 30 వేల మందులు కేటాయిస్తున్నామని మంత్రిగారు చెబుతున్నారు· అక్కడ డాక్టర్స్ ఉండడం లేదు· డాక్టర్ పోస్టింగ్స్ ఉన్నా క్వార్టర్స్‌లో లేకుండా ఎక్కడో ఉండి అక్కడకు వచ్చి పోతున్నాడు· క్వార్టర్స్ అసలే లేని ప్రైమరీ హెల్త్ సెంటర్స్ ఎన్నో ఉన్నాయి· ఈ మందులు సద్వినియోగ పడుతున్నాయా, హాస్పిటల్‌కు వస్తున్నాయా, లేదా అని చూసే నాథుడు ఒక్కడు కూడా లేడు· దాని గురించి ఎడ్వయిజరీ కమిటీ ప్రతి పి·హెచ్·సీ·లో కూడా అక్కడున్న నాన్‌ఫిషియల్స్‌తో కూడుకొన్న అడ్వయిజరీ కమిటీ వేసి మందులు వస్తున్నాయా, లేదా, డాక్టరు వస్తున్నాడా, లేదా అన్నది చూడాలి· జిల్లా స్థాయిలో ఉన్నటువంటి డి·ఎం·అండ్ హెచ్·ఓ· ఫండ్స్ అన్ని కూడా మిస్‌యూజ్ చేస్తున్నాడు· ప్రతి ప్రైమరీ హెల్త్ సెంటర్‌కూ రు· 30 వేలంటే ఒక్కో జిల్లాకు ఇంచుమించు కోట్లాది రూపాయలకు చేరుకొంటుంది· ఆ మందులు ప్రజానీకానికి అందడం లేదు· దానిని సక్రమంగా అందించాలి అంటే జిల్లా స్థాయిలో కమిటీ వేసి సక్రమంగా మందులు కొంటున్నారా, లేదా, కొంటే ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌కు పంపుతున్నారా లేదా, పంపితే అవి సరిగా ఉపయోగపడుతున్నాయా లేదా చూడడానికి కమిటీని వేస్తారా, లేదా? దీనికి తోడు మారుమూల ఉన్నటువంటి పి·హెచ్·సి·లలో స్టాఫ్ క్వార్టర్స్ లేకపోతే డాక్టరు రాడు· ఉండడానికి వీలుండదు· దానికి టాప్ ప్రియారిటీ ఇస్తున్నారా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి:– ఇటీవల ప్రభుత్వం కూడా దీనిలో స్టాఫ్ క్వార్టర్స్ మంజూరు చేయించి హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ వాళ్లకు నిర్మాణం నిమిత్తం అప్పగించాము· వారు నిర్మిస్తున్నారు· ఇంకా ఎక్స్‌టర్నల్ ఎయిడ్ కూడా ప్రయత్నం చేస్తాము· సబ్జక్టు టు ఎవైలబిలిటీ ఆఫ్ ఫండ్స్ ప్రతి సంవత్సరం కూడా స్టాఫ్ క్వార్టర్సు కట్టడానికి ప్రయత్నం చేస్తాము· స్టాఫ క్వార్టర్సు రూరల్ ఏరియాలో ఉంటే పట్టణాల నుంచి బస్‌లలో పడిరావడం కాకుండా, అక్కడే ఉండడానికి అవకాశం ఉంటుంది· అందువల్ల స్టాఫ్ క్వార్టర్సుకు కూడా మనం ప్రాముఖ్యం ఇవ్వడం జరుగుతుంది· వారు చెప్పిన అడ్వయిజరీ కమిటీస్ విషయం పరిశీలించడం జరుగుతుంది·

## వరంగల్, కరీంనగర్, ఖమ్మం జిల్లాలలో పాడి పరిశ్రమాభివృద్ధి పథకములు

304–

*1557–సర్వశ్రీ సిహెచ్· విద్యాసాగర్‌రావు (మెట్‌పల్లి), బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్) :– పశుసంవర్థక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) వరంగల్లు, కరీంనగర్, ఖమ్మం జిల్లాలలో 1989–90తో మొదలయ్యే అయిదు సంవత్సరాల కాలానికి పాడి పరిశ్రమాభివృద్ధికి 1750 కోట్ల రూపాయలను కేటాయించినారా;

(ఆ) కేటాయింపులో 70 శాతం ఎన్.సి.డి.సి. నుండి ఋణం కాగా మిగిలిన 30 శాతం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందా;

(ఇ) 25–9–1989 తేదీ నాటి పాడి పరిశ్రమ (ఎస్.ఎ.) శాఖవారి జి.వో. ఎం.ఎస్.నెం. 87 ద్వారా రాష్ట్ర ప్రభుత్వ వాటాగా 45 లక్షల రూపాయలను మంజూరు చేశారా;

(ఈ) ఆ ప్రాజెక్టును ప్రారంభాన్ని రాష్ట్ర ప్రభుత్వం యింకా సూచించవలసి యున్నదా;

(ఉ) అయినచో, అది ఎప్పటికి యివ్వబడును?

పశు సంవర్థక శాఖామంత్రి (శ్రీ ఎస్. వెంకటరెడ్డి):– (అ) అవునండి.

(ఆ) అవునండి

(ఇ) అవునండి.

(ఈ), (ఉ) రాష్ట్ర ప్రభుత్వం 1990 మార్చి 31వ తేదీన ఎన్.సి.డి.సి.కి ఈ ప్రాజెక్టు అంగీకారాన్ని తెలియజేసింది. 1990–91 సంవత్సరం నుండి ఈ ప్రాజెక్టును అమలుచేయడం జరుగుతుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:– మూడు జిల్లాలలో మిల్క్ చిల్లింగ్ సెంటర్స్ ఎన్ని ఎక్కడెక్కడ స్థాపిస్తారన్నది ఒకటి. రెండవది – ప్రాసెసింగ్ ప్లాంట్ కరీంనగర్ జిల్లాలో పెడతారా? మూడవది – జవాబులో అన్ని అవునండీ, అవునండీ అంటే అన్ని సమాధానాలు నా ప్రశ్నలోనే ఉన్నాయి. నా బాధ ఏమిటంటే మొదలు ఈ స్కీమ్ గ్రౌండు కావాలనే ఉద్దేశ్యంతో అన్నీ వివరంగా ఇచ్చాను. రు. 45 లక్షలు 1989లోనే ప్రభుత్వం ఇచ్చినప్పటికీ ఇంత జాప్యానికి కారణం ఏమిటి? ఎప్పుడు స్థాపిస్తారో డేట్ చెప్పగలరా?

శ్రీ ఎస్. వెంకటరెడ్డి:– 1990–91 లో బిగిన్ చేస్తాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ఏ తేదీలో?

శ్రీ ఎస్. వెంకటరెడ్డి:– ఫలానా తేదీ అని లేదు. రేపు 24వ తేదీన ఎన్.సి.డి.సి. నుంచి మేనేజ్‌మెంట్ కమిటీ వచ్చి అన్నీ చూసిన తరువాత ఏ డేట్ అన్నది అప్పుడు చెప్ప గలము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ప్రాసెసింగ్ ప్లాంట్ ఎక్కడ, చిల్లింగ్ సెంటర్స్ ఎక్కడా అన్నది చెప్పగలరా?

శ్రీ ఎస్. వెంకటరెడ్డి:– చిల్లింగ్ సెంటర్స్ ప్లాంట్ అయిన తరువాత ప్రపోజల్స్ ఇంకా ఏమీ లేవు. కట్టిన తరువాత మీకు తెలియపరుస్తాము.

శ్రీ జి. యాదగిరిరెడ్డి:– పాలసేకరణలో చిల్లింగ్ సెంటర్స్ దూరం ఉండడం వల్ల ప్రయాణంలో వేడికి పాలు గడ్డలు కట్టి రైతులు నష్టపోతున్నారు. కాబట్టి అందుబాటులో ఉండేలా పాల సేకరణ కూడలి స్థలాలలో చిల్లింగ్ సెంటర్స్ నిర్మించడానికి ప్రభుత్వం ఏమయిన ఆలోచిస్తున్నదా?

శ్రీ ఎస్. వెంకటరెడ్డి:– క్రొత్తవి పెట్టడానికి మాకేమీ అభ్యంతరం లేదు. కానీ ఒక సెంటర్ పెట్టడానికి అక్కడ 400, 500 లీటర్లు రావడం కష్టం అవుతోంది కాబట్టి చిల్లింగ్ సెంటర్స్ పెట్టడం కుదరలేదు. మిల్క్ సప్లయి చేస్తే ఎన్ని అయినా పెట్టడానికి రెడీగా ఉన్నాము.

శ్రీ జి. యాదగిరిరెడ్డి:– 500, 600 కాదు 1000 లీటర్ల వరకూ వచ్చే సెంటర్స్ ఉన్నాయి. పెద్ద సెంటర్స్ చలా ఉన్నాయి. పెడతారా?

శ్రీ ఎస్. వెంకటరెడ్డి:– పెట్టడానికి రెడీగా ఉన్నాము. ముందూ వెనుకా అన్ని ఆలోచించాలి కదా? అది కూడా మీరు ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

10 శ్రీ పి. వెంకట్రావు:– అధ్యక్షా, 'పూర్వం కృష్ణుడ్ని వెన్న దొంగ' అనే వాళ్లు. కానీ ఇప్పుడు మొత్తం మిల్క్ డిపార్ట్‌మెంట్‌లో ఎంత మంది వెన్న దొంగలు వున్నారో తెలియదు. ప్రభుత్వం ప్రైస్ సిస్టమ్‌ను సరిచేయకుండా 7 శాతం ఫ్యాట్ వున్న పాకెట్‌కు రు. 4.25 కలెక్ట్ చేస్తూ, అదే సేల్స్‌కు వచ్చేసరికి రు. 6.00 లకు అమ్ముతూ వున్నారు. అందుచేత ఈ వెన్నదొంగల వ్యవహారాన్ని ఎలాగయినా కంట్రోల్ చేయాలి. కన్స్యూమర్ ప్రైస్‌ను, ప్రొడ్యూసర్ ప్రైస్‌ను నేషనలైజ్ చేసుకోకుండా రాష్ట్రంలో చిల్లింగ్ సెంటర్స్‌ను పెట్టి పాడిని అభివృద్ధి చేస్తామంటే మాత్రం అది సరైనది కాదని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:– ఎగ్జిస్టింగ్ యూనిట్లలో అన్ని ఇంప్లిమెంట్స్ ఎక్విప్‌మెంట్స్ అప్‌టుడేట్ చేయాలని దానితోపాటు క్రొత్త సెంటర్స్‌ను తెరవాలని అంటున్నారు.

శ్రీ ఎస్. వెంకటరెడ్డి:– ఇంతకు ముందు వున్న గవర్నమెంట్ కొన్ని స్కీములు – బాలల క్షీర సంక్షేమ పథకం అని ఇలా కొన్ని స్కీములను పెట్టి ప్రజలకు ఏదో తక్కువ ధరకు అందివ్వాలని అనుకొన్నది కానీ అది మనం అనుకున్న పరిస్థితులలో సక్సెస్ కాలేదు. అది కూడా ఆలోచనలో వున్నది.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారు సమాధానంలో అవసరం అయితే క్రొత్త చిల్లింగ్ సెంటర్స్ క్రొత్తగా పెడతామన్నారు. కానీ వాస్తవానికి తెలంగాణా ప్రాంతంలో వరంగల్‌లో కానీ, నల్గొండలో కానీ, అలాగే రంగారెడ్డి జిల్లాలో కొన్ని చోట్ల చిల్లింగ్ సెంటర్స్‌ను మూసి వేశారు. ఇప్పుడు మూసి వేసిన చిల్లింగ్ సెంటర్స్ ఎన్ని? వాటిని మరల తెరవడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొంటుంది?

శ్రీ ఎస్. వెంకటరెడ్డి:– అది సపరేట్ క్వశ్చన్.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– సపరేట్ క్వశ్చన్ ఎలా అవుతుంది. చిల్లింగ్ సెంటర్స్ క్రొత్తవి పెట్టడానికి ఆలోచిస్తున్నాము అంటున్నారు. వున్న సెంటర్స్‌ను మూసి వేశారు. తెలంగాణా ప్రాంతంలో ఎన్ని సెంటర్స్‌ను మూసి వేశారు?

Mr. Speaker:-Kindly see the question. This is a specific question put by Mr. Ch. Vidyasagara Rao mentioning the amount and G.O. Number etc. మీరు జనరల్‌గా అడుగుతున్నారని వారు సమాధానం చెప్పే పరిస్థితిలో లేమంటున్నారు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– సమాధానం లేకపోవచ్చు కానీ సపరేట్ క్వశ్చన్ అనవద్దు. ఒక్కొక్క చిల్లింగ్ సెంటర్ మీద రు. 20 లక్షలు, 30 లక్షలు ఖర్చుపెట్టి కట్టిన వాటిని మూసి వేశారు. అలా మూసివేసిన సెంటర్స్ ఎన్ని? వాటిని తెరవడానికి ఏమి ప్రయత్నం చేస్తారు?

మిస్టర్ స్పీకర్:– మంత్రిగారు తమరి దగ్గర ఇన్‌ఫర్మేషన్ వున్నదా?

శ్రీ ఎస్. వెంకటరెడ్డి:– ఏ సెంటర్స్‌ను మూసి వేయడానికి సిద్ధంగా లేము. మూసినవి తెరవటానికే సిద్ధంగా ఉన్నాము. మూసివేసినచోట గౌరవసభ్యులు పాలు సక్రమంగా వచ్చే ఏర్పాట్లు చేయవలసిందిగా కోరుతున్నాను. వారు ఆ సహాయం చేస్తే తెరవడానికి సిద్ధంగా ఉన్నాము.

శ్రీ డి. చినమల్లయ్య:– మంత్రిగారు ఆ స్కీములు తీసుకున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. నా నియోజకవర్గంలో మెట్ట ప్రాంతంగా మూడు గ్రామాలలో 160 పాడి పశువులను కొని ఇచ్చారు. కానీ ఇక్కడ డాక్టర్స్ లేనందువలన ఆ జర్సీ ఆవులు ప్రకృతి వైపరీత్యాలకు తట్టుకోలేక చనిపోతున్నాయి. కాబట్టి అలాంటి చోట కో ఆపరేటివ్ హాస్పిటల్‌ను పెట్టి, డాక్టర్స్ వుండే ఏర్పాటు చేసి వాటికి తగిన మందులు ఇచ్చి కాపాడడానికి ప్రభుత్వం వెంటనే చర్య తీసుకొంటుందా?

శ్రీ ఎస్. వెంకటరెడ్డి:– వారు పర్టిక్యులర్స్ ఇస్తే నేను ఎగ్జామిన్ చేస్తాను.

శ్రీ డి. చినమల్లయ్య:– నేను వారికి ఇచ్చాను.

(జవాబు లేదు.)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– కరీంనగర్ జిల్లాలో మెట్‌పల్లి నియోజకవర్గంలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు క్రింద చాలా భూములు సాగు అవుతున్నాయి. అన్ని అవేలబిలిటీస్ అక్కడ వున్నాయి. అలాంటి చోట మిల్క్ చిల్లింగ్ సెంటర్స్‌ను ప్రారంభించడానికి ప్రభుత్వం ఏమయినా చర్యలు తీసుకుంటుందా?

శ్రీ ఎస్. వెంకటరెడ్డి:– విద్యాసాగరరావుగారు అడగడమేమిటి, పరిశీలన చేయడం ఏమిటి. వారు అక్కడ మిల్క్ సప్లయ్ చేయించగలిగితే తప్పకుండా ఓపెన్ చేస్తాము.

## ఐ.టి.ఐ.లలో "విద్యార్థి దశలోనే సంపాదన" పథకం

305–

30–సర్వశ్రీ కె. ఎర్రన్నాయుడు, టి.ఎన్.ఎస్. శివాజి:– కార్మిక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలోని ఐ.టి.ఐ. సంస్థలలో "విద్యార్థి దశలోనే సంపాదన" పథకాన్ని ప్రవేశపెట్టుటకేదైనా ప్రతిపాదనగలదా;

(ఆ) అయినచో, దాని వివరాలేవి?

కార్మిక, ఉపాధి కల్పన శాఖమంత్రి (శ్రీ జె. చిత్తరంజన్‌దాస్):– (అ) "ఉత్పత్తి ప్రాధాన్యతా శిక్షణ పథకం" అని పిలువబడే అదేవిధమైన పథకం అమలులో వుంది.

(ఆ) విశాఖపట్నం, విజయవాడ, కాకినాడ, చిత్తూరు, హైదరాబాదు (మల్లేపల్లి) సికింద్రాబాద్‌లలోని ఎంపికచేసిన ఆరు పారిశ్రామిక శిక్షణ సంస్థలలో ఈ పథకాన్ని ప్రయోగాత్మక ప్రాతిపదికపై 1981 సంవత్సరంలో ప్రవేశపెట్టడం జరిగింది. జాబ్ ఆర్డర్ల నుండి పొందే మొత్తం ఆదాయంలో 25 శాతాన్ని సంబంధించిన శిక్షణదారులకు పంపిణీ చేయడమవుతుంది.

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం):– అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలో కానీ, దేశంలో కానీ నిరుద్యోగ సమస్య ఎక్కువగా వున్నది. ఇప్పుడు వుంటే విద్యా విధానాలన్నీ పనికిరావని ప్రధానమంత్రి దగ్గర నుంచి క్రింది స్థాయి వరకు ప్రకటనలు అయితే ఇస్తున్నారు. చదువుకుంటూ ఆర్జన చేసే విధానాన్ని ప్రయోగాత్మకంగా కొన్ని జిల్లాలలో మాత్రం 1981వ సంవత్సరంలో ప్రవేశపెట్టామని గౌరవ మంత్రిగారు తెలియజేశారు. మరి ఈ రోజు ఆ విధానాన్ని ప్రతి ఒక్క శిక్షణా సంస్థలో ఎందుకు ప్రవేశ పెట్టడం లేదు? అనవసరంగా ప్రభుత్వ ఖజానానుంచి పనికి రాని చదువుల గురించి ఖర్చు చేస్తున్నాము. పారిశ్రామిక శిక్షణా సంస్థలలో చదువుకున్న వాళ్ళు బైటకు వచ్చిన తరువాత ఉద్యోగాలు లేకుండా కొన్ని సంవత్సరాల నుంచి ఖాళీగా వుంటున్నారు. ఈ ప్రయోగాత్మక పద్ధతిని రాష్ట్రంలో వుండే అన్ని శిక్షణాసంస్థలలో ఈ సంవత్సరం నుంచే ప్రవేశపెట్టి ప్రతి ఒక్క విద్యార్థి తమ కాళ్ళ మీద తాము బ్రతికే విధానాన్ని ఈ ప్రభుత్వం కల్పిస్తుందా?

శ్రీ జె. చిత్తరంజన్‌దాస్:– అధ్యక్షా, ఇది 1981 వ సంవత్సరం నుంచి ప్రయోగాత్మకంగా ఆరు జిల్లాల్లో ప్రవేశ పెట్టడం జరిగింది. అయితే ఈ మధ్యనే రాష్ట్రవ్యాప్తంగా అన్నీ ఇన్‌స్టిట్యూషన్స్‌లో ఇది ఇంట్రడ్యూస్ చేయాలని మేము నిర్ణయించడం జరిగింది. తప్పనిసరిగా అన్ని కేంద్రాలలో ఈ పద్ధతిని ప్రవేశపెడతాము.

శ్రీ డి. శ్రీపాదరావు:– ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్స్ ప్రభుత్వం ఓపెన్ చేస్తున్నప్పుడు, ఆ దశలోనే సంపాదన చేసే ఇన్‌స్టిట్యూషన్స్ ఏమయినా వుంటే వాటిని వెనుక బడ్డ ప్రాంతంలో పెడితే బాగుంటుందని సూచిస్తున్నాను. ఎస్.సి., ఎస్.టి.లు వుంటున్న గ్రామాలలో, ఎక్కువగా ఎస్.టి.లు వుంటున్న చోట ఐ.టి.ఐ.లను ప్రభుత్వం తరఫున ఓపెన్ చేసి, ఆ దశలోనే ఆర్జన చేసే వృత్తి ప్రోజెక్ట్స్ ఏమయినా వుంటే అవి మా మంథని, మహాదేవ్‌పూర్ ప్రాంతాలలో తీసుకుంటారా?

శ్రీ జె. చిత్తరంజన్‌దాస్:– తప్పనిసరిగా తీసుకుంటాము; పరిశీలిస్తాము.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– ఈ ఐ.టి.ఐ.లలో కంప్యూటర్సైన్స్ కోర్సులు పెట్టవలసిన అవసరం ఎంతయినా వున్నది. కాబట్టి వాటి గురించి ప్రభుత్వం ఏమయినా నిర్ణయం తీసుకుంటుందా?

శ్రీ జె. చిత్తరంజన్‌దాస్:– అధ్యక్షా, మొదల శ్రీపాదరావుగారు ఏజెన్సీ ప్రాంతాలలో కూడా ఐ.టి.ఐ.లు క్రొత్తగా తెరుస్తారా అని అడిగారు. ఆర్థిక పరిస్థితులు చూసుకుని తప్పనిసరిగా ఆ ప్రాంతాలలో క్రొత్తగా ఐ.టి.ఐ.లు పెట్టే ప్రయత్నం చేస్తాము.

శ్రీ డి. శ్రీపాదరావు:– ముఖ్యంగా ఎస్.టి.లు వున్న ప్రాంతాలలో పెడతారా?

శ్రీ జె. చిత్తరంజన్‌దాస్:– తప్పనిసరిగా ఆలోచన చేస్తాము. అదే విధంగా ఈ కంప్యూటర్సైన్స్ కోర్సులను ఇంట్రడ్యూస్ చేయాలనే వున్నది. దానిని కూడా పరిశీలిస్తాము.

శ్రీ టి. జయప్రకాష్ (తెర్లాం):– గౌరవ మంత్రివర్యులు చెప్పినట్లు మన రాష్ట్రంలో ప్రభుత్వ ఐ.టి.ఐ.లే గాకుండా ప్రయివేట్ ఐ.టి.ఐ.లు కూడా చాలా వున్న విషయం వాస్తవమేనా? మేము వింటున్నది ఏమిటంటే ట్రయినింగ్ అయిపోయే రెండు సంవత్సరాల లోపున అప్రెంటిస్ ట్రయినింగ్ కాకుండా వున్నట్లయితే వారికి ఉద్యోగ అవకాశాలు వుండకపోవడం అనేది వాస్తవమేనా? అలాంటి పరిస్థితే అయితే అప్రెంటిస్ ట్రయినింగ్ చాలా మందికి దొరకడం లేదు. వాళ్ళు ఉపాధి కోల్పోడానికి అవకాశం వున్నది. ఆ విషయం మంత్రిగారు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జె. చిత్తరంజన్‌దాస్:– అధ్యక్షా, ఐ.టి.ఐ. పూర్తి అయిన తరువాత అప్రెంటిస్ చేయవలసిన అవసరం వున్నది. దాని తరువాతనే వారికి ఉద్యోగావకాశాలు అభిస్తాయి. అదే విధంగా ఎన్.సి.టి.టి. సర్టిఫికేట్ కావాలి. ఆ సర్టిఫికేట్ పొందాలంటే ఆ ఇన్స్టిట్యూషన్స్‌లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వుండాలి. స్టాఫ్ కూడా వుండాలి. దాన్ని బట్టి సర్టిఫికేట్ ఇష్యూ చేస్తారు. దానికి గాను ఈ సంవత్సరం క్రొత్తగా ఐ.టి.ఐ.లు ఎక్కువగా పెట్టాలనే ఆలోచనకన్నా వున్న కాలేజీలను మెరుగుపరచి, అందరికి మంచి ట్రయినింగ్ యివ్వాలని, ఉపాధి కల్పించాలనే ఆలోచన వున్నది. కాబట్టి ఈ సంవత్సరం విద్యార్థులందరికి ఈ సర్టిఫికేట్స్ వచ్చేట్లు చేసి, వారికి అప్రెంటిస్ ట్రయినింగ్ పొందే అవకాశం కల్పిస్తాము.

## స్వల్పవ్యవధి ప్రశ్న – వాగ్రూప సమాధానములు

### జిన్నారం మొదలగు మండలాలలో భూగరిష్ఠ పరిమితి చట్టం క్రింద భూములను ప్రకటించకుండుట.

305–

305–ఎ–సర్వశ్రీ పి. నాగేశ్వరరావు, సి. విఠల్‌రెడ్డి, మహమ్మద్ రజబ్ అలీ, జి. యాదగిరి రెడ్డి, ఎ. విఠల్‌రెడ్డి, ఎం. ఓంకార్, ఎన్. రాఘవరెడ్డి, టి. వెంకటేశ్వర రావు, టి. పెంచలయ్య, సి. నర్సిరెడ్డి, పి. వెంకటరావు, డి. చినమల్లయ్య, పి. కిష్టారెడ్డి:– గౌరవనీయులైన రెవిన్యూ శాఖమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) భూకామందులైన శ్రీ ఇక్రాముద్దీన్ ఖాన్, శ్రీ మహమ్మద్ అలీ ఖాన్, శ్రీమతి అజీజున్నా బేగం (శ్రీ అహమ్మద్ అలీ ఖాన్ కూతురు) – వీరు భూగరిష్ఠపరిమితి చట్టం క్రింద డిక్లరేషన్ను దాఖలు చేయకుండా మెదక్ జిల్లా, హాకీంపేట, అచ్చంపేట మండలాలలోని ఎల్కుర్తి, ధార్పల్లి గ్రామాలలోను, శంకరం పేట మండలంలోను ఉన్న 2,200 ఎకరాల భూమిని చట్టవిరుద్ధంగా బదిలీచేసిన మాట నిజమేనా;

(ఆ) జిన్నారం మండలంలోని లక్ష్మాపురం గ్రామస్థులు శ్రీదామోదర్‌రెడ్డి, శ్రీశాంతివర్మరెడ్డి, శ్రీ నరసింహారెడ్డిగారల సర్వే నెం. 1 నుండి 59 లలోని 1,000 ఎకరాల భూమికి సంబంధించి డిక్లరేషన్ను దాఖలుచేయకుండా చట్టవిరుద్ధంగా బదిలీచేసిన మాట నిజమేనా;

(ఇ) జిన్నారం మండలం, అన్నారం గ్రామంలో సర్వే నెం. 261లో గల 315.17 ఎకరాల భూములను కూడా భూగరిష్ఠ పరిమితి చట్టం క్రింద డిక్లరేషన్ను దాఖలుచేయకుండా భూమిలేని పేదలకు బదిలీచేసినట్లు చూపిన మాట నిజమేనా;

(ఈ) కౌలుదారి చట్టంలోని 50(బి) విభాగం క్రింద భూమిలేని పేదవారికి పంపిణీ చేసేందుకు ఉద్దేశించిన ఆ భూమిని మునుపటి తాసిల్దారుతో కుమ్మక్కయి బదిలీ చేశారా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– (అ) శ్రీ ఇక్రాముద్దీన్ ఖాన్, తదితరులు 1961 సంవత్సరంలో విక్రయ దస్తావేజు ద్వారా సుమారు 1,200 ఎకరాలమేర భూమిని విక్రయించారు. కొనుగోలుదార్లు భూగరిష్ఠ పరిమితి చట్టం క్రింద డిక్లరేషన్లను దాఖలు చేశారు.

(ఆ) లక్ష్మాపురం గ్రామంలోని 1 నుంచి 59 వరకు గల సర్వే నెంబర్లలో గల భూములను శ్రీ దామోదర్‌రెడ్డి, తదితరులు దాఖలుచేసిన డిక్లరేషన్లలో చేర్చడం జరగ లేదు. అయితే, తనిఖీ అధికారి ఈ భూములను శ్రీ దామోదర్‌రెడ్డి తదితరులకు చెందిన కమతాలకు చేర్చి లెక్కకట్టారు. మరో నలుగురు వ్యక్తులు లక్ష్మాపురం గ్రామంలోని 1 నుంచి 59 వరకు గల సర్వే నెంబర్లలో తమ వాటాలను చూపుతూ డిక్లరేషన్లు దాఖలు చేశారు.

(ఇ) శ్రీ ఎ. దామోదర్‌రెడ్డి తదితరులు అన్నారం గ్రామంలో సర్వే నెం. 216 లోని భూములను చూపుతూ డిక్లరేషన్లు దాఖలుచేశారు. ఆ డిక్లరేషన్లు విచారణ దశలో ఉన్నాయి.

(ఈ) తెలంగాణా కౌలుదారీ చట్టంలోని 50–బి విభాగం క్రింద జారీచేసిన వ్యాలిడేషను సర్టిఫికేట్లు సక్రమంగా లేవని విచారణలో తెలిసింది. అప్పటి తహసీల్దారుపై క్రమశిక్షణ చర్య తీసుకోవడం జరిగింది. కౌలుదారీ చట్టంలోని 50–బి విభాగపు (4)వ ఉపవిభాగం క్రింద కేసులను తను తిరిగి ప్రారంభించినట్లు, అవి తన పరిశీలనలో ఉన్నట్లు మెదక్ జిల్లా కలెక్టరు ఇటీవల తెలియచేశారు.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, హాకింపేట, అచ్చంపేట మొదలైన గ్రామాలలో ఇక్రముద్దీన్ ఖాన్ అండ్ అదర్స్‌కు 2,200 ఎకరాల భూమి వున్నది - వారికి వారు డిక్లరేషన్సు యివ్వలేదు, అసలు పట్టేదార్లు, అట్లాగే లక్ష్మీపురం అసలు పట్టేదార్లు డిక్లరేషన్సు యివ్వలేదని మీరు ఒప్పుకున్నారు. తరువాత 50-బి క్రింద అన్యాక్రాంతం చేసినట్లు స్పష్టంగా మీరు ఒప్పుకున్నారు. ఇంతకుపూర్వము హౌస్ కమిటీని వేశారు. అది అసంపూర్తిగా వుండిపోయింది, విచారణ పూర్తి చేయలేదు. కాబట్టి దయచేసి యీ మూడు వేల ఎకరాలకు ఫాల్స్ డిక్లరేషన్సు యిచ్చారు, యితర పద్ధతులు అనుసరించారు - కాబట్టి మంత్రిగారు దయచేసి నూతన హౌస్ కమిటీని వేస్తే అది సంపూర్ణ విచారణ చేసి ప్రభుత్వానికి పంపిస్తే, దానిపైన చర్య తీసుకోడానికి ప్రభుత్వం పూనుకోవాలి గాబట్టి దయచేసి యింకో హౌస్ కమిటీకి మీరు అంగీకరిస్తారా?

Mr. Speaker:- Revival of House Committee, which is incomplete.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- డిక్లరేషన్ల హద్దు వరకు అయితే According to the records I have, the documents were executed in the year 1961. It is a registered document. The people who have alienated their land by virtue of a registered document and parted with the possession need not file a declaration. I am not questioning the wisdom of the earlier House, which wanted to have a House Committee and appointed a House Committee. As the Hon'ble Member put it, it is a fact that a House Committee was constituted and it went into the subject at length. But, as the 8th Assembly came to an end, the House Committee also came to an end. Now, if the Hon'ble Members want the revival of the House Committee, I would leave it to the Hon'ble Speaker to take a decision because this is a subject where earlier a House Committee was constituted, and accordingly we will abide by the decision.

Mr. Speaker:- Because it came to an end after recording the evidence, let us have another House Committee to complete the leftover work.

Now question hour is over. Are there any matters in zero hour?

## సభా కార్యక్రమము

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, నాన్ మెడికల్ అసిస్టెంటు పోస్టులు యీ రాష్ట్రములో దాదాపు 400 వెకెన్సీస్ వున్నవి. ఈ పోస్టులకు గామ సెంట్రల్ గవర్నమెంటు

వారు డబ్బు యిస్తున్నారు. మన ప్రభుత్వము డబ్బును భరించడం లేదు. అక్కడ నుండి డబ్బు వస్తుంది. ఈ పోస్టులను ఖాళీగా పెడుతున్నారు. ఇది న్యాయమైన పద్ధతి కాదు. ఇక్కడ ఎంతో మందికి ఎంప్లాయ్‌మెంటు దొరికే అవకాశం లేకుండా పోతున్నది. దానిని ప్రభుత్వం గమనించాలి. దాని గురించి తొందరగా చర్య తీసుకుంటారా అని అడుగుతున్నాను.

శ్రీ నల్లపరెడ్డి:- శ్రీనివాసులురెడ్డి:- సబ్జెక్ట్ టు కరక్షన్ సర్. నాకు జ్ఞాపకం ఏమంటే, నాన్ మెడికల్ అసిస్టెంట్సుకు సంబంధించి, యిటీవల గవర్నమెంటు ఆఫ్ ఇండియా యీ స్కీమును డిస్‌కంటిన్యూ చేసినట్లు జ్ఞాపకం–సబ్జెక్ట్ టు కరక్షన్ అని మనవిచేస్తున్నాను. వెంటనే యీ రోజు యీ విషయం కనుగొనడానికి ఒక నోటు యిష్యూ చేసి ఆ ఫైలు నాకు సర్క్యులేట్ చేయమని ఆదేశించి దాని మీద తీసుకోవలసిన చర్యలు అన్నీ తప్పకుండా తీసుకుంటాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, నిన్న తిరుపతిలో ముఖ్యమంత్రిగారు చల్లా కొండయ్య రిపోర్టు గురించి కామెంటు చేయడం జరిగింది. ఎన్నో సందర్భాలలో గౌరవనీయ రెవిన్యూ శాఖామంత్రిగారు చల్లా కొండయ్య రిపోర్టు గురించి ......

మిస్టర్ స్పీకర్:- విద్యాసాగరరావుగారు, యిదివరకు చాలాసార్లు అడిగారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- చాలాసార్లు అడిగాము, మీరు మా రెస్క్యూకు వచ్చి గౌరవనీయ మంత్రిగారిని, దానిని టేబుల్ మీద పెట్టమనండి. ప్రతి రోజు పేపర్లో చూస్తున్నాము. చివరకు చల్లా కొండయ్యగారి రిపోర్టు చల్ల లేని కుండగా మారిపోతున్నది. అది మంచి పద్ధతి కాదు – ప్రజల దగ్గరకు వెళ్ళినప్పుడు – కాబట్టి ..

Mr. Speaker:- Yes, you have mentioned.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- దాని మీద ముఖ్యమంత్రిగారు స్టేటుమెంటు యిచ్చారు. పేపర్లో వచ్చింది లెక్క చేయవద్దు అని అనడం సమంజసం కాదు. అసెంబ్లీలో చెప్పేది పేపర్లకు చెప్పడం సమంజసం కాదు.

Mr. Speaker:- If the Hon'ble Minister wants to say anything, he may say.

Sri D.K. Samarasimha Reddy:- Yesterday itself I have put forward my point of view on that subject. I think there will be no point in repeating it once again. Same thing I will have to repeat if they want.

Sri Ch. Vidyasagar Rao:- When the Hon'ble Chief Minister was there at Tirupathi, he said about the Report. It is the privilege of the Members. Everyday we are seeing in the papers.

Mr. Speaker:- The Minister for Municipal Administration is not present here.

Sri Ch. Vidyasagar Rao:- We are having a privilege. The Member is prevented from knowing the contents of the report.

Mr. Speaker:- Earlier, you have mentioned some kind of commitment. After scrutiny, at the appropriate time. అన్నారు. అందుకే స్క్రూటినీలో వుంది. తరువాత .....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- స్క్రూటినీలో వుంది, నేను ఒప్పుకుంటాను. మంత్రిగారికి మనవిచేసేది - మాకు తప్ప అందరికి తెలియాలా? అది మాకు తప్ప - హౌస్ మెంబర్లుకు తప్ప - అది ప్రివిలేజ్ కాదా, హౌస్ ప్రివిలేజ్ కాదా?

Mr. Speaker:- I agree, but the Government .....

శ్రీ సి. నర్సిరెడ్డి:- వితిన్ సిక్స్ మంత్స్ .....

Sri D.K. Samarasimha Reddy:- Let the Hon'ble Member look into the provisions of the Commissions of Inquiry Act. If he looks into the provisions of the Commissions of Inquiry Act, I am sure, he will not make this submission. Under the Commissions of Inquiry Act, any report, until and unless it is accepted by the Government and placed on the Table of the House, it is not a worthy paper.

Mr. Speaker:- I will solve the problem. నర్సిరెడ్డిగారు దయచేసి వినండి. మినిస్టరుగారు గతములో కూడ అది చెప్పారు. విద్యాసాగరరావుగారి సలహా ఏమంటే, పేపర్లలో వస్తున్నది, ఎందుకు ఊహాగానాలు, అసలు రిపోర్టు పెట్టుమని చెప్పారు. మినిస్టరుగారు విన్నారు. దానిని అక్కడ వదిలి వేయండి. నేను ఏమీ చేయలేను.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- కమీషను రిపోర్టుకు వ్యాల్యూ లేదంటారా?

(Interruptions)

(Many Hon'ble Members from TDP were on their legs)

Mr. Speaker:- (To Sri K. Vidyadhar Rao) I have started zero hour from Mr. C. Narsi Reddy. Unless your chance come, don't raise. Please maintain some discipline. I will come to you, but not now. You must resume your seat.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, మీ మాట వింటున్నాము. తమరి మాట కాదనడం లేదు, మీ మీద చాలా గౌరవం ఉంది. ముఖ్యమంత్రిగారు స్టేటుమెంటు ఇచ్చారు.

Mr. Speaker:- No, your speech will not go on record. Your chance will come. Let us adhere to the Rules and procedure.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, సభలో నా ప్రివిలేజ్ కాపాడాలి. సభా ప్రివిలేజెస్‌ను కాపాడాలనే ధర్మం వుంది.

Mr. Speaker:- The Minister has stated that it is under scrutiny and they will submit.

10.20 ఉ. శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- సిక్స్ మంథ్స్‌లో రిపోర్టు ఫైలు చేయాలి. రిపోర్టు కాపీలు మంత్రుల వద్ద, మొత్తం రాష్ట్ర ప్రజల వద్ద వుంటాయి, యిష్టం వచ్చినట్లు మీరు కామెంటు చేస్తారు, శాసనసభ్యులకు ఆ రిపోర్టు తెలియవద్దా సర్. We are helpless here. You have to help us here. The Report has to be placed before the House. That is the privilege. నా ప్రివిలేజ్‌ను - ఒక సభ్యుడి ప్రివిలేజ్‌ను - రక్షించవలసిన బాధ్యత వుంది.

Mr. Speaker:- Your privilege is to mention. Their privilege is, according to the Act .....

Sri Ch. Vidyasagar Rao:- My privilege is to know the Report as a Member of this House.

(Sri K. Vidyadhara Rao and some other TDP Hon'ble Members were on their lege)

Mr. Speaker:- Please co-operate, Mr. Vidyadhar Aro. This is not the way. Your turn will come.

Sri Ch. Vidyasagar Rao:- As a Member of the House, it is my privilege to know the report. నాకు ఆ పుస్తకం ఇప్పించండి.

Mr. Speaker:- I am helpless.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- శాసనసభా వ్యవహారాల మంత్రిగారి మీద బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజి ఇస్తాము, మీరు నోటీసు ఎలా చేయండి.

Sri D.K. Samarasimha Reddy:- It is not. Number of times he is repeating.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- రూల్సు, ప్రొసీజరు ఉంది. దానిని మీరు పరిరక్షించాలి.

మిస్టర్ స్పీకర్:- అది కరెక్టు. He is, according to law, correct. You have mentioned it. It is your duty. That's all.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:— అధ్యక్షా, మీరు పేపర్లు చదువుతున్నారు. మీకు అంతా తెలుసు. ముఖ్యమంత్రిగారు అన్నారు. స్క్రుటినీ కాకముందు ముఖ్యమంత్రిగారు కూడా కామెంటు చేయడానికి వీలులేదు. 6 మాసాలలోపల మీరు రిపోర్టు పెట్టాలి. ముఖ్య మంత్రిగారు కామెంటు చేస్తారు, పేపర్లలో వస్తుంది. అందరూ కామెంటు చేస్తారు కానీ మాకు చెప్పరు. కనుక వారిమీద ప్రివిలేజి మోషను సోమోటోగా రిజిస్టరు చేయండి. లేకపోతే నామీద అయినా ప్రివిలేజ్ యాక్షను తీసుకోండి.

Mr. Speaker:- Is it not correct? Are you disputing the statement of the Minsiter? Under the Act, Government will screen and scrutinise the Report.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:— నా బాధ అంతా నాకు తప్ప అందరికీ తెలిసిందని.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:— ముఖ్యమంత్రిగారు కామెంటు చేయడం ఏమిటి? ఇది అన్యాయం. ఎందుకు కామెంటు చేయవలసి వచ్చిందో మంత్రిగారిని చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్:— ఆ మాటరు హౌసులో మెన్షను చేసే హక్కు మీకు ఉంది. మెన్షను చేసారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:— మెన్షను చేయడం కాదు. నేను పుస్తకాన్ని పొందే హక్కు ఉంది. ఎందుకంటే పత్రికల వారు అందరూ పొందారు, కామెంట్సు చేస్తున్నారు. ముఖ్యమంత్రిగారు కూడా కామెంటు చేసారు.

మిస్టర్ స్పీకర్:— నేను ఒకటి అడుగుతున్నాను చెప్పండి. Is it not the prerogative of the Government?

Sri Ch. Vidyasagar Rao:- Definitely, but they must maintain the secrecy. I accept the contention of the learned Minister, but it is disclosed to everybody except the Hon'ble Members of this House, that too the Opposition Members.

(Interruptions from the Opposition Members)

Mr. Speaker:- It is not going on record.

Sri Ch. Vidyasagar Rao:- Sir, you have to protect my privilege.

Mr. Speaker:- Is it not the prerogative of the Government under the Commissions of Inquiry Act to screen, scrutinise and submit? Is it not a prerogative?

Sri Ch. Vidyasagar Rao:- But, without screening it has come out.

Mr. Speaker:- That is not authentic.

Sri Ch. Vidyasagar Rao:- What authentic? Every day it is appearing. The Hon. Chief Minister himself has commented upon it.

Mr. Speaker:- Let us stop it there.

(ఇంటరప్షన్సు)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మీరు రూలింగు ఇవ్వాలి.

Mr. Speaker:- There cannot be a debate. Don't convert it into a debate. No, please. I am sorry.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, చాలా ఆందోళన కలిగించే విషయం మీద నేను ఎడ్జర్నమెంటు మోషను ఇచ్చాను. నిజామాబాద్ జిల్లాలో బాన్సువాడ జాతరలో కాల్పులు జరిగాయని అక్కడ ఏడుగురు మృతి చెందారని, అనేకమంది గాయపడ్డారని, పోలీసు స్టేషనును ప్రజలు చుట్టుముట్టారని, చాలా ఉద్రిక్త పరిస్థితి ఉందని పేపర్లలో వచ్చింది. దీనిమీద ఎడ్జర్నమెంటు మోషను ఇచ్చాము. దీనిమీద మంత్రిగారు స్టేట్మెంటు ఇస్తారా? అక్కడ పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉంది.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- జీరో అవర్ అయిన తరువాత చెబుతాను.

శ్రీ డి. చిన్నమల్లయ్య:- అధ్యక్షా, ఇది ఇరిగేషను డిపార్టుమెంటుకు సంబంధించిన అంశం. కరీంనగర్ జిల్లా వేములవాడ గ్రామ చెరువును రాజరాజేశ్వర స్వామి దేవాలయం అధికారులు దేవాలయ విస్తరణ పేరుతో పూడ్చివేస్తున్నారు, కట్టడాలు నిర్మిస్తున్నారు. ఆ చెరువుకు నీరు రావలసిన కాలువకు మల్లారంవద్ద కట్ట తెగిపోయింది. దానికి నీరు వచ్చే కాలువ పూర్తిగా పూడిపోయింది. 700 ఎకరాలు పండించుకొనే రైతులు బోరున విలపిస్తున్నారు. పంటలు ఎండిపోయే ప్రమాదం వస్తుంది. ఆ పనిని చేపట్టడానికి ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ డి.కె. సమరహారెడ్డి:- అధ్యక్షా, నేను ఇరిగేషను మంత్రిగారికి ఆ విషయం తెలియజేస్తాను.

డా. డి. వెంకటేశ్వరరావు (పర్చూరు):- అధ్యక్షా, ఇది హోం శాఖకు సంబంధించిన అంశం. ఈ సభలో హోం శాఖకు సంబంధించిన పద్దులమీద చర్చ జరుగుతున్న సందర్భంలో రాష్ట్రంలో హత్యలమీద హత్యలు జరుగుతున్నటువంటి సందర్భం ఉంది. ఇది ఈ నెల 9వ తేదీన జరిగినటువంటి సంఘటన ఇది. ప్రకాశం జిల్లాలో పేరన్నపేట గ్రామం, సంతనూతలపాడు మండలంలో జరిగిన సంఘటన ఇది. హరిజన

సర్పంచి తెలుగుదేశం పార్టీకి సంబంధించినటువంటి వ్యక్తి. ఆయన చేసిన పాపం – ఆ గ్రామంలో అనేక మంచి పథకాలు తీసుకొని చేయడం – రక్షిత మంచినీటి పథకం నుంచి ఇళ్ళ నిర్మాణం కార్యక్రమం వరకు, రోడ్లు, భవానలు నిర్మించే కార్యక్రమం వరకు చేయడం అదేవిధంగా మాదాసు నరసింహారావు అనే టి.డి.పి. మండల సెక్రటరీ – కాపు కూలానికి సంబంధించిన వ్యక్తి. వీరు చేస్తున్నటువంటి కార్యక్రమాలు చూసి సహించలేక అక్కడ కాంగ్రెస్‌కు సంబంధించినటువంటి వ్యక్తులు ఈ నెల 9వ తేదీన ఘోరంగా హత్య జరిపించినటువంటి విషయాన్ని ఈ సందర్భంగా ప్రభుత్వం దృష్టికి తీసుకొని వస్తున్నాను. చేసినటువంటి వారు శ్రీ వెంకటేశ్వరెడ్డి, ఇతర అగ్రకులాలకు సంబంధించినటువంటి వ్యక్తులు. ఆయన గ్రామ ఉప సర్పంచిగా ఉన్నటువంటి వ్యక్తి. వీరు అనేక సంఘటనలలో ముద్దాయిలుగా, నిందితులుగా ఉన్నటువంటి వ్యక్తులు. ఇదే సందర్భంలో 19వ తేదీన ఇంకొక సంఘటన జరిగింది. సంతనూతలపాడులో చాలా మంచి పేరు కలిగిన ఒక డాక్టరు ఉన్నారు. ఆయన తెలుగుదేశం పార్టీకి అండదండలుగా ఉన్నటువంటి వ్యక్తి. ఆయన ఏ పదవీ నిర్వహించని వ్యక్తి. పదవులు ఆశించనటువంటి వ్యక్తి. అటువంటి వ్యక్తి ప్రాక్టీసు చేసుకొంటూ ఉండగా ఆ గ్రామంలోని ఆయన క్లినిక్‌లోనే 19వ తేదీ రాత్రి 8 మంది దుండగులు వచ్చి ఆయనను చంపినటువంటి వ్యవహారం ఈ సభ దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఈవిధంగా నిర్వహిస్తున్నటువంటి వాటికి కారణాలు కూడా ఈ రోజున నేను చెప్పవలసిన అవసరరండుంది. రాష్ట్రంలో ఈవిధంగా సంఘటనల నిర్వహణ కార్యక్రమం జరుగుతున్నటువంటి విధానానికి ఈమధ్య కాలంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు అని చెప్పకతప్పదు. ప్రభుత్వం అనేక కేసులను ఎత్తివేయడమనేది ఈ సందర్భంగా గుర్తు ఉంచుకోవాలి. కాంగ్రెస్‌కు సంబంధించినటువంటి వారిమీద, ఈ మధ్య శాసనసభ్యులు హత్య కేసులలో ఉండి కోర్టులో విచారణ పూర్తి అయిన సందర్భంలో కేసులను ఎత్తివేసినటువంటి పరిస్థితి, ఈ ప్రభుత్వం అనుసరిస్తున్నటువంటి విధానాన్ని దృష్టిలో ఉంచుకోవాలి. అదేవిధంగా పోలీసు అధికారులమీద అజమాయిషి లేక, వారిని బదిలీ చేసే విధానంలో ఎటువంటి చర్యలు తీసుకోకుండా ఉండడంవల్ల ఇవన్నీ జరుగుతున్నాయనే కారణాలు చెప్పవలసిన అవసరం ఉంది. ఇటువంటివాటికి అతీతులుగా ఉన్నటువంటి మాలాంటి వారికి ఈనాడు రాష్ట్రంలో ఇటువంటి సంఘటనలు జరుగుతున్నప్పుడు ఏవిధంగా ప్రవర్తించాలనేటటువంటి ఆలోచన రేకెత్తించే విధంగా ప్రభుత్వం చేస్తున్నదని మనవి చేస్తున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా, 9వ తేదీన 2 మర్డర్లు, 19వ తేదీన ఒక మర్డరు – మొత్తం 3 మర్డర్లు జరిగినటువంటి అంశాలు ఏవైతే గౌరవసభ్యులు ప్రస్తావించారో ఆ మర్డర్ల వరకు వాస్తవం. అందులో మేము డిస్‌ప్యూట్ చేయడంలేదు. దురదృష్టవశాత్తు అక్కడున్నటువంటి స్థానికి పరిస్థితులు, స్థానికి రాజకీయాలలో అక్కడ ఏర్పడినటువంటి కక్షలకు దారితీసినటువంటి పరిస్థితి ఉంది. అక్కడ సర్పంచ్‌లు ఒక పద్ధతిలోపల ఈ కాంట్రాక్టు వర్కుల రోజ్‌గార్ యోజన వర్కులకు సంబంధించిన విషయాలలో తగాదాలు ఏర్పడినటువంటి పరిస్థితి ఉంది. There have been so many motives for so many murders. These are not political murders, but there have been a more factional type of tendencies.....

(Interruptions)

(Most of the Hon. Members of TDP were on their legs)

Mr. Speaker:- Please resume your seats. I request you to allow the Minister. This is not the way. Don't convert this into a debate.

(Interruptions)

It will not go on record. Please sit down.

డా·డి· వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, .....

Mr. Speaker:- Mr. Venkateshwar Rao, I request you to hear patiently. If you want clarification, I will give you chance. Please keep quiet. Let answer come.

(Interruptions from TDP Members)

Let the Minister complete. You must have patience. If you want clarification, I will give. Don't disturb the proceeding.

Sri D.K. Samarasimha Reddy:- I have lot of information over it, if I reveal that information, it will not be palatable for thme. I would like to go on record once again that the murders....

Mr. Speaker:- Are you ready with the information?

(Interruptions from TDP Hon. Members)

Please don't interrupt.

Sri D.K. Samarasimha Reddy:- This is zero hour. I am not going to reply. Just I am giving them information.

Sri D.K. Samarasimha Reddy:- I am coming to them. The muders are all under investigation. When the investigation is completed, I come forward with a definite answer over it. But I have to give the preliminary information I have and that is what I have done. If they don't have the patience to hear the preliminary information, what all I can say is that they are incorrigable.

మిస్టర్ స్పీకర్:- మీరు మెన్షన్ చేశారు - The Minister has noted. మీరు మెన్షన్ చేశారు - మంత్రి నోట్ చేసుకున్నారు - The Minister has noted and in some form, it will come again.

డా. డి. వెంకటేశ్వరరావు:- సెవరన్ ఏక్షన్ తీసుకోమని కోరుతున్నాను.

Mr. Speaker:- He will take.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి (మడకసిర):- అధ్యక్షా, నిన్నటి రోజు ఒక ప్రివిలేజి మోషన్ ఇచ్చాను...

Mr. Speaker :- I am considering it. I am going to issue orders. I have already accepted your notice. Don't waste the Zero hour. లాంజ్‌లో ప్రెస్ కాన్ఫరెన్సు పెట్టారని అంటున్నారు - I am going to issue orders restricting certain conditions to conduct the press conference in launges.

శ్రీ. ఎన్. రఘువీరారెడ్డి:- నన్ను కాస్త చెప్పనివ్వండి...

Mr. Speaker:- When the Chair suggests in your interest, you must have wisdom to appreciate. it is the Zero Hour. I suggest him not to waste the chance. If you want to waste it....

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:- విషయాలు చెప్పనివ్వండి, అధ్యక్షా.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- అధ్యక్షా, ...

మిస్టర్ స్పీకర్:- కూర్చోండి ...

Sri D.K. Samarasimha Reddy:- Sir, May I ...

Sri K. Vidyadhar Rao:- Sir, he cannot stop him to speak.

Sri D. K. Samarasimha Reddy:- Why should our Member loose his chance? Hon'ble Speaker to make a statement during the course of two days.

Mr. Speaker:- Next working day.

శ్రీ పి. పెంచలయ్య (సూళ్ళూరుపేట):- అధ్యక్షా, ముఖ్యమంత్రి గాని హోమ్ మంత్రిగాని నోట్ చేసుకుని సమాధానం చెప్పాలని కోరుతున్నాను. నెల్లూరు జిల్లాలో తడ సమీపంలో జాలర్ల గ్రామాలపై తమిళనాడు జాలర్లు దాడి చేస్తూ వారిని నష్టపరచడమే కాదు ఆస్తులు కూడా నష్టపరుస్తున్నారు. నిన్న దీని విషయంలో నోటీసు ఇవ్వడం కూడా జరిగింది. కాబట్టి ఇది ముఖ్యమంత్రిగాని హోమ్ మంత్రిగాని చర్య తీసుకుని ఒక ప్రకటన చేయాలని కోరుతున్నాను.

Sri D.K. Samarasimha Reddy:- We will look into it.

శ్రీ కె. సాయిరెడ్డి (హుజూరాబాద్):- అధ్యక్షా, కరీంనగర్‌జిల్లా హుజూరాబాద్ ప్రాంతంలో సహకార రంగంలో చక్కర ఫాక్టరీ స్థాపించాలని గత ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంది. అప్పుడు శాసనసభ్యుల ఆధ్వర్యంలో ఒక కమిటీ వేయడం జరిగింది. 500 రూపాయల చొప్పున వేలాది మంది రైతుల నుంచి లక్షలాది రూపాయలు వాటాల కింద వసూలు వేయడం కూడా జరిగింది. కాని ఇప్పటివరకు ఏమీ జరగలేదు. వసూలు చేసిన డబ్బు ఏమయింది తెలియదు -

Mr. Speaker:- As the Minister for Sugar is not available, I request the Minister for Revenue to take note of it.

శ్రీ కె. సాయిరెడ్డి:- రైతులు ఆందోళన చెందుతున్నారు .....

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- నేను నోట్ చేసుకున్నాను. వారు ఆ వివరాలు చెపుతూ మంత్రికి వ్రాయమనండి, వారికి జవాబు ఇవ్వమని నేను ఆ మంత్రికి చెపుతాను.

శ్రీ పి. పెంచలయ్య:- అధ్యక్షా,.....

మిస్టర్ స్పీకర్:- పెంచలయ్యగారూ, మీరు సహకరించాలి. మంత్రి నోట్ చేసుకున్నారు. - What is more you want. You must cooperate with me. This is not the way.

శ్రీ పి. పెంచలయ్య:- ఇది చాలా తీవ్రమైన విషయం - ప్రతిరోజు హింసాత్మక చర్యలు జరుగుతున్నాయి.

Mr. Speaker:- What can I do? If you have given notice, meet me in my Chambers.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, పశ్చిమ గోదావరి జిల్లాలో వర్షాలవల్ల తడిసి పోయిన బియ్యం డికలర్డ్ రైస్ 3 శాతం, 2 శాతం డికలర్ అయిన దానిని రైతాంగం నుంచి కొంటున్నారని మంత్రి అంటున్నారే గాని అది జరగడం లేదు. 40 శాతం డికలర్ అయిన దానిని పంజాబులో గతంలో ఎఫ్.సి.ఐ. కొనడం జరిగింది. టి.డి.ఎస్. ద్వారా లేక రైస్‌ఫెడ్ ద్వారా కొనడానికి ఒక మీటింగు ఏర్పాటు చేశారు. రైస్ ఫెడ్ కేంద్రం అనుమతితో కొనడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఎమ్. పద్మనాభం:- బియ్యం అయిదు శాతం నుంచి ఆరున్నర శాతం వరకు నూకలు 18 శాతం కొనడానికి గతంలో పంజాబులో ఇచ్చినట్లు అనుమతి ఇవ్వాలని మేము లేఖ వ్రాయడం జరిగింది. అక్కడ నుంచి పర్మిషన్ రాలేదు. రైతుల నుంచి తడిసిపోయి రంగుపోయిన ధాన్యం కొని బాయిల్డ్ రైస్ తయారుచేయమని ఒక మీటింగు జరపడం, రైస్ మిల్స్ వారు కొనడం, 30 కేంద్రాలు ఏర్పాటు చేసి ఇప్పటివరకు పది వేల క్వింటాళ్లు కొనడం జరిగింది.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- దామోదర్‌రెడ్డిగారూ, ఓన్లీ క్లారిఫికేషన్ .....

(ఇంటరప్షన్స్)

Sri K. Vidyadhara Rao:- Sir, let me have my say in this case. ప్రాణాలు పోతాయి సార్. మంత్రిగారిని కలెక్టర్‌గారి చేత వెరిఫై చేయించమనండి. 10.40 ఉ.

మిస్టర్ స్పీకర్:- విద్యాధరరావుగారూ, దయచేసి కూర్చోండి. ఇది పద్ధతి కాదు. I have given you a chance. The Minister has replied and he has accepted your desire.

(Sri D. Sivaramaraju rose to speak)

In what way you are concerned with this Mr. Sivaramaraju? Please sit down. All of you including your Deputy Leader, please resume your seats. The Minister is going to say something. Please sit down.

శ్రీ ఎం. పద్మనాభం:- అధ్యక్షా, 30 కేంద్రాలు యెక్కడయితే ఓపెన్ చేసినామో ఆ లిస్టు గౌరవ సభ్యులకు పంపించడం జరుగుతుంది. రెండవది ర్యాక్ఫెడ్ ద్వారా కొనే యేర్పాటు చేయాలని చెప్పినారు. అది కూడా ప్రయత్నం చేస్తామని మనవిచేస్తున్నాను.

Sri P. Venkata Rao:- Sir .....

Mr. Speaker:- Please resume your seat. In this Office every Member is trying to represent his case. They should co-operate with me, but they are not co-operating with me. If you (Sri P. Venkata Rao) want to say any thing, please say.

శ్రీ ఎం. నర్సింహారెడ్డి (శ్యాంపేట):- నేను ఒక ఎస్.ఎస్.కు పంపించినాను. అదేమిటంటే తెలుగుదేశం ప్రభుత్వంలో విశ్వామిత్ర షూటింగు యినాగరేషన్ సందర్భంగా గవర్నమెంటు మెషినరీని యూజ్ చేసుకోవడం .....

Mr. Speaker:- You can come and meet me in my Chambers.

శ్రీ ఎం. నర్సింహారెడ్డి- నేను ఎస్.ఎస్.కు యిచ్చినాను. దానిని అడ్మిట్ చేయాలని అడుగుతున్నాము. ఆనాడు గవర్నమెంటు మెషినరీని మిస్‌యూజ్ చేశారు. మీ చాంబర్‌కు వస్తాను. దీనిని అడ్మిట్ చేయాలని అడుగుతున్నాను.

Mr. Speaker:- Yes. You must know my difficulty. Please sit down.

Sri N. Yethiraja Rao:- I have mentioned on the privilege motion against the Co-operation Minister.

Mr. Speaker:- According to the procedure, I have marked a copy to he Cooperation Minister for his comments. That is the procedure. మీరు కోఆపరేటివ్ మినిస్టరు దివాకరరెడ్డిగారి పైన యిచ్చిన ప్రివిలేజ్ మోషన్ మీద యెవరయితే సంతకాలు పెట్టినారో దాని కాపీ వారి కామెంట్స్ కొరకు నిన్ననే పంపించినాను. అది వచ్చిన తర్వాత ఫైనల్ ఆర్డరు వేస్తాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- ఈలోగా హౌస్ అయిపోతుంది.

Mr. Speaker:- I will pass orders, on Monday.

Sri N. Yethiraja Rao:- Sir.....

Mr. Speaker:- This is not the way. I am sorry.

(Sarvasri K. Vidyadhara Rao, N. Chandrababu Naidu, B. Venkateswara Rao, N. Yethiraja Rao, N. Raghava Reddy and M. Raghuma Reddy rose to speak.)

Mr. Speaker:- Mr. Raghava Reddy, do you want to say anything.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- నిజామాబాద్‌లో డెత్ మీద అడ్జర్న్‌మెంటు మోషన్ యిచ్చినాను. దీనిమీద చర్చ జరగాలని అడిగినాము.

మిస్టర్ స్పీకర్:- మంత్రిగారు స్టేటుమెంటు యిస్తారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అక్కడ 7గురు చనిపోయినారని, 17గురు గాయపడినారని, పోలీసుల ఆయుధాలు గుంజుకుని పోతున్నారని చెబుతూ ఉంటే యిక లా అండ్ ఆర్డరు యేమి ఉంటుంది.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- రాఘవరెడ్డిగారూ, నేను స్టేటుమెంటు చేయడానికి నిలబడినాను.

(Interruptions)

శ్రీ ఎన్. యతిరాజారావు:- నేను నోటీసు యిచ్చి 4 రోజులు అయింది.

Mr. Speaker:- Please sit down. When we respect the Hon'ble Members, they should also give respect to me. I have already told you that I have sent a copy of your notice to the concerned Minister.

Sri N. Yethiraja Rao:- Sir, I am not disputing. Kindly listen me.

శ్రీ ఎన్. యతిరాజారావు:- తమరు ఆదేశం యివ్వండి.

Mr. Speaker:- The moment it comes, within 2 minutes .... it is not a new thing. I have followed the procedure. మీరు ఊహించుకుని ప్రశ్నించుకోవడం భావ్యం కాదు. అది ఒక విధంగా సి.ఎం.ను ఎటాక్ చేసినట్లు అవుతుంది. మీరు సీనియర్ మెంబరుగా ఉండి యిట్లా వాదిస్తే యేమి చెప్పాలి? రేపు మీ మీద ప్రివిలేజ్ మోషన్ వస్తుంది అనుకుంటే మీకు నోటీసు యివ్వాలా? లేదా? చెప్పండి. జవాబు కొరకు నిన్ననే పంపించినాను. అది రాగానే దీనిమీద అర్డరు వేస్తాను. Do not insist and do not waste time.

## హోం శాఖామంత్రి ప్రకటన:

## నిజామాబాదు జిల్లా, బాన్సువాడాలో పోలీసుల కాల్పుల గురించి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- నిన్న సాయంత్రం 4 గంటలకు బాన్సువాడాలో భేతాలుని జాతర సందర్భంగా జూనియర్ కాలేజీ గ్రౌండ్స్‌లో కుస్తీ పోటీలు జరుగుతున్నప్పుడు యిద్దరు వ్యక్తుల మధ్య ఘర్షన జరిగి యిరువురకు గాయాలు తగలడముతో పోలీసువారు అక్కడ యింటర్‌వీన్ అయి, లా అండ అర్డరు మెయిన్‌టైన్ చేయడానికి ప్రయత్నం చేసినప్పుడు అక్కడ ఉన్న కొన్ని శక్తులు వారిమీద తిరగబడి కొంత దుర్మార్గంతో ప్రవర్తించి, పోలీసు వారిని పోలీసు స్టేషను వరకు తరుముతూ పోవడం, ఆ పోలీసు స్టేషను పై రాళ్ళు విసరడం, పోలీసు వారి నుంచి తుపాకులు లాక్కోవడానికి ప్రయత్నం చేసిన సందర్భంలోపల పోలీసు డిపార్టుమెంటు వారు ఓపిక ఉన్నంతవరకు వేచి చూసి, అక్కడ పరిస్థితి విషమిస్తే సెల్ఫ్ డిఫెన్స్ కొరకు – They had to open fire, by 23 rounds with 303 weapons. దీనిలో 5 మంది చనిపోయారు. 17 మంది గాయ పడినారు. 10 మంది పోలీసు వారు గాయపడినారు. ఇప్పుడక్కడ పరిస్థితి కంట్రోలులో ఉంది. అడిషినల్ రీఫోర్స్‌మెంటు అక్కడకు రష్ చేయడం జరిగింది. అక్కడ అన్ని చోట్ల పరిస్థితి కంట్రోల్ చేయడానికి పోలీసు యంత్రాంగం సర్వసన్నద్ధంగా ఉంది. ఇది ఒక విధంగా చెప్పాలంటే కొన్ని దుష్టశక్తులు ఒక పద్ధతి ప్రకారం చేస్తున్నప్పుడు కార్య క్రమాలలో భాగంగా అక్కడ శాంతిభద్రతలకు భంగం కల్గించే పద్ధతిలో వ్యవహరించి నప్పుడు దానికి రక్షణ సందర్భంగా తీసుకోవలసిన చర్యలన్నీ తీసుకోవడం జరుగుతుంది. ఇక్కడ అదే జరిగింది. దెబ్బతగిలిన 17 మందిలో 10 మంది నిజామాబాద్ హాస్పిటల్‌లో ఉన్నారు. మిగిలిన 7 గురు బాన్సువడ హాస్పిటల్‌లో ఉన్నారు. వారికి ట్రీట్‌మెంటు యివ్వడం జరుగుతున్నది. చనిపోయినటువంటి ముగ్గురిని నిజామాబాద్ హాస్పిటల్‌లో పెట్టినారు. రెండు డెడ్ బాడీలు బాన్సువాడా హాస్పిటల్‌లో పెట్టడం జరిగింది. పోలీసు ఉన్నతాధికారులు అక్కడనే ఉండి ఆ పరిస్థితి నిముష నిముషానికి పర్యవేక్షణ చేయడం జరుగుతోందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఇప్పుడు పత్రికలలో 7 గురు అని వచ్చింది. ఆ 7 గురు పేర్లు యిక్కడ ఉన్నాయి. బందరు సాయిలు 20 సంవత్సరముల అయన, ముక్కల గంగారాం 20 సంవత్సరముల అయన, మౌనయ్య 70 సంవత్సరముల అయన, బాబు 30 సంవత్సరముల అయన, పాలం రాజయ్య 13 సంవత్సరముల అతను, కాశీరాం 21 సంవత్సరముల అతను సయ్యదు బాబు 35 సంవత్సరముల అతను మొత్తం 7గురు పేర్లు పత్రికలలో వచ్చినాయి. కాని, వారు ఐదుగురు అని అంటున్నారు. 17 మంది

గాయపడినట్లు వస్తుంది. అదేవిధంగా పోలీసు స్టేషన్‌కు వచ్చి తుపాకులు గుంజుకుని పోతున్నారని ఎస్.పి గారి స్టేటుమెంటు ఉంది. ఈ పరిస్థితి యెట్లా వచ్చింది? ఈ చనిపోయిన కుటుంబాలకు మీ ప్రభుత్వం యిచ్చిన సహాయం యేమిటి? పరిస్థితి యిట్లా ఉంటే లా అండ్ ఆర్డరు ఉన్నట్లా? లేనట్లా? చెప్పండి. 7 గురు చనిపోయినారని అన్నారు. కొన్ని శక్తులు అంటే వారెవరు? ఆటలు ఆడుతున్నవారు కొట్టుకున్నారు. మీరు కంట్రోలు చేయకపోతే వారి వెంటబడినారు అనే పద్ధతిలో చెబుతున్నారు. ఇప్పుడయినా ఆ శక్తులు యేమిటో వివరించవలసిన అవసరం ఉంది.

మిస్టర్ స్పీకర్:- నిన్న జరిగిన విషయం అది. మినిస్టరుగారు లేటెస్టు యిన్ఫర్మేషను తెప్పించుకుని చెప్పినారు. ఫరదర్ విషయం కూడా చూద్దాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అక్కడ వివరాలు యివ్వాలి.

మిస్టర్ స్పీకర్:- వారికి వివరాలు రావాలి కదా.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఈ రోజున లారీ ప్రమాదంలో 17 మంది చనిపోయినారు. అసలు యీ రాష్ట్రంలో యేమి జరుగుతున్నది? ఈ రాష్ట్రంలో లా అండ్ ఆర్డరు ఉందా అనేది ప్రశ్న.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఈ లారీ ప్రమాదానికి లా అండ్ ఆర్డరు అంటే యెట్లా?

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- 304 క్రింద యిచ్చినాము. దానిపైన చర్చ జరగవలసిన అవసరం ఉంది. మంత్రిగారు ఐదుగురు అని అంటున్నారు. ఇక్కడ 7 గురు పేర్లు క్లియర్‌గా ఉన్నాయి. అది యే విధంగా జరిగింది వివరాలు తెలుసుకోవడానికి యీ 304 ఎలౌ చేసి సమాధానం చెప్పించాలి.

50 శ్రీ కె. గంగాధర్ (బాన్సువాడ):- తెలంగాణా జిల్లాలలో లా అండ్ ఆర్డరు పరిస్థితి ఏ విధంగా ఉందో ఈ ఇన్సిడెంట్‌ను బట్టి తెలుస్తున్నది. నిజామాబాదు జిల్లా బాన్సువాడలో జరిగినటువంటి ఇన్సిడెంట్ మీద మంత్రిగారు తప్పుడు సమాచారం యిచ్చారు. కుస్తీలు జరిగిన చోట పోలీసు వారు ఒక వ్యక్తిని కొట్టడం, ఆ వ్యక్తిని కొడుతూ ఉన్నప్పుడు అక్కడున్నటువంటి పబ్లిక్ తిరగబడింది. పోలీసులు ఈ విధంగా ప్రవర్తించినందుకు ప్రజలను రెచ్చగొట్టి వారిపై కాల్పులు జరిపినందుకు తక్షణమే పోలీసుల మీద చర్యలు తీసుకోవాలని, ఈ విధంగా కాల్పులు జరిపినందుకు న్యాయ విచారణ జరిపించాలని కోరుతున్నాను. అమాయకుల మీద కాల్పులు జరపడం జరిగింది. ప్రభుత్వ పరంగా వారికి ఆర్థిక సహాయం అందించాలి. ఈ విధంగా పోలీసులు బాధ్యతారహితంగా వ్యవహరించినందుకు అందుకు బాధ్యులైన వారిని వెంటనే సస్పెండు చేయాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నిజామాబాదుజిల్లాలో పోలీసుల తుపాకులు ఎత్తుకుని పోతున్న విషయం మన అందరికి తెలుసు. మంత్రిగారు స్వయంగా ఆ స్థలాన్ని సందర్శించి వాస్తవాలు తెలుసుకుని ఆ వాస్తవాలు తెలుసుకోవడానికి న్యాయవిచారణ సంఘాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- లారీ ఏక్సిడెంట్ అయింది అన్నారు. అధ్యక్షా, యిది చాలా సీరియస్ ప్రాబ్లెము. ఫైరింగు అయినది. లా అండ్ ఆర్డరుకే ఏక్సిడెంట్ అయినది. రాష్ట్ర ప్రభుత్వము పోలీసు వ్యవస్థనే రద్దు చేసింది. పోలీసులు మా దగ్గరకు ఎందుకు వస్తున్నారని ప్రజలకు ఉంది. పోలీసు వారిని చూస్తే ప్రజలు హొరోకు అవుతున్నారు.

మిస్టర్ స్పీకర్:- ఇన్సిడెంట్ మీద చెప్పండి.

Sri Ch. Vidyasagar Rao:- That is the reason and the State Government is responsible. The responsibility lies on the Home Minister and the Chief Minister. ఎక్కడైనా కుస్తీ పోటీలు జరుగుతూ ఉంటే ఫైరింగు అవుతుందా?

Mr. Speaker:- Please hear my question.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఎవిడెన్సు, కాన్ఫ్రంటేషను వద్దు సార్.

మిస్టర్ స్పీకర్:- ఫైరింగు ఎక్కడ జరిగింది?

శ్రీ కె. గంగాధర్:- జూనియర్ కాలేజీకి పోలీసు స్టేషనుకు మధ్యలో రోడ్డు ఉంది. ఆ రోడ్డు పైన జరిగింది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఉన్నటువంటి పరిస్థితి తెలుసు. అక్కడ పరిస్థితి క్షీణించింది. It is a very serious problem. My suggestion is - I am not attributing anybody. అక్కడ శాంతిభద్రతలు పరిరక్షించవలసిన నైతిక బాధ్యత ఉంది. రక్షించే పరిస్థితి పోలీసు వారికి లేదు. అంతటి నిస్సహాయ స్థితిలో ఈ రోజున పోలీసు వారు ఉన్నారు.

శ్రీ యం. ఓంకార్:- ఉన్నది ఉన్నట్లు చెబితే ఊరంతా నిష్టూరం. విపరీతమైన సంఘటన జరిగినప్పుడు కర్ర విరగకుండా పాము చావకుండా సమాధానం చెబితే ఎట్లాగు? అసలు నేరస్థులు ఎవరు .....

మిస్టర్ స్పీకర్:- మినిస్టరుగారు యిచ్చినది ప్రిలిమినరీ రిప్లయి.

శ్రీ యం. ఓంకార్:- నిజామాబాదుజిల్లాలో జరిగినటువంటి ఈ సంఘటన అనేక సంఘటనల పరంపరగా వచ్చే సంఘటనలలో భాగమే. శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయనే విషయం ఈ ఒక్క మాటే కాదు. పీపుల్స్ వార్ గ్రూప్‌కు చెందిన నక్సలైట్లు ఊర్లలో పడి ప్రజలను పట్టుకుని పట్టపగలు తలకాయలు నరికి నెహ్రూ విగ్రహము దగ్గర, గాంధీ విగ్రహము దగ్గర, సుభాష్ చంద్రబోస్ విగ్రహము దగ్గర పడేసి పోతున్నారు. రాష్ట్రము మొత్తము మీద వారు ఊర్లలో పడి ప్రజల దగ్గర కోట్ల రూపాయలు వారికి శక్తికి మించి వసూలు చేసి తీసుకుని పోతున్నారు. పోలీసు వారి కుటుంబాలు పోయి డబ్బు యిచ్చి

దండము పెట్టి వస్తున్నారు. నిలబడడానికి వీలు లేని పరిస్థితి ఉంది. ప్రాణాలు తీస్తున్నారు. పోలీసుల మీద దాడి చేసి ఎండగొడ్తున్నారు. సంఘటన పూర్వాపరాలు తెలిసి ఉండి కూడా అది ఏదో సాధారణ సంఘటనగా మంత్రిగారు చిత్రించే పద్ధతి న్యాయం కాదు. వివరాలు అన్నీ ఉన్నాయి. ఏ స్థాయికి పోయిందో తెలుసు. శాంతిభద్రతలు లేవు. పీపుల్స్ వార్ గ్రూపు వారి రాజ్యము సాగుతున్నది. ఈ నాలుగు గోడలు దాటి బయటకు పోలేని పరిస్థితి ఉంది. మేము పోలీసులు బయటకు వెళ్ళలేని పరిస్థితి ఉంది.

శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్ (కామారెడ్డి):– అధ్యక్షా, బాన్సువాడలో బేతాళ జాతర పూజలు జరుగుతాయి. కొందరి యువకుల మధ్యన కుస్తీలు జరుగుతాయి. కొందరు యువకుల మధ్యన తగాదా వచ్చినప్పుడు పోలీసులు వచ్చిన తరువాత – కాల్పులు జరిగినవి.

Mr. Speaker:- Concerned M.L.A., has already spoken. Let us hear others. It is a serious matter.

Sri D.K. Samarasimha Reddy:- Sir may I say now?

శ్రీ కె. విద్యాధరరావు:– మా పార్టీ వారికి కూడా మాట్లాడడానికి అవకాశం యివ్వండి.

మిస్టర్ స్పీకర్:– ప్రతి పార్టీకి అవకాశం కావాలంటే ఎట్లాగు? హక్కు అని అంటే ఎట్లాగు? ప్రతిదినిహిందూ సక్సెషన్ ఏక్కు చేస్తే ఎట్లాగు?

Sri D.K. Samarasimha Reddy:- Sir, I would like to make one thing clear. I am not interested in shielding this man or that man or suppress any fact before this House. Sir, whatever material I have, I will submit that, to this House. I have adequate information of names of five persons who have been killed in this incident. What appeared in the Press, I cannot take into congnizance here Sir. The information what I have got now with me, I have gathered just half an hour before, and I will inform that to this August House. The five people who died:- Maruthi aged 30 years; Bandapinjerla Balaiah, 26 years of Banswada; Bandaru Saily, 20 years of Nizamsagar; Gadidhala Paramesham, 25 years Alias Motivada Parasuram; and an unidentified male of 35 years. These are the 5 who have been killed. Sir, I do not know from where they got the other two names. This is the information I have got just half an hour before. Out of injured 17 persons, 10 are at Nizamabad hospital and 7 are in Government Hospital, Bhanswada. This is the information Sir.

మిస్టర్ స్పీకర్:- ప్రిలిమినరీతో తృప్తి పడండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- శక్తులు అన్నారు - ఎవరా శక్తులు?

మిస్టర్ స్పీకర్:- ఫైరింగు ఎక్కడ జరిగినది?

(ఇంటరప్షన్స్)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- నేను ఏమి చెబుతున్నానంటే, ఆ శక్తులు ఎవరనేది- 11.00 I am not going into it till I get a .... కొన్ని దుష్ట శక్తులు దానికి ఈ కారణభూతమయ్యాయని నేను మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్:- సంసార పక్షం - పేరు చెప్పకూడదు కదా....

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఇది పోలీసు స్టేషన్ మీద ఎటాక్. అంతే పోలీసు స్టేషన్ ఏదో కాంగ్రెసు పార్టీకి చెందిందని కానీ, ఎవరికి చెందిందని కానీ కాదిక్కడ సమస్య. పోలీసు స్టేషన్స్ మొత్తం సంఘానికి చెందినవి, ప్రజలకు సంబంధించినవి. ఎక్కడయినా సరే పోలీసుస్టేషన్ మీద ఎటాక్ జరిగిందని అంటే పోలీసును కాపాడుకోలేమని అంటే, అంతకంటే బాధాకరమైన వ్యవస్థ వుండదు - Come what may the protection of the Police foreces and Police stations must be maintained. అని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. We are not going to be apprehensive. This time if anybody is trying to venture, they will be dealt with firmly. Any violence from any quarter, that would be curbed by violence. We have enough will to prevent illegal activities from any source. I thought the Hon'ble Members new this. అని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

Sri Ch. Vidyasagar Rao:- Sir, you have been tolerating for the last ... and this is a very serious matter. Don't deviate it please.

Mr. Speaker:- Let him reply please.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఎలాగయిన హోం డిమాండు మీద లా ఎండ్ ఆర్డర్ సబ్జెక్టుపైన రిప్లయి చెప్పేది వుంది. ఇంకా చాలా వివరాలు చెబుతాను. చెప్పవలసిన అవసరం కూడా వుందని నా భావన. ఇప్పటివరకు

(Interruptions)

Mr. Speaker:- What all Members placed, including your's he has got a response to reply. He has replied. You cannot interrupt in between. You have no right to interrupt in his reply. Let him complete.

Sri Ch. Vidyasagar Rao:- I am interested in the state Sir.

Sri D.K. Samarasimha Reddy:- Sir, what I said was, these are the factual particulars that have got and I have placed before this House, and the matters are under close supervision and investigation.

మిస్టర్ స్పీకర్:- నాకు అడ్జర్న్మెంట్ మోషన్ ఇచ్చిన ఆరుగురు సభ్యులతో నా రిక్వెస్ట్ ఏమిటంటే, ఇంతటితో ఇది ఆపండి. తరువాత ఏదో రూపంలో ఇది తిరిగి వస్తుంది. ఇప్పుడు దీనిమీద చర్చ పెట్టకండి. ఇందులో సంతకాలు పెట్టిన వారికే నాతో మాట్లాడటానికి హక్కుంది. ఇది జనరల్ సీరియస్ మ్యాటరనిచెప్పి, అందరికీ అవకాశం ఇచ్చాను. అందరూ నిలబడకండి. నేను సిగ్నెటరీస్‌ను పిలుచుకొని, దానికొక మార్గం తీస్తాను. Let us go to the business please. యతిరాజారావుగారు చెప్పండి.

## సభా కార్యక్రమము

శ్రీ ఎన్. యతిరాజారావు:- నేను 20 సంవత్సరాల నుండి అసెంబ్లీలో వున్నాను. నేను ప్రివిలేజి మోషన్ ఇచ్చి నాలుగు రోజులయింది. తమరి దగ్గరకు రెండుసారులు వచ్చి మనవిచేశాను. మా పార్టీ లీడర్ కూడా వచ్చారు. ఇది చాలా మేజర్ - ఒక కోపరేటివ్ డిపార్టుమెంటును హేండిల్ చేస్తున్న మంత్రి 76 వేల రూపాయలు మిస్‌ప్రాప్రియేషన్ చేసిన కేసులో ఇన్వాల్వు అయిన సమస్య. నాలుగు రోజుల నుండి దాన్ని ఆపి, మెన్షన్ చేయకుండా వుండండని అంటే ఇది చాలా అన్యాయమండీ. తమరు, ఎప్పుడు మెన్షన్ చేయాలో చెప్పండి. అప్పుడే మెన్షన్ చేస్తాను. టైం అడుగుతున్నాను. టైం ఇవ్వకపోతే ఎట్లా? మీరు నాకు సోమవారం ఇస్తారా లేక మంగళవారం ఇస్తారా? చాలా లెంగ్తీ డాక్యుమెంట్స్ వున్నాయి. తమరికి నోటీసు ఇచ్చాను. డాక్యుమెంట్సు కూడా ఇచ్చాను. How can he express any judgement for himself Sir?

మిస్టర్ స్పీకర్:- యతిరాజారావుగారు మీరు 3-4 రోజుల క్రిందట ఇచ్చారు. నాకు జ్ఞాపకం లేదు. మా రూల్సు ప్రకారం ఎవరి మీద ప్రివిలేజి మోషన్ వచ్చినా - ఆ విధంగా వచ్చినవి 6-7 వున్నాయి. అవన్నీ వెళ్ళితే ఈ రోజు డిస్పోజ్ చేస్తున్నాము. రెండు రోజులు ఈ సెషన్ యీవినింగ్ కూడా కూర్చుంది. ఉదయం 8.30 గంటలకు వచ్చి రాత్రి 9.30 గంటల వరకు వుండిపోయాను. నేను చూడలేదు. నిన్న అన్ని డిస్పోజ్ చేశాము. ఇక్కడున్న పద్ధతి ప్రకారం ఎవరి మీద ప్రివిలేజి మోషన్ ఇస్తారో, దాని కాపీ వారికి పంపి, కామెంట్స్ అడుగుతారు. ఆ తరువాత హౌస్ పర్మిషన్‌తో ప్రివిలేజ్ కమిటీకి పంపడమా, లేక డ్రాప్ చేయడమా అనేది వుంటుంది. దాని స్టేజి ఏమిటనేది మంగళవారం వస్తుందని నేను మీకు హామీ ఇవ్వగలను. ఎందుకంటే, నేను పంపిన సమయంలో మంత్రిగారు లేరు. అది పర్సనల్ సర్వీసు చేయలేకపోయాము. వారికి పర్సనల్ సర్వీసు అవసరముంది ఇందులో. ఎందుకంటే తరువాత మాకు చేరలేదనే ఇబ్బంది వుండకూడదు. అది చేస్తాను. మంగళవారం నాడు నా ఆర్డర్ చెబుతాను.

శ్రీ ఎన్. యతిరాజారావు:- తమరు ఎప్పుడయినా చెప్పండి. మాకు అభ్యంతరం లేదు. కాని నాకు ఎప్పుడు అవకాశం ఇస్తారు? నేను మూడు సారులు .....

మిస్టర్ స్పీకర్:- మీరొక ప్రివిలేజి మోషన్ ఇచ్చారు. స్ట్రెయిట్‌గా - ఇంకా ప్రివిలేజి కమిటీ కానిస్ట్యూట్ కాలేదు. అంత తొందరేమి వుంది?

శ్రీ ఎన్. యతిరాజారావు:- 76 వేల రూపాయలు denova enquiry is in the court. he has mislead the House. మాకు అన్యాయం జరుగుతున్నది.

మిస్టర్ స్పీకర్:- ఎవరికీ అన్యాయం జరగదు. న్యాయం జరుగుతుంది. You claim to be a Senior Member. No arguments please, and I will give order the moment his reply comes. I will try to give you on Tuesday.

(Interruptions) (Some Hon'ble Members were on their legs)

Mr. Speaker:- I ask all of you to sit down. Every Member has got a right to explain himself on a notice. To-morrow if any notice comes about you, you have to have the same chance.

శ్రీ ఎన్. యతిరాజారావు:- నేను ఆర్డర్ గురించి కాదు అడిగేది. మమ్ముల్ను ఎప్పుడు మెన్షన్ .....

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- No mike to anybody. Please resume your seat. This is not the occasion. You are not justified. Please all of you resume your seats.

శ్రీ ఎం. ఓంకార్:- మమ్ముల్ను చెప్పడానికి ఏ రోజు అవకాశం ఇస్తారు? ప్రొసీజరు గురించి అడగడం లేదు.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- If you want I can give you in writing that I have sent for his comments. After its receipt I will pass orders. Leave it there please.

(Interruptions)

Do, you want me to work for 24 hours?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మొన్న ఓంకార్‌గారు సాయంత్రం చాలా రోజుల క్రిందట పెండింగ్ అయ్యేటప్పుడు వారు ఒకటి మెన్షన్ చేశారు. గతములో కూడా మేము ఎన్నోసారులు దీనిని గురించి మెన్షన్ చేశాము. మీరు దానిని గురించి ఎలాంటి ఆలోచన చేయకుండా - ఒక మంత్రిగారి మీద మిసప్రాప్రియేషన్‌కు సంబంధించి ఎలిగేషన్ వచ్చింది.

ఆయన కోఆపరేటివ్ మినిస్టరుగా వుండడానికి వీలులేదు. ప్రభుత్వమే – I request the Hon'ble Revenue Minister to come with a clear statement about it.

Mr. Speaker:- I will visualise you. I have not deviated any procedure. What is the procedure and convention, I have followed it.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- మమ్ములను ఎలో వేయండి. కోఆపరేటివ్ మినిస్టరుగారే మిసప్రాప్రియేషన్ చేస్తే how can he be a Minister for co-operation? So, it is the bounden duty of the Government to come forward with a clear statement.

Mr. Speaker:- No debate on that please. This will not go on record. You have already mentioned. It has go on record. Please don't repeat it. Please resume your seats. Nothing will go on record till I tell.

Sri Ch. Vidyasagar Rao:- Sir, I am telling you that this is in the interest of the Government.

Mr. Speaker:- Please resume your seat. Nothing to add to it. Don't deviate the subject. And on that subject nothing will go on record. Please resume your seat.

(Sarvasri N. Yethiraja Rao, N. Chandrababu Naidu and others were on their legs trying to invite the attention of the chair for permission)

Mr. Speaker:- If you don't want to run this House, I have no objection. I am asking you, please resume your seats. Nothing will go on record. Mr. Yethiraja Rao, I have already requested you. There is nothing to add. Please resume your seat. Mr. Deputy Leader of Opposition, you please ask your Members to sit down. I mean, ask your colleagues to sit down please. If you insist I will adjourn the House and if you disturb me like this.

(అంతరాయము)

మిస్టర్ స్పీకర్:- దయచేసి మీరంతా కూర్చోండి.

శ్రీ కె. విద్యాధరరావు:- ఓంకార్‌గారు మంత్రిగారి సమక్షంలో ఎలిగేషన్సు పెట్టారు. వారు దానికి సమాధానం చెప్పకుండా వెళ్ళిపోయారు అంటే ....

శ్రీ ఎన్. యతిరాజారావు:- మాకు మెన్షన్ చేయడానికి అవకాశం ఇవ్వండి.

శ్రీ కె. విద్యాధరరావు:- ఫైల్సు గాయబ్ అయిపోతున్నాయి.

(ఇంటరప్షన్సు)

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా,, నా విజ్ఞప్తి ఏమిటంటే తమరే ఏ రూలింగు అయినా ఇవ్వండి. మేము ఇచ్చినటువంటి వాళ్ళలో ఒక సభ్యునికి మెన్షన్ చేయడానికి అవకాశం మీకు ఇష్టము వచ్చినప్పుడు ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:- ట్యూజ్‌డే మెన్షన్ చేయండి. మంగళవారము నాడు మెన్షన్ చేయండి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- సరే మంచిది, అధ్యక్షా.

## రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకువచ్చిన విషయములు:

## (1) తెలుగుగంగలో భాగమైన కండలేరు జలాశయం కోసం సేకరించిన భూములకు నష్టపరిహారం చెల్లింపులో జరిగిన అవకతవకలను గూర్చి, నిధుల దుర్వినియోగాన్ని గూర్చి

డా.ఎం.వి. మైసూరారెడ్డి:- అధ్యక్షా, నెల్లూరు జిల్లాలోని తెలుగుగంగ ప్రాజెక్టు క్రింద ఈ కండలేరు రిజర్వాయరు క్రింద భూములకు నష్టపరిహారం చెల్లింపు విషయంలో మేము 304 ఇచ్చాము అధ్యక్షా ... అందులో ఏమి ఉంది అంటే కేవలం మంత్రిగారి రిప్లయి దానిమ్మ చెట్లకు రేటు ఎక్కువ వేసినట్లు మాత్రమే ఉంది గానీ, మేము మొత్తము మీద భూములకు నష్టపరిహారము మొత్తము చెల్లింపులో కుంభకోణము జరిగిందని చెప్పి మేము నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ నెల్లూరు జిల్లా కండలేరులో ఎవరు అయితే భూములు కోల్పోతున్నారో వారికి నష్టపరిహారము చెల్లించేందుకు రికార్డులను తారు మారు చేసి ఈ ప్రాంతానికి సంబంధించిన వారు కాకపోయినా భూములు కొని ఆ భూములకు ఎక్కువ ఆదాయం సంపాదించేదానికి ఒక ఎత్తుగడగా ఇది ఒక పథకం ప్రకారం ...

(ఇంటరప్షన్సు)

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, తమరు మహాభూబ్ మేన్షన్సు మీద, నోటీసు ఇవ్వమన్నారు, ఇచ్చాము. తమరు ఎడ్మిట్ చేస్తాము అంటున్నారు.

Mr. Speaker:- I have posted it on 23rd because the Government wanted some time to get the files from the Supreme Court. It will be there on 23rd.

 రూలు–304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు: (1) "తెలుగుగంగలో భాగమైన కండలేరు జలాశయం కోసం సేకరించిన భూములకు నష్టపరిహారం చెల్లింపులో జరిగిన అవకతవకలను గూర్చి, నిధుల దుర్వినియోగాన్ని గూర్చి.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:– ఈ కండలేరు జలాశయము కోసము ముంపు కోసము భూములు ఏవైతే తీసుకుంటున్నారో దానికి నష్టపరిహారము చెల్లించే దాంట్లో పెద్ద కుంభకోణము జరిగింది అని ఇచ్చాము అధ్యక్షా, కాని వాస్తవానికి మాకు ఇచ్చిన రిప్లయిలో కేవలం దానిమ్మ చెట్లకి ఎవైతే రేట్లు పెరిగినాయో ఆ రేట్లు పెరిగిన దానిమీద ఏక్షను తీసుకున్నాము అని చెప్పి రిప్లయి ఇచ్చారు. కాని మొత్తం మీద ఈ నష్ట పరిహారము చెల్లింపు విషయంలో కుంభకోణము జరుగుతున్నది అధ్యక్షా. ఈ ప్రాంతానికి చెందిన వ్యక్తులు కొందరు రింగు అయి ఈ జలాశయము ముంపు గ్రామాలలో ఉన్న భూములు కొని ఆ భూములలో దానిమ్మ చెట్లు వేసి దానిమ్మ చెట్లకి ఎక్కువ రేటు వస్తుంది కాబట్టి ప్రభుత్వ ధనాన్ని తీసుకునే దాని కోసం ప్రయత్నం చేసినారు. మరి ఈ నెల్లూరు జిల్లాలో దానిమ్మ చెట్లు పెరుగుతాయి అని చరిత్రలో ఎక్కడా దాఖలాలు లేవు. ఆ ప్రాంతం నుంచి వచ్చినవారు కూడ చెబుతున్నారు. దానిమ్మ చెట్లు ఎప్పుడూ ఈ ప్రాంతంలో పెంచిన దాఖలాలు లేవని. కేవలం మామిడి, నిమ్మ అటువంటి చెట్లు ఉంటాయి అని చెప్పారు. గాని కేవలం నష్టపరిహారము ఎక్కువ సంపాదించుకోవడం కోసం దానిమ్మ చెట్లు వేసినాము అని చెబుతున్నారు. భూములు కూడ ఇంతకు ముందు వేరే వారి భూములను తీసుకొనడం వాటిని రిజిస్ట్రేషన్ చేసుకోవడం, వాటిలో దానిమ్మ చెట్లు నాటడం, దానిని అధికారులకు చూపించి నష్టపరిహారం తీసుకోవడం, తీసుకున్న వెంటనే అక్కడ ఉన్న దానిమ్మ చెట్లను మళ్లీ ప్రక్కన వేరే భూమిలో నాటి ఏదైనా కొన్ని చెట్లు చనిపోతే తంగేడు చెట్లు కూడ నాటుతున్నారని తంగేడు చెట్లు కూడ నాటి, దానిమ్మ చెట్ల రేటు నష్టపరిహారము వేసుకోవడం జరుగుతున్నది. దానిమ్మ చెట్లకి నష్టపరిహారాన్ని పెంచుతూ ఉద్యానవన శాఖ వారు ఇచ్చినారు అని మంత్రిగారు ఒప్పుకున్నారు; వారిమీద ఏక్షను తీసుకున్నాము అని. ఈ కుంభకోణానికి అంతా కారణం కేవలం ఒక జి.ఓ.ని మార్చడమే అధ్యక్షా. తెలుగుదేశం పార్టీకి సంబంధించిన సభ్యులు, వారు ఆశతో ఈ జి.ఓ. పట్ల ఒక నిరసన ప్రకటించి ఆ ప్రభుత్వ హయాములో ఈ జి.ఓ.ను మార్పించి జి.ఓ. 43 ఇష్యూ చేయడం వల్లనే ఈ ప్రభుత్వం ఖజానాకి దాదాపు 10 కోట్ల రూపాయలు నష్టము సంభవించింది. ఈ 43 జి.ఓ.ను తెలుగుదేశం ప్రభుత్వం మార్చింది. వారే ఒత్తిడి తీసుకువచ్చినారు. ఎక్కువ ఆదాయం పొందిన వారు తెలుగుదేశం వర్గాలవారు కాబట్టి దానికి ఎలాంటి చర్య తీసుకోలేదు. ఇప్పుడు ప్రభుత్వాన్ని నేను కోరేది ఏమిటంటే ఆ జి.ఓ.ని కూడ కనీసం మార్చండి. ఈ ప్రభుత్వం ఖజానా లూటీ కాకుండా చూడండి; తెలుగు దొంగలను పట్టుకోండి అని చెప్పి నేను మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:– అధ్యక్షా, ఈ తెలుగుగంగ ప్రాజెక్టు క్రింద ఈ కండలేరు జలాశయములో ప్రభుత్వ డబ్బుని, ప్రభుత్వాన్ని మోసము చేసి సుమారు పదికోట్ల రూపాయల వరకు కుంభకోణము జరగడం చాలా విచారించవతగ్గ విషయం అధ్యక్షా. సుమారు నూరు ఎకరాలు గురించి ఈ దానిమ్మ తోటల క్రిందను నాలుగు కోట్ల 20 లక్షల రూపాయలు కాంపెన్‌సేషన్ ప్రభుత్వం చెల్లించింది; అధ్యక్షా. 4 కోట్ల 20 లక్షల రూపాయలు వంద ఎకరాలకు కాంపెన్‌సేషన్ ఇస్తే ఇంతకు ముందు సుమారు

ఏడు వేల పై చిలుకు ఎకరాలకు కనీసం పది కోట్లు కూడ కాంపెన్‌సేషన్ ఇవ్వలేదు అంటే ఎంత భారీ ఎత్తున కుంభకోణము జరిగిందో మనకు అంచనా డబ్బు మీద తెలుస్తుంది. దీనికి కారణం ఏమిటంటే ప్రత్యేకంగా అక్కడ ఉండే అధికారులు, అక్కడ ఉండే భూమి గల యజమానులతో లాలూచీ పడినందువల్ల ఇంత భారీ ఎత్తున కుంభకోణము జరిగింది అనేది సుస్పష్టంగా తెలుస్తుంది. అసలుకి ఆ ప్రాంతంలో చరిత్ర చెబుతుంది అక్కడ కండలేరు జలాశయములో ఇంతకుముందు ఎప్పుడూ కూడ దానిమ్మ చెట్లు అనేది లేవు. అటువంటి దానికి దానిమ్మ చెట్లు వేస్తే కాంపెన్‌సేసన్ ఏ విధంగా ఇచ్చారో అది ఆశ్చర్యం వేస్తుంది అధ్యక్షా కాబట్టి ఈ మధ్యను కొంతమంది అధికారులు తెలుగుగంగ ప్రాజెక్టు క్రింద ఈ కండలేరు జలాశయము తాలూకు ఎక్విజిషన్ అధికారులు కొంతమంది సస్పెండు అయ్యారు అని చెప్పి పత్రికలలో చూసి తెలుసుకున్నాము మరి దాని వివరాలు అంతా మీ ద్వారా మంత్రిగారిని మేము అడుగుతున్నాము. ఈ విధంగా ప్రభుత్వమే గాని ఇంకా జాప్యము చేసినట్లయితే ఇంకా మిగిలి ఉన్నటువంటి మూడువేల ఎకరాలు దానిమ్మ చెట్లు వేసి ఉన్నారు. అక్కడ ఉండే అధికారులు డ్రాఫ్టు నోటిఫికేషన్ ఇవ్వకుండా కాలయాపన చేసి 1 1/2 సంవత్సరాలు దానిమ్మ చెట్లు పెరగడానికి అవకాశం ఇచ్చి వారికి లీగల్ రైట్సు కల్పించి వారి ద్వారా సుమారు నూరు కోట్లు ప్రభుత్వానికి గండి కొట్టడానికి పథకం సిద్ధం అయింది కాబట్టి మీరు మిగిలి ఉన్నటువంటి ఈ మూడు వేల ఎకరాలకు కూడ వెంటనే డ్రాఫ్టు నోటిఫికేషన్ ఇచ్చి వాళ్లకు కాంపెన్‌సేషన్ మీరు ఇవ్వకపోతే వంద కోట్లు ఈ ప్రభుత్వం నష్టపోతుంది మీరు ఇవ్వను అన్నాసరే వారు కోర్టులకు వెళ్లి లీగల్‌గా కేసులు వేసి ప్రభుత్వం నుంచి నష్టపరిహారము పొందే అవకాశము ఉంది కాబట్టి మీరు వెనువెంటనే చట్ట ప్రకారం డ్రాఫ్టు నోటిఫికేషన్ చేసి వారి కాంపెన్‌సేషన్ వారికి ఇచ్చి మీరు ఇప్పుడు స్వాధీనం చేసుకుంటే గాని తక్కువ డబ్బుతో ప్రభుత్వానికి తేలుతుంది. మీరు ఏ మాత్రము (జాప్యము వేయడానికి అధికారులు సిద్ధముగా ఉన్నారు) జాప్యము చేస్తే, వారికి దానిమ్మ చెట్లు పెరిగినట్లయితే లీగల్‌గా వారికి హక్కులు సంక్రమించబడతాయి కాబట్టి ఆ విధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి కాబట్టి ఇప్పటికే దాని కుంభకోణం అనేది లాండు ఎక్విజిషనులో ఇలా చేసుకుపోతే తెలుగుగంగ 1200 కోట్లకి చేరినా కూడ మీరు ఆశ్చర్య పడనక్కరలేదు. ఇంతవరకు కాలువలు త్రవ్వకం కంటే దానికి ఇచ్చినటువంటి కాంపెన్‌సేషన్ ఎక్కువగా ఉంది. ఈ విధంగా ప్రభుత్వాన్ని మోసము చేస్తున్న అధికారులు మీద క్రిమినల్ చర్యలు తీసుకోవాలి. ఈ రోజున కనీసం నూరు రూపాయలు ఏదైనా సరే పొరబాటు చేస్తే దిగువస్థాయిలో వాళ్లమీద క్రిమినల్ కేసులు వేస్తుంటే, ఇన్ని కోట్ల రూపాయలు దుబారా జరుగుతుంటే అధికారుల మీద సస్పెన్షన్ ఒక చర్యగా మీరు పరిగణించడానికి వీలు లేదు వెంటనే దీనిమీద ఒక జుడిషియల్ ఎంక్వయిరీ వేయండి. ఇది చిన్న విషయం కాదు. ఉత్తరోత్తరా రేపు ఏ ప్రాజెక్టులో అయినా సరే లాండు ఎక్విజిషన్ జరిగితే ఇటువంటి పరిణామాలు జరగకుండా ఈ రాష్ట్రంలో ఉండాలి అంటే ఒక జుడిషియల్ ఎంక్వయిరీనివేసి న్యాయాన్యాయాలు పరిశీలించి, ఇది ప్రభుత్వానికి మేము సహకరించే ఉద్దేశముతో ప్రభుత్వ ఖజానా నష్టపోకుండా చూసే ఉద్దేశంతో మీ ద్వారా నేను మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను కాబట్టి దీనిపైన ఒక జుడిషియల్ ఎంక్వయిరీని వేసి దీనిమీద ఎంక్వయిరీ వేసి

 రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు: (1) తెలుగుగంగలో భాగమైన కండలేరు జలాశయం కోసం సేకరించిన భూములకు నష్టపరిహారం చెల్లింపులో జరిగిన అవకతవకలను గూర్చి, నిధుల దుర్వినియోగాన్ని గూర్చి.

ఎవరైతే తప్పు చేశారో వారిని క్రిమినల్, సివిల్ కఠినాతి కఠినమైన విధంగా శిక్షించాలని మీ ద్వారా నేను గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి, (శ్రీకాళహస్తి) :- అధ్యక్షా, కండలేరు కుంభకోణంలో వందల కోట్ల రూపాయలు అంతకుమించి ప్రభుత్వ సొమ్మును స్వాహాచేసే ప్రయత్నం జరిగింది. ఈ కుంభకోణం భోఫోర్స్ మరియు హెచ్.డి.డబ్ల్యు డీల్సు కంటే కూడా ఎక్కువగా జరిగి వాటికి ఏ మాత్రమూ కూడా తీసిపోకుండా ఉందని చెబుతున్నాను. గ్రావిటీ ఆఫ్ స్కాండల్ ఆ విధంగా ఉందని చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- సభ్యులకు ప్రశాంతవాతావరణంలో హౌస్‌ను ఉంచి వారికి అవకాశం మాట్లాడడానికి యిచ్చాను. దానిని పాడుచేయవద్దని కోరుతున్నాను.

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి:- ఎందుకంటే యీ కుంభకోణంలో యిద్దరు పలుకు బడిగల మంత్రులు గల నెల్లూరు జిల్లాలో జరిగింది. ఈ కుంభకోణం విషయం తెలిసిన వెంటనే తెలుగుదేశం లెజిస్లేచర్ పార్టీ తరఫునుంచి ముగ్గురు శాసనసభ్యులము నేను, మాధవరెడ్డిగారు, ముద్దుకృష్ణమనాయుడుగారు 22వ తేదీన వెళ్ళాము. తరువాత ఫిబ్రవరి 24వ తేదీన మంత్రిగారు వెళ్ళారు. కమీషనర్ లాండ్ రెవెన్యు మార్చి 3, 4 తేదీలలో వెళ్ళినారు. కమీషనర్ లాండ్ రెవెన్యూ వారు పంపించిన రిపోర్టును ప్రెస్‌కు గాని సభకు గాని యీ రోజు వరకూ యివ్వలేదు. అల్లాగ యివ్వకుండా ఉండడంవల్ల యిది కేవలం రాజకీయమైన పలుకుబడిగలవారు ఉన్నారు. ఇందులో ఉన్నవారు తెలుగుదేశం వారు ఉన్నారు అని, కాంగ్రెసువారు ఉన్నారని మంత్రిగారు స్టేటుమెంటు చేసారు. ఆ విధంగా యీ యిష్యూను కేవలం స్మెడ్ ట్రాక్‌పేసి పొలిటికలైజ్ చేసి కన్‌ఫ్యూజన్‌లో పెట్టి సిండికేట్ నాయకులు ప్రభుత్వ నాయకులు ప్రభుత్వమును సమర్థించే విధంగా ఆ ఉద్దేశ్యంతో చేసినదిగా ఉంది. ఈ రిజర్వాయరు క్రింద మునిగే ఎకరాలు మొత్తం 19. దానిలో 14,365 ఎకరాలు పట్టా భూములు. అందులో 9,956 ఎకరాలు ప్రభుత్వమునకు సంబంధించిన భూమి ఉందని మనవిచేస్తున్నాను. దీనిలో దాదాపు 33 కోట్ల రూపాయలు 100 పర్సెంట్ ఎక్విజిషన్ ఆఫ్ లాండు చేయడం వల్ల యివ్వవలసి వచ్చింది. కాని అందులో 20 శాతం 21 కోట్ల రూపాయలు మాత్రమే డబ్బు చెల్లించడం జరిగింది. ఈ 20 పర్సెంట్ కూడా వారి కాంపెన్‌సేషన్ పే చేయనందువల్ల రెండు సంవత్సరాలు కాలపరిమితి ఆటోమేటిక్‌గా తీరి రద్దు అయింది. ఇది ఆసరాగా తీసుకొని కొంతమంది సిండికేట్‌గా ఫారమ్ అయి యీ ప్రాంతంలో ఎప్పుడూ లేని విధంగా దానిమ్మ తోటలను ఎక్కువ కాంపెన్‌సేషన్ వస్తుందని యీ గజెట్ వెరైటీని తీసుకొని వాటడం యీ 10-1 వంగడాలుగా రికార్డులలో సృష్టించుకొని ఎక్కువ కాంపెన్‌సేషన్ తీసుకోవడానికి సిండికేట్‌లోని వారు ప్రయత్నించడం జరిగింది. ఇప్పుడు దీని విషయంలో జి.ఓ. యిచ్చారని మైసూరారెడ్డిగారు అన్నారు. కాని జి.ఓ. యివ్వలేదు. అది నిమ్మ సాగు కొరకు యిచ్చిన జి.ఓ. మాత్రమే. ఇప్పుడు యీ కుంభకోణంలో ఉన్నవారు యీ క్రింది వారు పెనుమర్తి గ్రామం 12 రేప్‌లో

బుల్లి పాండురంగం, బుల్లి రామమూర్తి వారి కుటుంబ సభ్యులు సిండికేట్‌గా ఏర్పడి సుమారు 60 లక్షల రూపాయలు సొమ్ము ప్రభుత్వం నుంచి స్వాహా చేసారు. ఇందులో 100 మంది ఉన్నారని అన్నారు కాని ముఖ్యంగా వారు 4 సిండికేట్లుగా తయారు అయినారు. ఓబెన్‌పల్లిలో వెస్ట్‌గోదావరి డిస్ట్రిక్టు కాంగ్రెసు ప్రెసిడెంటు సోదరుడు వెంకట సుబ్బరాజు, ఓబుల్‌ధర్మరాజు, రవి చంద్రమ్మ, సుబ్బరాజు మరియు ఏ.సి.టి. ఇన్‌స్పెక్టర్ వీరు యీ సిండికేట్‌గా తయారు అయి 220 లక్షల రూపాయలు స్వాహా చేశారు. తరువాత పెనుమర్తిలో 17 వ రీచ్‌లో డి. నారాయణరావు అనే అతను 5 లక్షల రూపాయలు, ఓబురాయపల్లిలో 10 రీచ్‌లో కంచల వెంకటరావు.

మిస్టర్ స్పీకర్:- సభ్యులు యిస్యూ మీద క్లుప్తంగా చెబితే బాగుంటుంది.

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి:- మేము ఆ ప్రాంతానికి పోయి చూచినాము కాబట్టి యీ కుంభకోణం గురించి వివరించి చెప్పవలసివస్తున్నది. ఇప్పుడు యీ కుంభకోణం చేసినది అంతా కూడా వారే. దీనిలో పేర్లు ఉన్నాయి. ఇక్కడ స్థానిక శాసన సభ్యులు ...

మిస్టర్ స్పీకర్:- శాసనసభ్యుల పేర్లు ఎవరిదైనా మెన్షన్ చేసినప్పుడు ముందుగా నా పర్మిషన్ తీసుకొని మాట్లాడాలి. నాకు మొదలు నోటీసు యివ్వాలి.

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి:- ఇందులో కాంగ్రెసు శాసనసభ్యులే ఉన్నారు. నువ్వుల చంద్రమౌళి, నువ్వల పద్మావతమ్మ నువ్వుల ప్రసాద్ పేరుతో రీచ్ 5 లో సర్వే 29 (1) 30లో .....

మిస్టర్ స్పీకర్:- డిటైల్స్ మంత్రిగారు రిప్లయిలో చెబుతారు కాబట్టి సభ్యులు కంక్లూడ్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి:- మంత్రిగారు చదివే కాపీ నావద్దఉంది. అందులో యి వివరాలు ఏమీ లేవు. కా బట్టి చెబుతున్నాను. అధ్యక్షా, యిక్కడ 6,000 ఎకారాలు ఉండగా ఫరదర్‌గా ఎక్విజిషన్ చేయవలసిన అవసరం ఉంది. దానిలో దానిమ్మ చెట్లు పూత లేదు. చెట్లు లేవు. నిజంగా దానిమ్మ పంట వేసినట్లు చూపించి 180, 200 కోట్ల రూపాయలు తీసుకుంటున్నారు. దానివల్ల కండలేరు దేవుడెరుగు తెలుగుగంగ ప్రాజెక్టుకు కూడా గండిపడుతుంది. ఈ కుంభకోణం వెనుక చాలా పలుకుబడిగల వ్యక్తులు ఉన్నారు. మంత్రిగారు ఆ వివరాలు సభముందు పెడుతామన్నారు. కానీ రేపే ఆ వివరాలతో ఎవరు దీని వెనుక ఉన్నారో వారు ఇంతకుముందు ఎంత డబ్బు తీసుకున్నారు అనేది చూసివారినుంచి ఆ డబ్బును రికవరీ చేయడానికి మార్గం ఏమిటో చూడాలి. అక్కడ యిందులో ఇమిడి ఉన్న ఆఫీసరును సస్పెండుచేయాలి. దీనిమీద హౌస్ కమిటీ లేక జుడీషియల్ ఎంక్వయిరీవేయాలి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, యి కుంభకోణం విషయంలో వివరించేముందు యి సెక్రటేరియట్ వారు చేసిన అవకతవకలు కూడా నేను సభ దృష్టికి తీసుకురావాలి. మా

పార్టీ తరఫున మేము అందరికంటే ముందుగా యి కండలేరు రిజర్వాయరు క్రింద జరుగుతున్న భూముల కుంభకోణం విషయంలో నోటీసు యిచ్చాము. అయినా మాపేర్లు యిక్కడ యాడ్ చేయలేదు.

మిష్టర్ స్పీకర్:– మీకంటే ముందుగానే యి విషయంలో మైసూరారెడ్డిగారు నోటీసు యిచ్చారు. ఈ విషయాలన్నీ తెలుసుకునేందుకు మీరు నా ఛాంబర్‌లోనికి రావమ్మను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:–ఇప్పుడు మిస్ అప్రాప్రియేషన్ జరిగింది. ఇక్కడ కావలసినంత ప్రభుత్వ ధనాన్ని అపహరించారు. ఈ విధంగా తెలుగుదేశం పార్టీవారు చేశారని కాంగ్రెసు పార్టీవారు, కాంగ్రెసు పార్టీవారు చేశారని తెలుగుదేశం పార్టీవారు ఆరోపణలు చేసుకుంటున్నారు. ఏమైనా ప్రభుత్వ ధనం పోతున్నది. దీనిని ఎవరు అపహరిస్తున్నారు? ఎంతమొత్తం కాజేయబడింది అనేది తెలియాలి. దానికి ఎవరు భాధ్యులు అనధికారులు, అధికారుల పేర్లు వెంటనే మంత్రిగారు సభముందు పెట్టాలి. మంత్రిగారు ఏదో ప్రకటనచేసి ఊరుకుంటే సరిపోదు, దీనిమీద జుడిషియల్ ఎంక్వయిరీ చేయాలి. అంతేకాకుండా ఇపుడు తక్షణం తోటలు ఎవరు అయితే వేసుకుంటున్నారో వారు ఇకముందు వేసుకోకుండా ఆపాలి. ఆ తోటలు వేయకూడదని నోటిఫికేషన్ ప్రభుత్వం వారు ఫలానా భూముల వివరాలు ప్రకటించాలి. ఇప్పటికే యి ప్రాజెక్టుకు ధనం చాలా అపహరించబడింది. ఇకముందు నష్టం రాకుండా చూడాలి. దీనిమీద జుడిషియల్ ఎంక్వయిరీగాని, హౌవుస్ కమిటీని గాని మంత్రిగారు ప్రకటించాలి. ఎందుకంటే యి కుంభకోణం కోట్ల రూపాయలతో జరిగింది కాబట్టి దీనిని వెలికితీయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– అధ్యక్షా, యి కండలేరు రిజర్వాయరుకు సంబంధించిన భూములలో ఫల వృక్షములు లేకున్నా ప్రభుత్వ ఉద్యోగస్థులతో కుమ్మక్కయి వారిని యిక్కడ భూస్వాములు కంట్రోలులోనికి తీసుకొని తీవ్రంగా డబ్బులు కాజేయడం జరిగింది. ఈ కుంభకోణంలో తెలుగుదేశం పార్టీవారు ఉన్నారు. కాంగ్రెసు పార్టీవారు ఉన్నారు. కానీ వారి పేర్లు ఏమిటో బయటకు లాగాలి. ఈ ప్రాజెక్టు ధనం అపహరించిన వారిని బయటకు లాగి, యి దానిమ్మ ఫల వృక్షముల పేరుతో ఎవరు డబ్బులు తీసుకుంటున్నారో వారిని బయటకు తీసుకురావాలి. వాళ్ళు ఏవిధంగా ప్రజా ధనాన్ని అపహరించారో చూడవలసిన అవసరం ఉంది, అందువల్ల మంత్రిగారు ఈ విషయం ఆలోచించాలి. మీపై బ్లేమ్ కాని, తెలుగుదేశం పార్టీపై బ్లేమ్‌కాని రాకుండా వుండాలంటే హౌస్ కమిటీని వేసినట్లయితే దీనినిగురించి విచారణ చేసి ప్రభుత్వానికి రిపోర్టు ఇచ్చే అవకాశం ఉంటుంది, ప్రభుత్వం చర్యలు తీసుకొనే అవకాశం ఉంటుంది. ఒకవేళ మీరు అధికారితో విచారణ చేయించినట్లయితే పక్షపాతంలో విచారణ చేయించారు, మీ పార్టీ వారిని మినహాయించి [illegible] వేరేవారిపై నిందమోపారనే పేరు రాకుండా వుండాలంటే హౌస్ కమిటీని

ఏర్పాటు చేసినట్లయితే మేమంతా ఉండి విచారణచేసి రిపోర్టు తయారుచేస్తాం, ఎవరెవరు ఇందులో ఇన్‌వాల్వ్ అయి వున్నారో మొత్తం బయటకు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తాం. దానిపై మీరు చర్య తీసుకొనే అవకాశం ఉంటుంది. ఇది కోట్ల రూపాయల కుంభకోణం. ఈ ప్రభుత్వం ఏర్పడినాకే కాదు, పూర్వంనుంచి ఇది జరుగుతున్నది కాబట్టి మీరు పక్షపాతం లేకుండా చిత్తశుద్ధితో విచారణ చేయించాలంటే హౌస్ కమిటీ ఏర్పాటుకు అంగీకరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జె. కోదండరామిరెడ్డి (నెల్లూరు):- అధ్యక్షా, తెలుగుగంగలో భాగమైన కండలేరు ప్రాజెక్టుకు సంబంధించి ప్రధానంగా 1986 నుంచి ఈ నోటిఫికేషన్ రావడం, ఆ గ్రామాలలోని రైతులు ముఖ్యంగా అక్కడ నిమ్మచెట్ల పెంపకం ఎక్కువగా చేయడం జరుగుతోంది. నిమ్మచెట్ల సాగుకు అనాటి తెలుగుదేశం ప్రభుత్వం సరైన కంపెన్సేషన్ ఇవ్వాలని రైతులంతా ఎన్నో పర్యాయాలు ప్రభుత్వానికి విన్నవించుకోవడం, దరిమిలా 43 నెంబర్ జి.ఓ. ప్రకారం ఒక నిమ్మ చెట్టుకు 80 రూపాయలు చొప్పున కంపెన్సేషన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకొన్నది. దానిని ఆసరాగా చేసుకొని కొంతమంది పెద్ద మనుషులు - వారు కాంగ్రెస్‌వారు లేదా తెలుగుదేశం వారు అనేది కాదు ఇక్కడ ప్రశ్న. తెలుగుదేశం హయాములో స్టార్ట్ అయింది ఈ కుంభకోణం అంతా, ఇది రెండు సంవత్సరాల ముందే స్టార్ట్ అయింది కాని ఇప్పటివరకు బయటకు రాలేదు. నిమ్మచెట్లు ఎకరాకు 70, 80 చెట్లు వస్తాయి, అయితే ఎకరాలో 400 దానిమ్మ చెట్లు ఉన్నట్లు రికార్డు చేయించి ఎకరాకు 3 1/2 లక్షల నుంచి 4 లక్షల రూపాయలదాకా కాంపెన్సేషన్ పొందే దురుద్దేశంతో ఇది చేయడం జరిగింది. వాస్తవంగా నెల్లూరు జిల్లాలో దానిమ్మ చెట్ల సాగులేదు. ఈ కుంభకోణంకోసమే దానిమ్మ చెట్లు వచ్చాయి. దానిమ్మ చెట్లకు ఇచ్చిన ప్రతి రూపాయి కూడా దుర్వినియోగం అయింది; ప్రజల సొమ్మును దోచుకొన్నారని కూడా మనవిచేస్తున్నాను. ఇప్పటికే సుమారుగా 10 కోట్ల రూపాయల మేరకు దుర్వినియోగం జరిగింది. ఈ పేమెంట్స్ ఇవ్వడం కూడా నవంబరులో ఎన్నికలు జరిగి ఈ ప్రభుత్వం వచ్చాక అంటే నవంబరు నెలనుంచి ప్రారంభమైంది. కాని చర్య తీసుకోవడంలో ఎందుకు ఇంత జాప్యం జరుగుతున్నది? ఇప్పుడు విచారణ జరపాలంటున్నారు, కాని అసలు విచారణ అవసరం లేదు, క్లియర్‌కట్‌గా తెలుస్తోంది దానిమ్మ చెట్లకు ఇచ్చిన ప్రతి రూపాయి దుర్వినియోగం అయిందని. దానికి విచారణ ఎందుకో అర్థం కాదు. ఇది ఇట్లా ఉంటే 20 వేల రూపాయలు ఖర్చుపెట్టి నీళ్ళులేని బావులు త్రవ్వి లక్షా 50 వేలు క్లెయిమ్ చేయడం - అదొక కుంభకోణం. అట్లాగే ఈ నోటిఫికేషన్ అయిన తరువాత అక్కడక్కడా మామూలు పాకలు వేయడం, ఒక్కొక్క దానికి వెయ్యిరూపాయలు ఖర్చుపెట్టి మామూలు పాకలు వేసి వాటికి 25 వేల రూపాయల చొప్పున కంపెన్సేషన్ క్లెయిమ్ చేయడం - ఈ రకంగా మూడు రకాలుగా దుర్వినియోగం జరుగుతున్నదని మనవిచేస్తున్నాను. ఇది కండలేరు ప్రాజెక్టు ఒక్కదానితో పోయేది కాదు. కడప జిల్లాలో సోమశిల ప్రాజెక్టు క్రింద 25 కోట్ల రూపాయలదాకా కంపెన్సేషన్ ఇవ్వవలసి ఉంది. అక్కడ కూడా ఈ లెక్క ప్రకారం డబ్బు చెల్లించినట్లయితే సమరసింహారెడ్డిగారు వెయ్యి కోట్ల రూపాయలు ఇవ్వ

ఇవ్వవలసి వస్తుంది. పరిస్థితి ఇలా ఉంటే ఇక ఈ ప్రాజెక్టులు కట్టేది ఎట్లా? భూములను ఎలా స్వాధీనం చేసుకొంటారు, ప్రభుత్వం ప్రాజెక్టులను ఎలా కడుతుందో ఒకసారి ఆలోచించండి. ప్రభుత్వం ఏ మాత్రం భూములను స్వాధీనం చేసుకొనే పరిస్థితి ఉండదు. ఇలా జరిగితే ఈనాడు ఏదో 10 కోట్లతో, 100 కోట్లతో పోయేది కాదు, కొన్ని వేల కోట్ల రూపాయల దుర్వినియోగం జరిగే అవకాశం ఉంది. అందువల్ల ప్రభుత్వం చర్య తీసుకొని దుర్వినియోగమైన డబ్బును రాబట్టుకోవాలని కోరుతూన్నాను.

శ్రీ బి. సుందరరామిరెడ్డి (ఆత్మకూరు):– అధ్యక్షా, ఈ కంపెన్సేషన్ పే చేయడం అనేది – దిస్ ఈజ్ నాట్ గోయింగ్ టు బి కన్ఫైన్డ్ ఓన్లీ టు కండలేరు. భూములకు కంపెన్సేషన్ పే చేసిన విషయం మన రాష్ట్రంలోనే కాకుండా దేశమంతటా ఇలాంటి ప్రమాదకర పరిస్థితి దారి చూపించేదిగా ఉంది. నేను వివరాల్లోకి పోకుండా ముఖ్యమైన పాయింట్స్‌కు మాత్రం మంత్రిగారి ద్వారా క్లారిఫికేషన్ అడుగుతున్నాను. మొదటిది ఈ ప్రాజెక్టు క్రింద 10 గ్రామాలలో పూర్తిగానూ, 14 గ్రామాలలో పార్షియల్‌గానూ సుమారు 20 వేల ఎకరాలదాకా భూములు ముంపుకు గురి [illegible]న్నాయని, వాటికి నష్టపరిహారం ఇచ్చే నోటిఫికేషన్ 1984లో జారీ చేయడం జరిగింది. 1984 నుంచి 1989 నవంబరు వరకు ఎన్నికలు జరిగినంతవరకు ఎంత కంపెన్సేషన్ పే చేశారు? ఎన్నికల సమయంలో అంటే 1989 నవంబరు, డిసెంబరు – ఈ రెండు మాసాలలో ఎంత కంపెన్సేషన్ పే చేశారని అడుగుతున్నాను. ఇక రెండవ విషయం ఏమిటంటే ల్యాండ్ రెవెన్యూ కమిషనర్‌గారు అక్కడికి వచ్చి ఫిబ్రవరి మాసంలో ముంపుకు గురైన గ్రామాలను సందర్శించి అక్కడి దానిమ్మ తోటలను, బావులను లేక గుడిసెలను అన్నింటినీ పరిశీలించి ఒక నివేదికను ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది. ఆ నివేదికలో కుంభకోణానికి పాల్పడిన వారి పేర్లు పొందుపరిచి నట్లు తెలుస్తున్నది. నవంబరు, డిసెంబరు మాసాలలో ఈ కుంభకోణానికి పాల్పడిన వారి పేర్లు, వారి బంధువుల పేర్లు, వివరాలు, వారు ఉద్యోగాలు చేస్తున్నారా లేదా, వారు ఈ ప్రాంతంవారా, వారు ఇతర ప్రాంతాలవారా అన్న విషయాలను కూడా తెలియజేయాలి. దానిమ్మ తోటలు పెంచినవారు ఆ ప్రాంతానికి చెందినవారు కాదు. వారు ఆ ప్రాంతానికి ఎప్పుడు వచ్చారు, ఎప్పుడు పొలాలు కొన్నారు, ఎవరెవరి పేర్లతో రిజిస్ట్రేషన్లు చేయించు కొన్నారు – ఆ వివరాలు కూడా తెలియజేయాలని కోరుతున్నాను. ఇక గౌరవ సభ్యులు కోదండ రామిరెడ్డిగారు చెప్పినట్లు కొన్ని చోట్ల 20, 30 వేల రూపాయలు ఖర్చుపెట్టి బావులు త్రవ్వి వాటికి లక్ష, లక్షన్నర రూపాయల చొప్పున కంపెన్సేషన్ క్లెయిమ్ చేయడం జరిగింది. అది అదనుగా తీసుకొని ఇప్పుడు కూడా కొన్ని ప్రాంతాలలో కొత్తగా బావుల త్రవ్వకం ప్రారంభించడం జరుగుతోంది. అలాగే చిన్న చిన్న గుడిసెలు వేసుకొని వాటికి 40 వేలు, 50 వేల రూపాయల చొప్పున కంపెన్సేషన్ క్లెయిమ్ చేస్తున్నారు. ఇంకొక విషయం ఏమిటంటే 1984 నుంచి 1989 వరకు కంపెన్సేషన్ పే చేసినా అక్కడ వున్న పొలాలనుగాని, తోటలను గాని ప్రభుత్వం ఇంతవరకూ స్వాధీనంచేసుకోలేదు. అవి రైతుల స్వాధీనంలోనే ఉన్నాయి. అలాకాకుండా వాటిని ప్రభుత్వం స్వాధీనంచేసుకొని వేలం వేసినట్లయితే ప్రభుతానికి కోట్లాది రూపాయల ఆదాయం రావడానికి అవకాశం ఉంటుంది.

అలా చేయకుండా వుండడానికి బాధ్యులు ఎవరో కూడా మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను. ఇందులో ఆ పార్టీవారు ఉన్నారా, ఈ పార్టీ వారు ఉన్నారా, ఎవరు వున్నారన్నది అనవసరం. కొందరు భూస్వాములు, వ్యాపారస్థులు, ఉద్యోగస్థులు-అంతా కుమ్మక్కయి ఈ కార్యక్రమాన్ని చేయడం జరిగింది. దీనివల్ల ప్రభుత్వానికి కోట్లాది రూపాయల నష్టం జరుగుతున్నది, భవిష్యత్తులో కొన్ని వందలకోట్ల రూపాయల నష్టం జరిగే అవకాశం ఉంది. అంతేకాక దేశమంతటా ఇలాంటి పరిస్థితి ఏర్పడడానికి దారి చూపించిన వారు అవుతారు. దీన్ని అరికట్టవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ఇంకా 11 మూడు వేల ఎకరాలలో దానిమ్మ చెట్లు వేస్తున్నారు. బావులు తవ్వారు – దీనికి ఏ విధంగా ఉ నష్టపరిహారం చెల్లించబోతున్నారో తెలియచేయాలని కోరుతున్నాను. ఇంకొక విషయం కూడా నేను చెప్పదలచుకొన్నాను. ఇప్పటివరకు నష్టపరిహారం తీసుకున్నవారు అంతా కూడా పెద్ద పెద్ద ఘరానా భూస్వాములు, పెద్ద పెద్ద వ్యాపారస్థులు, ఉద్యోగస్తులు ఉన్నారు. అక్కడ చెట్లు వేసుకున్నవారంతా చిన్న చిన్న సన్నకారు రైతులు ఉన్నారు. ప్రభుత్వం బి. ఫామ్ పట్టాలు ఇచ్చినవారు ఉన్నారు. వారు అంతా కూడా ఆశపడ్డారు. పెద్దపెద్దవారు కోట్లాదిరూపాయలు కాంపెన్‌సేషన్ ద్వారా తీసుకున్నారు. అక్కడ లోకల్‌గా ఉన్న చిన్నచిన్న రైతులు అంతా ఏదో అప్పులు చేసి సర్వస్వం పెట్టి నిమ్మచెట్లు వేసుకుని చాలా డబ్బు ఖర్చు చేశారు. వారికి న్యాయం చేయాలని మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఈ విషయాలన్ని కూడా విపులంగా తెలియచేయాలని కోరుతున్నాను. ఈ విషయంలో ఒక హౌసు కమిటీని ఏర్పాటు చేసి ప్రజలకు తెలియచేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. వెంకటరత్నం నాయుడు (రాపూరు):- వీరందరు కూడా ఈ కుంభకోణం గురించి చాలా ఆదుర్దా పడుతూ యీ నోటీసు ఇవ్వడం జరిగింది. దీనిలో ఇటీవల వచ్చింది. అక్కడ ఉన్న రైతాంగానికి, సన్నకారు రైతాంగానికి యీ పరిహారం ఇచ్చే దానిలో అన్యాయం జరిగింది. మేము అప్పటి ప్రభుత్వంతో పోరాడి అప్పటి ముఖ్యమంత్రిగారు, రామారావుగారి దగ్గరకి పదేపదే వెళ్ళి చంద్రబాబునాయుడుగారి పలుకుబడిని కూడా కొంతవరకు వినియోగించుకుని ఆ రోజుల్లో 180 జీవోను తీసుకొచ్చాము. ఎస్సెన్స్ పొలాలకు కూడా కాంపెన్‌సేషన్ పే చేయాలి. వీరికి కూడా, పేదవాడికి కూడా ఇవ్వాలి; రక్తాన్ని, చెమటోడ్చిన పొలానికి ఒక అడవిని చూపిస్తూ ఉండడం న్యాయం కాదని, ఆ పద్ధతిలో 180 జీవో, 1984 ఫిబ్రవరిలో ఇష్యూ చేశారు. ఇప్పుడు ఏ విధంగా .....

మిస్టర్ స్పీకర్:- సమస్య చెప్పండి ....

శ్రీ ఎన్. వెంకటరత్నం నాయుడు:- ఆ విధంగా ఇచ్చిన తరువాత, ఎక్కడ నుంచి ఎక్కడికి వచ్చింది వ్యవహారం అంటే – నేను అంత దూరం వెళ్ళడం లేదు. 180 జీవోను మళ్ళీ మాడిఫై చేస్తూ .....

మిస్టర్ స్పీకర్:- మీరు ఇచ్చిన నోటీసు కుంభకోణానికి సంబంధించింది. జీవోలు, రూల్సు చెప్పే వీలులేదు .....

 రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు: (1) తెలుగుగంగలో భాగమైన కండలేరు జలాశయం కోసం సేకరించిన భూములకు నష్టపరిహారం చెల్లింపులో జరిగిన అవకతవకలను గూర్చి, నిధుల దుర్వినియోగాన్ని గూర్చి.

శ్రీ ఎన్. వెంకటరత్నం నాయుడు:- ఆ కుంభకోణం ఎట్లా తయారు అయింతో ఏమైందో కూడా మాకు తెలియది పరిస్థితి వచ్చింది. అసలు మొదట ఉన్న పండ్ల తోటలకు సంబంధించి దానిమ్మ అనేది ఎక్కడా మన రాష్ట్రంలో లేనే లేదు. మేము, నిమ్మచెట్లకు కాంపెన్‌సేషన్ ఇప్పించాము. దానికోసం ఒకటిన్నర సంవత్సరం పోరాడి 80 రూపాయలు చేయించగలిగాము. అది ఆ ప్రభుత్వమే చేసింది. మరి అవి నిమ్మచెట్లు - కాంపెన్‌సేషన్ ఇవ్వడం అప్పటికి, ఇప్పటికి జరుగుతున్నది. ఇది ఇప్పుడు ఎట్లా తయారుచేశారో, ఎట్లా వచ్చిందో గాని దానికి సంబంధం లేకపోయినా, మా సోదరులు అంతా, శాసనసభ్యులు పర్యటిస్తున్నప్పుడు కూడా వారికి ఏ వాస్తవం తెలిసినా దాన్ని మభ్యపెట్టి, మాకు అందులో భాగస్వామ్యం ఉన్నది అన్నట్లు చెప్పారు. 1989 జనవరి తరువాత గాని, మాకు గాని, మా కుటుంబ సభ్యులకు ఒక్క పైసా డబ్బులు దానిమ్మ పేరుతో, నిమ్మపేరుతో ఇచ్చిన పరిస్థితి లేదు. 1989 జనవరిలో ఇచ్చారు. మాకు ఇచ్చిన కాంపెన్‌సేషన్‌కు సంబంధించి అభాండాలు వేయడం అనుచితం. అటువంటిది ఏదైనా ఉంటే, రుజువుచేస్తే శాసనసభ్యత్వానికే కాదు, పబ్లిక్ జీవితాన్ని కూడా వదిలి బయటకు పోతాను. అటువంటిది నిరూపించకపోతే - రమ్మనండి, నేను ఛాలెంజి చేస్తున్నాను ....

శ్రీ సి.హెచ్. వెంకట శేషారెడ్డి (సర్వేపల్లి):- ఈ కుంభకోణానికి సంబంధించి అనేక మంది బడా భూస్వాములు ముఖ్యంగా ఆ ప్రాంతంలో ఉద్యోగం చేస్తున్న ఉద్యోగులు అందరు కలిసి మొత్తం 1989 నవంబరు 5 నుంచి 1990 జనవరి 5న అంటే, మూడు నెలల్లో 11 కోట్ల రూపాయల ధనాన్ని దుర్వినియోగం - కుంభకోణం చేయడం జరిగింది. మిత్రుడు, శ్రీ వెంకటరత్నం నాయుడుగారు చెప్పినట్లుగా ఆ ప్రాంతం ప్రజలు సర్వస్వం కోల్పోయారు. 'అయ్యా, రామచంద్రా' యని భూమి లేక అల్లాడుతుంటే, నెల్లూరు టౌన్ నుంచి, ఇతర జిల్లాల నుంచి మహా వ్యాపారంగా బయలుదేరి అక్కడ దానిమ్మ చెట్లు వేసి ఒక సంవత్సరం చెట్లు, రెండు, మూడు సంవత్సరాల చెట్లుగా చిత్రించి, వేసిన చెట్లనే తీసి ఇంకో ప్రదేశంలో వేసి, వేసిన గుడిసెను మార్చి మరల వేయడం, అనవసరమైన బావులు త్రవ్వించి, కోట్లాధి రూపాయల ధనాన్ని దుర్వినియోగపరచడం జరిగింది. దీన్ని ఆదర్శంగా తీసుకుని, ప్రభుత్వం ఇది ఒక మేలుకొలుపుగా తీసుకుని, లాండు ఎక్విజిషన్ విషయంలో ఎప్పుడు అయినా, ఏ ప్రాజెక్టుకు అయినా సేకరించినప్పుడు తక్షణమే డ్రాఫ్టు నోటిఫికేషన్ తయారు చేసి లాండు ఎక్విజిషన్ మొట్టమొదట చేయనిదే ఏ ప్రభుత్వం కూడా మనజాలదని, భవిష్యత్తులో ఏ ప్రాజెక్టు రాదని మనవిచేస్తున్నాను. ఆఖరుకు - ఇది తెలుగుగంగ కుంభకోణం ఆ పార్టీ అధ్యక్షులు యల్లసరి శ్రీనివాసులు రెడ్డి, తెలుగుదేశం పార్టీ కోశాధికారి రవీంద్రబాబు కూడా ఇందులో వందలాది ఎకరాలు తీసుకున్నారు.

**Mr. Speaker:-** Stop your speech. It will not go on record. If you don't stop it is difficult for me to run the House.

విషయములు: (1) తెలుగుగంగలో భాగమైన కండలేరు జలాశయం కోసం సేకరించిన భూములకు నష్టపరిహారం చెల్లింపులో జరిగిన అవకతవకలను గూర్చి, నిధుల దుర్వినియోగాన్ని గూర్చి.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య (సిరిసిల్ల):– అధ్యక్షా, నేను కరీంనగర్ నుంచి ఎన్నిక అయినప్పటికీ కూడా మాది నెల్లూరు జిల్లా. ఆ నెల్లూరు జిల్లాలో యీ రోజు తెలుగుగంగ ఎక్కడ ప్రవహిస్తున్నదో, ఆ తెలుగుగంగలో మాది, మా కుటుంబానికి సంబంధించి 11 ఎకరాల 40 సెంట్లు పోగొట్టుకున్నాము. అయితే, అధ్యక్షా, ఇక్కడ మీకు చెప్ప వలసిన విషయం ఏమిటంటే, చాలా విచిత్రమైన విషయం. వెంకటగిరి మండలం రాపూరు తాలూకాతో పోల్చుకుంటే, వెంకటగిరి చాలా సారవంతమైంది. రాపూరు చాలా వెనుకబడిన ప్రాంతం. అయితే మాకు సంబంధించినంతవరకు మా బ్రదర్ అక్కడ ఆఫీసర్‌గా, పటేల్ పట్వారీగా ఉన్నారు. అయినా మాకు ఎకరాకు 2,200 రూపాయలు మాత్రమే ఇచ్చారు. మా పక్కనే ఉన్న లాండ్స్‌కు, ఎస్సైన్డ్ లాండ్స్‌కు ఇదేరకంగా ఇచ్చారు. అధ్యక్షా, ఇక రాపూరు తాలూకా వెళితే ప్రధానంగా 'నిమ్మ' 'దానిమ్మ' అయిపోయింది. నిమ్మ ముందు 'దా' చేర్చారు. ఇట్లా, యీ రూపంలో దాదాపు కోట్ల రూపాయలు ధనాన్ని .....

మిస్టర్ స్పీకర్:– రెవిన్యూ మినిష్టరుగారు కొంచెం వినాలి .....

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– వారు చెప్పడానికి ముందే ఆ మాట నేను చెప్పాను. 'నిమ్మ' 'దానిమ్మ' అన్నట్లు అయింది.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:– ఆ రూపంలో, వాస్తవంగా, ప్రధానంగా, వెంకటరత్నం నాయుడు చెప్పినట్లు మొట్టమొదట ప్రభుత్వం సక్రమంగా కాంపెన్సేషన్ ఇవ్వని మాట వాస్తవమే. ప్రభుత్వం దగ్గరికి వెళ్లారు; అనేక జీవోలు సృష్టించారు. ఈ తరువాత అక్కడ ఉన్నటువంటి రాపూర్ తాలూకాలో ఉన్నవారు, అంటే, బయట గోదావరి జిల్లాల నుంచి, నెల్లూరు పట్టణం నుంచి వచ్చి రాకెట్‌గా అక్కడ ఏర్పాడ్డారు. ఏర్పడి, తెలుగుదేశం ఎవరు ఎవరిని ఎట్లా ఉపయోగించుకున్నారో అనేక రకాలవారు ఉన్నారు. కాంగ్రెసువారు, తెలుగుదేశంవారు, ధనికవర్గం, లంచగొండ్లు, దోపిడీ శక్తులు అందరు కూడా దాదాపు దీనిలో ఉన్నారు. ఆ పార్టీ యీ పార్టీ కాదు. అందుకని అధ్యక్షా, గ్లేరింగు ఇన్‌సిడెంటు చెప్పుతాను – మా భూమి అదే ప్రాంతంలో ఇంకా ఉన్నది. ఇంకా 20 ఎకరాలు మేము సాగుచేస్తున్నాము. 11 ఎకరాలు 40 సెంట్లు పోయింది. మాకు 2,200 రూపాయలు ఎకరాకు ఇచ్చారు. మాకంటే చాలా వెనుకబడిన రాపూరు తాలూకాలో ఎకరాకు 3,4 లక్షల రూపాయలు ఇచ్చారంటే వేరే ఎంక్వయిరీ వేయవలసిన అవసరం లేదు. నీతిపరులు ముగ్గురు – ఐదుగురితో ఒక సభాకమిటీ వేయండి. మొత్తం అంతా బండారం బయట పడిపోతుంది. సంపూర్ణంగా దుర్వినియోగం జరిగింది. ప్రభుత్వం అటువంటి నిజాయితీ ఉంటే అందరిమీద, అధికారులమీదనే కాదు, అందరి మీద వేయండి. వెనువెంటనే ఏక్షన్ తీసుకోగల శక్తి యీ ప్రభుత్వానికి ఉంటే హౌసు కమిటీ వేయాలని కోరుతున్నాను.

(ఇంటరప్షన్)

 రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు: (1) "తెలుగుగంగలో భాగమైన కండలేరు జలాశయం కోసం సేకరించిన భూములకు నష్టపరిహారం చెల్లింపులో జరిగిన అవకతవకలను గూర్చి, నిధుల దుర్వినియోగాన్ని గూర్చి.

మిస్టర్ స్పీకర్:- కొత్త పాయింటు ఉంటే చెప్పండి? ... నో ప్లీజ్ నో... వారికి ఎంత ఇచ్చారు, వీరికి ఎంత ఇచ్చారని కాదు. కోఆపరేట్ చేయకుంటే ఎట్లా? ....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఇది చాలా ముఖ్యమైన విషయం అధ్యక్షా, ఎందుకంటే యి ప్రభుత్వం వచ్చిన తరువాత మూడు నెలలలోని సమారు 6 కోట్ల రూపాయలు పే చేయడం జరిగింది. అంతేకాకుండా, ఇంతకు ముందు ఎకరాకు 8,000 50 ఉంటే, 3 లక్షల 50 వేల రూపాయలు పే చేశారు. అంతేకాకుండా గత ప్రభుత్వంలో 80 శాతం ల్యాండ్‌కు - మొత్తం 33 కోట్ల రూపాయలు లక్ష్యంగా పెట్టుకొంటే 80 శాతం క్లియర్ చేశారు. అంటే 20 కోట్ల రూపాయలు అప్పుడే పే చేయడం జరిగింది. కాని ఇప్పుడు 1761 ఎకరాలకు మాత్రం 13 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టారు. ఇదంతా ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత జరిగింది. ఇంతకుముందు అనేక మంది మట్లాడారు, ఇందులో పెద్ద కుంభకోణం జరిగిందని ఈ సభలో అందరం ఏకగ్రీవంగా ఒప్పుకొంటున్నాం కాని ఇటువైపు నుంచి తెలుగుదేశం వారు అక్కడికిపోయే వరకు ఈ విషయం ఎవరూ బయటపెట్టలేదు. ఆ జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్నారు.

మిస్టర్ స్పీకర్:- సబ్జక్ట్‌పైన మట్లాడండి, ప్రాబ్లమ్స్ క్రియేట్ చేయకండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ప్రాబ్లంకాదు, వాస్తవం చెపుతున్నాను. ఇందులో పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు అందరికీ సంబంధం ఉంది. వాళ్ల బంధువుల పేర్లు ఉన్నాయన్నారు. నేను మంత్రిగారిని డిమాండ్‌చేసేది ఏమిటంటే ఎవరెవరి పేర్లతో ల్యాండ్ ఎక్విజిషన్ పాస్ చేశారో, ఎవరెవరికి ఎంత కంపెన్సేషన్ పే చేశారో వారి పేర్లన్నీ సభముందు పెట్టాలని డిమాండ్ చేస్తున్నాను. అంతేకాదు, నా దగ్గర నెంబర్స్ ఉన్నాయి, ఇమ్మంటే ఇస్తాను. గవర్నమెంట్ దగ్గర నెంబర్స్ వున్నాయనుకొంటాను. వాస్తవాలు ఈ విధంగా ఉంటే మంత్రిగారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. మంత్రిగారు మాట్లాడుతూ మొత్తం తెలుగుదేశం వారు ఉన్నారని చెప్పడం జరిగింది. తెలుగుదేశంగాని, కాంగ్రెస్‌గాని ఇంకొకరుగాని - ఎవరు కుంభకోణానికి, అవినీతికి పాల్పడినా చర్య తీసుకోవలసిన బాధ్యత మీపైన ఉందని స్పష్టంగా తెలియజేస్తున్నాను. అవసరమైతే మీరు ఏ చర్య తీసుకొన్నా మేము సిద్ధంగా ఉన్నాము. అయితే దురదృష్టం ఏమిటంటే ఇటీవల ఎన్నో కుంభకోణాలు వస్తున్నాయి. నేను మిమ్మల్ని డిమాండ్ చేస్తున్నాను, ఎక్కువ చెప్పనవసరంలేదు, జుడిషియల్ ఎంక్వయిరీ వేయించండి లేకపోతే హౌస్ కమిటీని వేయండి, నీతి నిజాయితీని నిరూపించుకోండి, లేకపోతే మొత్తం మీరే అవినీతిచేసినట్లు అవుతుంది, ఇది గుర్తు పెట్టుకోండి.

మిస్టర్ స్పీకర్:- నో ఛాలెంజెస్.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఇది చాలా సీరియస్ ఇష్యూ. కాబట్టి మీకు ఏమాత్రం నీతినిజాయితీ ఉంటే, మీరు దీనిలో సంబంధం లేకపోతే, మీరు అవినీతికి

అతీతులు అవుతే మీకు, మీవారెవరికి సంబంధం లేకపోతే జుడిషియల్ ఎంక్వయిరీ వేయాలి అని డిమాండ్ చేస్తున్నాను, న్యాయంచేయాలి. ఆ విధంగా చేయకపోతే ఒక ప్రమాదం ఉంది. తెలుగుగంగ రాదు. అవినీతిపరులు, ఆఫీసర్లు, రాజకీయ నాయకులు, భూస్వాములు కలిసి మొత్తంగా డబ్బులు తీసుకొంటే తెలుగుగంగా ప్రాజెక్టు వచ్చే అవకాశం లేదు. కాబట్టి నేను కోరేది ఏమిటంటే ఇదంతా బయటకు రావాలి, రాబోయే రోజులలో ఎవరు అవినీతికి పాల్పడాలన్నా భయడే విధంగా మనం చర్య తీసుకోవాలి. అందువల్ల నేను మంత్రిగారిని కోరేది అడక్కముందే ఎంక్వయిరీ వేయించాలి, వాస్తవాలను బయటపెట్టాలి. రాబోయే రోజులలో ప్రభుత్వ ధనాన్ని ఎవరు స్వాహాచేయకుండా చర్య తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను, ఆ విధంగా చేస్తారని ఆశిస్తున్నాను.

డాక్టర్ వి. శివరామకృష్ణారావు (బద్వేలు):– అధ్యక్షా, ఇక్కడ ఇక విచిత్రమైన పరిస్థితి ఏర్పడింది. కుంభకోణాలు జరిగాయి. జరుగుతున్నాయి. జరగబోతున్నాయని అనడంలో వివాదాస్పదమైన పరిస్థితి లేదు. కాని ఒక విచిత్రమైన పరిస్థితి ఏమిటంటే మనం ప్రాజెక్టులు కట్టాలని నిర్ణయం తీసుకొంటాము, లెవల్స్ అయితే ఫిక్స్ అయిపోతాయి కాని నేను మనవిచేసేది ఏమిటంటే ఏ ప్రభుత్వం వున్నా వెంటనే డ్రాఫ్టు నోటిఫికేషన్ చేయవలసిన అవసరం ఉంది. డ్రాఫ్టు నోటిఫికేషన్ చేయకుండా అలాగే ఉంచినందువల్ల ఇలాంటి కుంభకోణాలకు ఆస్కారం కల్పించిన వారం అవుతాము. నోటిఫికేషన్ జారిచేయనందువల్ల ఈ విధంగా లావాదేవీలు జరుగుతున్నాయి. That is the fundamental right of a citizen, Sir. దానిని ఎవరూ లీగల్గా కూడా అబ్జక్టు చేయడానికి వీలులేదు. అలాంటప్పుడు కొందరు భూములను కొని పెట్టు వేసుకొంటున్నారు. అందువల్ల నేను అడిగేది ఏమిటంటే ప్రస్తుత కేసులో నోటిఫికేషన్ ఇచ్చిన తరువాత ఎవరైనా కొన్నారా? అలా కొనివుంటే మాత్రం అక్రమమే. అలాంటప్పుడు తప్పక చర్య తీసుకోవలసిన అవసరం ఉంది. ఆనాడు ప్రభుత్వంలో వున్న తెలుగుదేశం పార్టీవారు నోటిఫికేషన్ ఇవ్వకుండా అవి ఎన్నికల సమయంలో మాత్రం నోటిఫికేషన్ చేయించి ఆ డబ్బు ఇప్పించడం జరిగిందని మనవిచేస్తున్నాను. తెలుగుగంగ క్రింద పోయే భూములకు కాంపెన్సేషన్ తీసుకొన్నవారు సోమశిల ప్రాజెక్టు క్రింద భూములను కొంటున్నారు. ఇప్పుడు సోమశిల ప్రాజెక్టు క్రింద నా ఏరియాలో దాదాపు వెయ్యి ఎకరాల భూమిని సోమశిల ప్రాజెక్టు క్రింద తీసుకొని కాంపెన్సేషన్ ఇవ్వడం జరుగుతుంది అంటున్నారు. I request the Hon'ble Minister atleast now to go in for draft notification for Somasila Project and left over fields. అది తప్పకుండా చేయాలని కోరుతున్నాను. ఇకపోతే మిత్రులు ఇంతకుముందు చెప్పిన విధంగా విచారణ జరిపించాలి, విచారణ ఎప్పుడు ప్రారంభిస్తారో చెప్పాలి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా, ముందుగా నేను వివరణ ఇచ్చిన తదుపరి గౌరవసభ్యులు అడిగిన వాటికి సమాధానం చెపుతాను.

66 21 ఏప్రిల్. 1990. రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు: (1) "తెలుగుగంగలో భాగమైన కండలేరు జలాశయం కోసం సేకరించిన భూములకు నష్టపరిహారం చెల్లింపులో జరిగిన అవకతవకలను గూర్చి, నిధుల దుర్వినియోగాన్ని గూర్చి.

నెల్లూరు జిల్లాలో తెలుగుగంగ ప్రాజెక్టుకు చెందిన కండలేరు రిజర్వాయరు క్రింద స్వాధీనం చేసుకునే భూములలో గల పండ్ల చెట్లకోసం అధిక పరిహారం చెల్లింపుకు సంబంధించి ప్రభుత్వానికి కొన్ని ఫిర్యాదులు అందాయి. వాస్తవాలను పరిశీలించిన తర్వాత, ఈ విషయం గురించి విచారణ జరిపి, ప్రభుత్వానికి తమ నివేదికను సమర్పించ వలసిందిగా భూమిశిస్తు కమీషనరును ఆదేశించడమయింది. ఆ తర్వాత, రెవిన్యూ, సాగునీరు, అడవులు, ఉద్యానవనాలు న్యాయశాఖలకు చెందిన సంబంధిత అధికార్లు అందరితో 24.2.1990 తేదీన రెవిన్యూశాఖ మంత్రిగారు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

భూమి శిస్తు కమీషనరు సంబంధిత శాఖలకు చెందిన అధికార్లతో పాటు 1990, మార్చి 3,4 తేదీలలో కండలేరు రిజర్వాయరు ప్రాంతాన్ని సందర్శించి, ఫిర్యాదుల గురించి ప్రాథమిక విచారణ జరిపారు. ఉద్యోగ వనాలశాఖ అసిస్టెంటు డైరెక్టరు అయిన శ్రీ ఎల్. మధుసూదన్‌రెడ్డి, గణేష్ రకానికి చెందిన దానిమ్మ చెట్ల విలువను అనధికారికంగా ధ్రువీకరించారని, ఆ విలువను భూసేకరణ అధికార్లు అంగీకరించి, అవార్డులను జారీ చేశారని భూమిశిస్తు కమీషనరు నివేదిక ఆధారంగా నిర్ధారించడమయింది. శ్రీ ఎల్. మధు సూదన్‌రెడ్డిగారు రాజేంద్రనగర్ లోని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వ విద్యాలయం నుంచి అందిన సమాచారం పై ఈ చర్య తీసుకున్నారు. ఈ సమాచారానికి ప్రభుత్వం నుంచి మంజూరు లేనందువల్ల, ఇది చెల్లుబడి అయ్యే సమాచారం కాదు. అయినప్పటికీ, ఉద్యానవనాల శాఖ అసిస్టెంటు డైరెక్టరు, తనకు ఎట్టి అధికారం లేకుండానే, గణేష్ రకానికి చెందిన దానిమ్మ చెట్లకోసం చెట్టు ఒక్కింటికి రూ. 75/- మదింపు విలువను భూసేకరణ అధికారలకు సిఫారసు చేశారు.

అసిస్టెంటు డైరెక్టరు నుంచి అందిన ఈ సలహాను పురస్కరించుకొని, నెల్లూరు, పొదలకూరులలోని భూఅధిగ్రహణ అధికారులు మొత్తం 4 కోట్ల 30 లక్షల 65 వేల 782 రూపాయల విలువ మేరకు 187 కేసులలో అవార్డులను జారీ చేశారు. స్వాధీనం చేసుకున్న ప్రాంతంలోని 43,093 దానిమ్మ చెట్లకు ఇచ్చిన పరిహారం కూడా ఈ మొత్తంలో చేరి వుంది.

దానిమ్మ చెట్లకోసం అత్యధిక పరిహారాన్ని చెల్లించేందుకు అధికారమిస్తూ, ఉద్యానవన శాఖ, భూసేకరణ శాఖకు చెందిన అధికారులు కావాలని తొందరపాటుతో వ్యవహరించారనీ, వారు పరస్పరం లాలూచీ పడ్డారనీ, భూమి శిస్తు కమీషనరు తమ నివేదికలో సూచించారు.

భూమి శిస్తు కమీషనరు నివేదిక ప్రభుత్వానికి మార్చి 8వ తేదీన అందింది. ప్రభుత్వం శ్రీ టి.జి. రంగాచార్యులు స్పెషల్ గ్రేడ్, డిప్యూటీ కలెక్టరు, పి.ఎ.టు. స్పెషల్ కలెక్టరు, ఇన్-చార్జి స్పెషల్ కలెక్టరు, తెలుగుగంగ ప్రాజెక్టు, నెల్లూరు శ్రీ సయ్యద్ మహమూద్, భూసేకరణ అధికారి, పొదలకూరు, శ్రీ బాలశౌరి స్పెషల్ డెప్యూటీ కలెక్టరు,

విషయములు: (1) "తెలుగుగంగలో భాగమ్మైన కండలేరు జలాశయం కోసం సేకరించిన భూములకు నష్టపరిహారం చెల్లింపులో జరిగిన అవకతవకలను గూర్చి, నిధుల దుర్వినియోగాన్ని గూర్చి.

తెలుగుగంగ ప్రాజెక్టు నెల్లూరు, ముగ్గురు అధికార్లను గూర్చి 9వ తేదీన సస్పెండు చేస్తూ ఉత్తరువులు జారీ చేసింది. ఉద్యానవనాల సహాయడైరెక్టరు అయిన శ్రీ ఎల్. మాధు సూదనరెడ్డిని సస్పెండుచేస్తూ 15.3.90 తేదీ ఆహార, వ్యవసాయశాఖ జి.ఓ.ఆర్.టి. నెం. 611 లో ఉత్తర్వులు జారీ చేసింది.

మరో స్పెషల్ డిప్యూటీ కలెక్టరు అయిన శ్రీ ఎం.వి రమణ, నెల్లూరు తెలుగుగంగ ప్రాజెక్టులో స్పెషల్ డిప్యూటీ కలెక్టరుగా 30.11.1989న రిటైరు అయ్యారు. ఆయన పింఛనును నిలిపి ఉంచడానికి భూమిశిస్తు కమీషనరు చర్య తీసుకుంటున్నారు. నియమావళిని అనుసరించి ఆయనపై తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

అధికంగా నష్టపరిహారం చెల్లించారు అనే విషయంలో నిర్వహించవలసిన తనిఖీ గురించి భూమి శిస్తు కమీషనరు కొన్ని సూచనలను చేశారు. ఈ సూచనలు పరిశీలనలో ఉన్నాయి. అతి త్వరలో చర్యలను ప్రారంభించడం జరుగుతుంది. ఈ విషయమంతా ప్రభుత్వ నిధులను అపహరించుకోడానికి ప్రయత్నించినద్నెనందున, ఈ కేసును సి.బి.సి.ఐ.డికి అప్పగించాలని కూడా ప్రభుత్వం భావిస్తున్నది.

అధ్యక్షా, భూమిశిస్తు కమీషనర్‌గారు 29 పేజీల సుదీర్ఘమ్మైన రిపోర్టును సమర్పించడం జరిగింది. దాన్ని కన్‌డెన్స్ చేస్తూ, వీలైనంతవరకు మదింపు చేస్తూ ఇన్ని తక్కువ పేజీలలో ఈ వివరణ యివ్వగలిగాను. ఇంకా విషయాలు చెప్పాలంటే చాలా వున్నాయి. But, one thing I can say that this is the greatest and the biggest fraud played upon the Government అని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. From the very beginning to the root of the matter, from every stage-right from the stage of acquisition, from the stage of investigation, from the stage of taking possession in every aspect, there has been Fraud played upon అని కూడా ఈ సందర్భంగా చెప్పకతప్పదు. అంతేకాదు అధ్యక్షా, యింటరెస్టింగ్ ఫీచర్ ఏమి కనిపిస్తోందంటే దీనిలో, ప్రాజెక్టు ఎస్టిమేట్ చేసినప్పుడే పొమొగ్రనేట్ వెరైటీ ఎక్కడా మెన్షన్ చేయబడలేదు. ఎన్నిసార్లు ప్రాజెక్టు రిపోర్టు చూసినా It was prepared in 1983. There was 14,360 acres of dry land, 2,748 acres of wet land, 890 acres of lime garden and 13 acres of mango-that is all. Nowhere, it is mentioned about the pomegranate.

కాంపెన్‌జేషన్ విషయానికి వచ్చినప్పుడు గౌరవసభ్యులతో తమద్వారా ఒక విషయం మనవిచేస్తున్నాను. డ్రై ల్యాండ్‌కు ఎకరానికి రూ. 7,000 చొప్పున యివ్వడం జరిగింది. వెట్ ల్యాండ్‌కు బావుల క్రింద వున్న వాటి విషయంలో రూ. 10 వేలు, మిగతా వెట్

లాండ్యుకు రూ· 16 వేల చొప్పున యివ్వడం జరిగింది· ల్మైమ్ గార్డెన్సుకు రూ· 1 లక్ష 44 వేలు ఎకరాకు చొప్పున యివ్వడం జరిగింది· పొమెగ్రనేట్ విషయంలో రూ· 3 లక్షల 15 వేల చొప్పున, ప్రాజెక్టు ఎస్టిమేషన్‌లో ఎక్కడా లేని దానికి, ఈ పద్ధతిలో యివ్వడం జరగడం ···· ల్యాండ్ రెవిన్యూ కమిషనర్ యొక్క రిపోర్టులో చూస్తే, యిక్కడ ఏ ప్రాంతాన్ని ఎప్పుడు తీసుకోబోతున్నారు· ఏ ప్రాంతం ఎప్పుడు నోటిఫై చేయబోతున్నారు అనే విషయాలు ముందుగా కొందరికి తెలిపినట్లు అర్థం అవుతుంది· దాన్ని దృష్టిలో వుంచుకుంటే, సంబంధం లేని వారు వేరే ప్రాంతం నుండి పోయి, భూములు కొనడం, ఆ విధంగా వున్నట్లు ల్యాండ్ రెవిన్యూ కమిషనర్ రిపోర్టులో వుంది· ఇచ్చిన పేర్లు గౌరవసభ్యులకు మనవిచేస్తాను· This is the Report. "It came to the notice that some persons outside the area, have purchased an extent of about 100 acres. వాళ్ళు కూడా పొమొగ్రనేట్ వెరైటీ మీద ఫ్రాడ్ చేయడానికి యింత పెద్దగా తెచ్చారంటే, He has given a list of twelve people. వారు నియర్లీ 12 మంది అధ్యక్షా· సభ్యులు అడుగుతున్నారు కనుక చెబుతున్నాను·

(Sarvasri N. Chandrababu Naidu, G. Muddu Krishnama Naidu, M. Raghuma Reddy and Gopala Krishna Reddy stood up and interrupted)

I am not saying anything. I am only saying from the material I have.

(సర్వశ్రీ యన్· చంద్రబాబునాయుడు, జి· ముద్దుకృష్ణమనాయుడు, యం· రఘుమారెడ్డి, గోపాలకృష్ణారెడ్డి, ఎ· మాధవరెడ్డి నుండి తీవ్ర అంతరాయం·)

మీకు అంత కష్టం అయితే నేను చదవను·

(యింటరప్షన్స్)

శ్రీ యం· రఘుమారెడ్డి:- అధ్యక్షా, ఒక మనవి·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- అధ్యక్షా, నా మనవి ఒకటే·

శ్రీ యన్· చంద్రబాబునాయుడు:- అవినీతి చేసింది మీరు ఏమి మాట్లాడతారండి· వరుసగా రమ్మనండి· అన్ని పేర్లు వరుసగా చదవమనండి·

(ఇంటరప్షన్స్)

XXX Expunged as ordered by the Chair.

(Mr. Speaker is on his legs)

Mr. Speaker:- I will take action against whoever is standing. No comments, silence please.

Sri A. Madhava Reddy:- Mr. Speaker Sir,....

Mr. Speaker:- Mr. Madhava Reddy please sit down.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- ఫస్టు ఎవరు అలా తెచ్చుకుందీ. వారి పేర్లు చదవమనండి. నేను వద్దు అనలేదు.

(Mr. Speaker's gesture to Minister not to read).

Sri D.K. Samarasimha Reddy:- I will not read; don't bother the names.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- లిస్టులో ముందుగా వున్నపేర్లు ముందు చెప్పమనండి.

Sri D.K. Samarasimha Reddy:- Probably, It is not palatable to them. I will not read the list Sir.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- ఏద్వైనాసరే, న్యాయంగా ప్రవర్తించాలి.

Mr. Speaker:- No need of the names.

Sri K. Prabhakara Rao:- Is it a secret document?

(At this stage still Sri N. Chandrababu Naidu continued interrupting)

Mr. Speaker:- I am asking Chandrababu Naidu to sit down. There is a procedure to call you. First, you resume yours seat. వేరే సందర్భంలో చెప్పవచ్చు. ఇప్పుడు అక్కరలేదు. దయచేసి కూర్చోండి.

(Still Sri N. Chandrababu Naidu stood up shouting and (interrupting)

You are not permitted. It will not go on record.

((Still Sri N. Chandrababu Naidu interrupted)

Please resume your seat.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, వారు హౌస్‌ను మిస్‌లీడ్ చేస్తున్నారు. అది నిజంకాదు. పేర్లు వరుసగా లిస్టు ప్రకారం చదవమనండి.

Mr. Speaker:- You are not permitted. It will not to go on record.

(Sri M. Raghuma Reddy also stood up)

Mr. Raghuma Reddy, you must co-operate with me. I am asking your members to resume your seats.

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి:- ముందు పేర్లు చెప్పమనండి.

Mr. Speaker:- Why should you stand and shout? It is not the House? It is not the Assembly?

(శ్రీ యం. రఘుమారెడ్డి లేచి నిలబడి మాట్లాడడానికి ప్రయత్నించారు)

దయచేసి అందరినీ కూర్చోమనండి. ఇది పద్ధతి కాదు.

I am asking your Members to resume their seats.

శ్రీ యం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, పేర్లు చదవాలి.

Mr. Speaker:- If you want to say, say something. First, before you go to the mike, I am telling you names will not be read because it is under enquiry and action will have to be taken.

శ్రీ యం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, తమ ద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను. టోటల్‌గా, ఇందులో డబ్బు తీసుకున్న వారు, తీసుకోవడానికి లిస్టు

తయారు అయినవారు, ఈ రెండు రకాలవారు ఫ్రంది బిగినింగ్ ఏ పార్టీవారు అయినా *** వున్నారు. ఏ పార్టీ వారయినా ఎవరయినా ఏ పార్టీ వారయినా, ఎవరయినా, దుర్మార్గం సహించకుండా ప్రభుత్వం ఖచ్చితంగా చర్యలు తీసుకోవాలి. డీట్వైడ్ యిన్స్టిట్యూషన్స్ నుండి డబ్బు ముట్టిన తేదీ, పేర్లు మొత్తం చదవవలసిన అవసరం లేదు. తమద్వారా సభకు సమర్పించవలసిందిగా కోరుతున్నాను.

(Some comments from TDP Hon'ble Members)

Mr. Speaker:- No comments. The Minister has not completed his reply. This aspect also he will reply, but, do not rise up.

శ్రీ యం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, ఆ ఒక్క పేరు ఎక్స్పంజ్ చేయవలసిందిగా కోరుతున్నాను.

Mr. Speaker:- I will take out the names.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, రఘుమారెడ్డిగారు ఏమన్నారంటే *** ఉన్నారు. అని అన్నారు. మా పార్టీలో లేరు అధ్యక్షా. నేను క్లారిఫైచేయదలచుకున్నాను. I want to clarify.

Mr. Speaker:- Vidyasagar Rao garu.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, *** అనే పదం ఎక్స్పంజ్ చేయండి.

شری ابراہیم بن عبداللہ مسقطی:- اس لفظ کو کارروائی سے خارج کرو.

شری ڈی. کے. سمرسمہا ریڈی:- ٹھیک ہے.

శ్రీ యన్. రాఘవరెడ్డి:- ఎవరు తప్పు చేసినాతప్పు తప్పే: దాని మీద విచారణ పెట్టండి అని చెబితే, మంత్రిగారు రెచ్చగొట్టడానికి కొన్ని పేర్లు అట్టిపెట్టి కొన్ని పేర్లు చదవడం బాగాలేదు. అందువల్ల ఆ పేరును ఎక్స్పంజ్ చేయండి. మిగిలిన భాగం మొత్తం హౌస్ ముందు పెట్టమనండి.

మిస్టర్ స్పీకర్:- రాఘవరెడ్డిగారూ, మీరు వినండి. మంత్రిగారు (నేను పేర్లు చదవను) అన్నారు. అల్లరిలో మీరు వినలేదు, నేను విన్నాను. ఆయనను పూర్తిగా స్టేట్మెంట్ యివ్వనివ్వండి.

*** Expunged as ordered by the chair.

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు: (1) "తెలుగుగంగలో భాగమైన కండలేరు జలాశయం కోసం సేకరించిన భూములకు నష్టపరిహారం చెల్లింపులో జరిగిన అవకతవకలను గూర్చి, నిధుల దుర్వినియోగాన్ని గూర్చి.

శ్రీ యన్. రాఘవరెడ్డి:- దాని మీద విచారణ వేయమనండి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, నన్ను కంప్లీటు చేయనివ్వండి.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ (సుజాతానగర్):- అధ్యక్షా, నేను మనవి చేసేది ఏమంటే, యిలాంటి కేసీలలో అన్ని పార్టీల వారికి ఆపాదించడం చాలా అభ్యంతరకరమైన విషయం. నర్సిరెడ్డిగారు చెప్పారు. అందులో మేమందరం యిన్వాల్వ్ కాకుండా తమరు చూడాలి.

Mr Speaker:- I will look into that. As far as names are there, I have deleted. As far as అన్ని పార్టీల వారు వున్నారు' అనేది కూడా డిలీట్ చేస్తాను.

(Interruptions)

Sri D.K. Samarasimha Reddy:- Sir, I am concluding. There has been a 29 pages Report that has been submitted. Though it is termed as a Priliminary Report but still it has been done in an exhaustive from. I really congratulate the Commissioner for Land Reforms for submitting an exhaustive Report.

(Interruptions)

Mr. Speaker:- No interruptions. The Minister has not completed his statement. ఏదైనా పార్టీకి ఒకరు చొప్పున మాట్లాడితే మంచిది. అందరూ మాట్లాడితే యి సభను నడపడం కష్టం అవుతుంది.

Sri D.K. Samarasimha Reddy:- This is nothing but one of the biggest fraud played. అక్కడ దానిమ్మ చెట్లు ఉన్నట్లు, పంట వేసినట్లు చూపించి డబ్బు క్లెయిమ్ చేయడం జరుగుతున్నది. అధ్యక్షా యిప్పుడు గౌరవసభ్యులు కోరారు కాబట్టి యి పార్టీ, ఆ పార్టీ అని నిమిత్తము లేకుండా ఏవరైతే ప్రజల సొమ్మును కాజేసి ప్రభుత్వమును మోసము చేయడంలో కృతకృత్యులు అయినారో, యింకా మోసము చేయడానికి ప్రయత్నిస్తున్నారో యింకా చెబుతూ పోతే యిబ్బందికరంగా ఉంటుంది కాబట్టి.

విషయములు: (1) తెలుగుగంగలో భాగమైన కండలేరు జలాశయం కోసం సేకరించిన భూములకు నష్టపరిహారం చెల్లింపులో జరిగిన అవకతవకలను గూర్చి, నిధుల దుర్వినియోగాన్ని గూర్చి·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:- మాకు ఏమీ యిబ్బంది లేదు·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- ఒకే రోజు లోపల ఎన్నో ఊర్లు తిరిగినట్లు టోటల్‌గా ఎక్కడా కూడా దానిమ్మ తోటలు లేకుండా కూడానూ, చెట్లు చూపించకుండాను కూడా డబ్బు డ్రా చేసినట్లు కనిపిస్తున్నది· ఇది అంతా కూడా ఒక పథకము ప్రకారము చేసినట్లు కనిపిస్తున్నది·

Mr. Speaker:- Whether it was previous acquisition or fresh acquisition, it was done under the direct supervision of the Revenue Commissioner.

Sri D.K. Samarasimha Reddy:- Every thing was previous acquisition, nothing has been acquired now. I go on record. After this Government came into power, not a single cent has been acquired here. I would like to go one record. Whatever acquisition was made, that was made only during the course of earlier Government.

I am not finding fault with them.

Mr. Speaker:- Are you prepared for any judicial enquiry?

Sri D.K. Samarasimha Reddy:- I am coming to that Sir. Any way, I appreciate the desire of all the Members. I really welcome it. I would like to say that if merely shouting from house tops, does not lead to a conclusion that false will become truth and truth will become false. Everybody knows what is what. We are interested to expose the guilt and book them.

I am agreeing to the suggestion of the Hon'ble Speaker for going in a House Committee to go into the entire episode of this.

Mr. Speaker:- No more discussion on this. Now we will take up No. 2 item under 304.

(2) మెదక్‌జిల్లా, కోహెర్ పోలీసు స్టేషనుకు చెందిన సబ్ఇన్స్పెక్టరు ఇద్దరు అడ్వకేట్లను చట్టవిరుద్ధంగా నిర్బంధించి బాధపెట్టుట గూర్చి:

శ్రీ పి. కిష్టారెడ్డి (నారాయణ్‌ఖేడ్):- అధ్యక్షా జీరో అవర్‌లో లేపిన తరువాత మంత్రిగారు ఇది చెప్పారు. హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ గురించి ఇంతవరకూ ఏమీ యాక్షన్ తీసుకోలేదు. వాళ్ళు కూడా మిస్ బిహేవ్ చేసినట్లా? అడ్వకేట్స్ ఇద్దరూ కూడా కంప్లయింట్ యిచ్చారు.

మిస్టర్ స్పీకర్:- మీ నోటీసులో ఎస్.ఐ. అని ఉంది. హెడ్ కానిస్టేబుల్ కానీ కానిస్టేబుల్ కానీ లేదు.

Sri D.K. Samarasimha Reddy:- I will take the congnizence of what the Hon'ble Member has said. We will take action against them. We will shift him from that place.

శ్రీ పి. కిష్టారెడ్డి:- ఇమ్మీడియట్ యాక్షన్ వాళ్ళ మీద కూడా కావాలి. అయితేనే. ఎందుకంటే.....

మిస్టర్ స్పీకర్:- ట్రాన్స్ఫర్ చేసి విచారణ చేస్తాము అన్నారు.

శ్రీ పి. కిష్టారెడ్డి:- ముఖ్యంగా అడ్వకేట్స్ జిల్లాలో ఈ పరిస్థితిలో ప్రజలను ప్రొటెక్టు చేస్తూ ఉన్నారో వారి మీద అన్యాయం జరిగితే ఏమీ కూడా యాక్షన్ లేకుండా పోతోంది. అధ్యక్షా, తమరు సీనియర్ అడ్వకేట్. మాకంతా గురువులు.

మిస్టర్ స్పీకర్:- యాక్సెప్టెడ్ కిష్టారెడ్డి.

శ్రీ పి. కిష్టారెడ్డి:- యాక్షన్ ఇమ్మీడియట్‌గా ఉండాలి.

Sri Ch. Vittal Reddy:- Sir, he should be immediately suspended.

మిస్టర్ స్పీకర్:- విఠల్‌రెడ్డిగారు సస్పెండ్ చేయమని అడిగారు. మినిస్టరుగారు ప్రిలిమినరీ యాక్షన్ తీసుకొన్నాము అన్నారు. సంబంధించిన వాళ్ళెవరయితే ఉన్నారో వాళ్ళను కూడా ట్రాన్స్ఫర్ చేసి విచారణ చేస్తాము అన్నారు. పూర్తి విచారణ అయిన తరువాత వారి పైన చర్య తీసుకొంటారు. స్ట్రయిక్ కాలాఫ్ చేసి డ్యూటీలో జాయిన్ కావాలని ఎడ్వకేట్స్‌తో రిక్వెస్టు చేసారు.

శ్రీ పి. కిష్టారెడ్డి:- సరే సర్.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, జిల్లాలో మొత్తం కోర్టులు బహిష్కరణ చేసారు. ఆ అడ్వకేట్లు ఇంతవరకూ లోకల్‌గా రక్షణ ఇచ్చేవారు. అట్లా ఎవరుంటారు.

అడ్వకేట్సు పోలీసు స్టేషన్‌కు రక్షణ క్రింద పోతారు కదా. అలా పోయినప్పుడు పోలీసు స్టేషన్సులో బూతు మాటలు తిట్టి, రూములో నిర్బంధం చేస్తే రెండు గంటలు ఎస్.ఐ.గారిని సస్పెండు చేయలేదు. మీరు సస్పెండు చేసి విచారణ చేయండి. విచారణలో నిర్దోషి అని తేలితే మళ్లీ ఉద్యోగానికి తీసుకోండి. ఏముంది? మొత్తం న్యాయస్థానాలు బహిష్కరణ చేసారు. కార్యక్రమాలు స్తంభించిపోయాయి ఇంత సీరియస్‌గా ఉండగా, వేల మంది అడ్వకేట్సు బహిష్కరణ చేస్తుండగా మీరు మామూలు చర్య తీసుకోవడంలో – మంత్రిగారు కూడా ఎడ్వకేటు – మరి వారికి తెలియదా, ఈ సమస్య?

మిస్టర్ స్పీకర్:– ఆయన ఎన్నడూ స్ట్రయిక్ చేయని అడ్వకేటు.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి:– ఆయన స్ట్రయిక్ చేయకపోతే సరే. కానీ న్యాయస్థానాలు బహిష్కరణ చేశారు మీరు ఒకవేళ సస్పెండు చేసినట్లయితే విచారణ ద్వారా నిర్దోషి అని తేలితే మళ్లీ ఉద్యోగం ఇవ్వండి. మీరు దయచేసి దీనికి అంగీకరించండి. మీరు అడ్వకేట్సును సంప్రదించామూ అన్నారు. వారు దానికి సంతృప్తిగా లేరు. ఇప్పుడు సమ్మెలో ఉన్నారు; ఇది మీ ప్రెస్టీజ్, అందరి ప్రెస్టీజ్ సమస్య కాబట్టి దయచేసి మీరు అంగీకరించండి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా, గౌరవ సభ్యులు వ్యక్తపరచిన ఆవేదనతో నేను కూడా పాలుపంచుకొంటాను; ఎందుకంటే నేనూ అడ్వకేట్‌నే. Once an Advocate is always an Advocate అన్నట్లు, ఎట్టి పరిస్థితిలో కూడా I feel proud to be called as an Advocate. అయినంత మాత్రాన రూల్స్ ఉల్లంఘించడం నేను – I cannot travel beyond the scope of rules. We have shifted him from that place. We have stopped his increment also. The Head Constable and the Constable will also be shifted. We will expedite the enquiry. Once the enquiry report comes, we will take action. This will satisfy the Members of the Bar.

## సభా సమక్షములో వుంచిన పత్రము

Mr. Speaker:- Paper to be laid on the Table is deemed have been laid on the Table.

<u>Amendment to the A.P. Foreign Liquor and Indian Liquor Rules, 1970.</u>

A copy in each of the amendment issued to the Andhra Pradesh Foreign Liquor and Indian Liquor Rules, 1970 vide G.O.Ms.No. 77, Rev. (Ex.III) Dept. Dt. 25.1.1989, G.O. Ms.Nos. 982 & 983 of Revenue, Dt. 6-10-1989 and G.O.Ms.No.20, Rev. (Ex-III) Dept. Dt. 12.1.1990 containing amendment to the

Andhra Pradesh Distillery Rules, 1970, as required under sub-section (4) of Section 72 of the Andhra Pradesh Excise Act, 1968.

### సభా సమక్షములో వుంచిన సభా సమితి నివేదిక

A copy of the Report of the Committee of the House on Pollution caused by Cement Factories in Nalgonda District of Eighth Legislative Assembly which was presented to the Deputy Speaker on 12-11-1989, under Direction No. 1 issued by the Speaker dated the 2nd February, 1972.

### సభా కార్యక్రమము

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అడ్వకేట్స్ అట్లాగే ఉంటారా?

మిస్టర్ స్పీకర్:- కూర్చోండి. ప్లీజ్. ప్లీజ్. సస్పెండు చేయడానికి అగ్రి కాలేదు. మంత్రిగారు రిక్వెస్టు చేసారు అడ్వకేట్స్‌ను రెజ్యూమ్ కండి అని అపీల్ చేసారు.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అడ్వకేట్స్ వచ్చి హోం మినిస్టర్‌గారికి అపీల్ చేసారు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- వాళ్ళు వచ్చి నాతో కలిసారు. వాళ్ళు ఒప్పుకొని పోయారు.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- మినిస్టరుగారూ దయచేసి ఆలోచన చేయండి. న్యాయ స్థానాల బహిష్కరణ జరుగుతోంది.

మిస్టర్ స్పీకర్:- విఠల్‌రెడ్డిగారూ వదిలేయండి. అక్కడికి. ప్లీజ్. బిజినెస్ చూడాలి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- సర్?

మిస్టర్ స్పీకర్:- మళ్ళీ ఏమిటి చంద్రబాబునాయుడూ? There is an announcement..... There are 23 demands pending. I will post your C.A. at a nearer day.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- కాలింగ్ అటెన్షన్ చాలా ముఖ్యమయినది. ఇప్పటికి 5 సార్లు పోస్ట్‌పోన్ అయింది. సుమారు రెండు నెలల నుంచి పేమెంట్స్ లేవు.

Mr. Speaker:- There are 2 Calling Attention matters other than papers to be laid. Also there are 23 demands pending before you. The C.As will be posted on Monday next. On Monday, another Demand will be introduced. Let us discuss it.

Now the House is adjourned for tea for 15 minutes.

(The House then adjourned at 12.28 p.m.)

సభ తిరిగి మధ్యాహ్నం 12-40 గం||లకు సమావేశమైనది.

(ఉప సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

1990-91 సంవత్సరమునకు బడ్జెటు గ్రాంట్ల కొరకు అభ్యర్థన

1. అభ్యర్థన నెం. XII – పోలీసు పరిపాలన.
2. అభ్యర్థన నెం. XIII – జైళ్ల పరిపాలన.
3. అభ్యర్థన నెం. XVI – అగ్నిమాపక సేవలు.
4. అభ్యర్థన నెం. XIV – స్టేషనరి, ముద్రణశాఖ
5. అభ్యర్థన నెం. X – ట్రెజరి లెక్కలు మరియు ఇతర కోశ సంబంధ సేవలు.
6. అభ్యర్థన నెం. XVII – పింఛనులు.
7. అభ్యర్థన నెం. VI – ప్రభుత్వోద్యోగులకు ఋణములు మరియు యితర వివిధ ఋణములు.
8. అభ్యర్థన నెం. III – న్యాయపాలన.

Mr. Deputy Speaker:- Now, Sri M. Narasimha Reddy will continue his speech on demands.

Sri M. Narasimha Reddy:- Sir, I will continue my speech on Police Demands from where I have left day before yesterday.

I was talking about legitimacy and effectiveness and how to balance them and how much amount of use of legitimacy. If the legitimacy and effectiveness are not used properly the authority will (have a) break - and you know Sir, - if the authority breaks, the administration could not be run properly. So, the best way of maintaining Law and Order is to make use of the authority judiciously and according to the social needs. The Police personnel, as I have told yesterday, should be taught new techiques of interrogation. They should be provided with good vehicles and sophisticated weapons. Every police station should be provided with a VHF set of computers for feeding data; and more important thing is - good, educated and direct recruited S.Is. Without them, the Police Department cannot function properly. Our Intelligence (Department) is very poor.

I have seen during the last seven years of the T.D.P. rule - that our Intelligence Department was always in the Chief Minister's House. It was confined to the Chief Minister's residence.

The Intelligence Department never worked properly. The Department is expected to foresee the events and they have to find out as to what is going on at each place, and you know Sir, they have to detect the crimes, and they have to see that the Enforcement authority should be informed of all the events to come. Our Intelligence Department had not been doing at all well during the last seven years. I feel that there is some defect in the training given. No legitimate work was taken up by the Intelligence Department. In the past I think training is necessary from the Scotland Yard for some of the senior officers, to improve the Intelligence Department here.

In the present circumstances, when the Law and Order situation is deteriorating every day, a good Intelligence Department is needed in our State. The number of crimes is increasing day by day. We should find out the root-cause for the increasing crimes; Factional fights are given political colours wherever they occurred. Let us see our business under Rule 304 and Short-Notice Questions. What are we finding? Sometimes I feel that this August Assembly is just a Criminal Court. Please excuse me if I am wrong in my expression. But, we are discussing about every crime including murder, which has not been the practice earlier.

One more thing which I would like to suggest, Sir, is that the Police Department should not be influenced by Political authority - whosoever is in power. Least political interference in Police Administration will yield better results, I would like to say.

We have completely lost control over the Police Department with the frequent interference by the then Ruling Party during the last seven years. Here, let me cite an example of the emotional and irresponsible utterances of the then Chief Minister in Ranga Reddy District, in connection with the murder of a relative of Mr. P. Indra Reddy wherein asking people to defend themselves by carrying lothies. By this, the Police have lost morale completely and the goondas have taken law into their hands. Sir, when a responsible man talked something, he should be very careful as to what he was uttering. The people were asked to defend themselves by using lathies and weapons. Then, what about the responsibility of the Police Department? Sir, you know, there was another incident in Cuddapah, where the Minister had to be rescued. The Superintendent of Police was trying to on slaught the people attacking the Minister. But the reward given to that S.P., was - they have shifted her to some other place. I think she is Mrs. Prathihastha, the then S.P. of Cuddapah.

A major problem now facing the Police Department is - Left Wing Extremists in the State, and they continue to be a mojor Law and Order problem. Earlier, students' unrest was

there and that could be curtailed to a very large extent. Now there is no much students' unrest and we are not coming accros a single case wherein the students unrest continues. But the Left Wing extremists in the State continue to be the major Law and Order problem. The more militant is the P.W.G., About 10 extremist groups functioning in the State and flooded with funds have been indulging violence in an intensive manner, by destroying Government properties including burning of A.P.S.R.T.C. buses, abduction of people's representatives and Government servants. They have been indulging in murders and loots as well. They are equipped with sophisticated weapons such as A.K-47 guns etc., Their demands are, utilisation and distribution of lands in the tribal areas. They preach some idealogy - that, this thing is not there and that thing is not there. Crime has become their deed, be all and end all of their life; To justify their deeds under the cover of some idealogy, they are paralysing the constitutionally formed Government and exploiting lawful situation by committing heinous crimes.

Sir, you are aware as to what has happened in Medak, Nizamabad and in other five districts of Telangana - as to how they are functioning! There, they are almost running a parallel Government in those districts. There is no administration whatsoever. Sir, You see, all this is the result of the seven year rule of T.D.P. From then, the situation continues to be deteriorating. Now we are in a situation which we cannot control immediately. It will take sometime for our Government to correct the situation. Now they are thinking to set this right by some positive methods, such as stopping of killing innocent people in the name of encounters, using of TADA very sparingly, release of people from judicial custody or police custody detained, for a long time without any trial and any charges. The Government have now decided to adopt a positive apprach to bring the extremists into the main stream of democratic life and to move them away from violence. But, I would like to request rather question the Hon'ble Home Minister, through you, Sir, - whether is it possible to bring them into main stream?

10 Sir, there may be some ideological and good extremists. But in the name of those good and ideological extremists, some people, who are anti-social and unsocial elements, are creating a lot of chaos and indulging in a lot of violence in the villages of some districts in Telangana. When the approach of bringing those extremists into the main-stream of democratic life and moving them away from violence is followed them, something negative is coming out. Inspite of the positive attitude of the Government. the radicals are moving out openly with arms in villages, towns and cities. They are collecting huge sums of lakhs and lakhs of rupees from big business houses. Praja Courts are being organised and heavy fines are being collected. Meetings are organised, the people are forced to attend, and made to hear their unwanted sermons. They are taking Law into their own hands and consequently, a fear-psychosis is being created. As such, most of the innocent people in the villages, towns and

cities are worried about such activities. I, therefore, request the Government to take stern action to stop all these nuisance. For stopping the nuisance, the pseudo naxalities and anti-social elements have to be identified and taken proper care of.

Sir, here, I would like to give a suggestion to the Hon'ble Home Minister through you, that a time-bound programme for surrendering all licenced and unlicenced weapons should be taken up and also to identify the licenced weapons. Strict vigilance should be there by the Police Department to keep an eye on the habitual offenders and un-social elements and to put an end to the pseudo-naxalities' activities. I would like to give another suggestion to the Government, Sir. That is, about strengthening of Home Guards' services and making them more effective by giving proper training etc. Sir, in the affected villages also, voluntary organisations should be started. Sir, when patroling in the villages frequently by the Police is a must, for such villages. Patroling of Home guards and Voluntary organisations also is a must. In all circumstances, confidence could be created amongest the people that the Police department is there to help whenever and wherever it is needed.

Lastly, Sir, let me tell about the welfare measures for Police Personnel and their families, It is a very important thing. Sir, it has a direct bearing on the morale, discipline and efficiency of the Police force. The Police personnel perform arduous and difficult functions, without any privation, due to constant pressure of work, and at all times, including holidays. They have to be busy all the days and thus each and every time they are being away from homes discharging their duties. We request the Government to provide some special funds for them becuase of their activities in the field. We have to do something for them and for their families because they have to take much of the burden to maintain Law and Order. We request the Government to provide grant-in-aid and special care for their children towards education etc., and for the widows of the police employees who died in harness and good insurance coverage, Provident Fund benefits, housing facilities etc.

Now, Sir, I will take up the next demand as I have to give certain suggestions.

Sir, in the administration of justice, the concept of judiciary, one of the organs envisaged under the Constitution is to help building up of an egalitarian society. Although, judicial activism and concept of the public utilisation have wide scope in the role of judiciary, much more is expected from that Institution. If I am correct Sir, Not even 15 to 20% of our population are being benefitted by our judicial officers, i.e., the Courts which we are having, Sir.

For example, I would like to tell you that in Warangal district we are having only six courts for 15 mandals. Each mandal contains about 15 to 20 thousand population. There is a maxim 'justice delayed is justice denied'. Speedy justice is necessary for the people. For a man coming from long distances, his travelling expenses, his advocate's expenses and his expenses during the process are very heavy and some times people keep quiet instead of seeking justice from the courts. They think that they are not able to seek justice and it is not suitable for them.

Regarding recruitment, I would like to tell you that during the last seven years recruitment to the judicial institutions, both at the lower and higher judicial levels, is far from satisfactory. Merit appears to be very rarely looked for at both the levels. I would like to make a suggestion with regard to the recruitment of not only judges but also other judicial officers such as Government Pleaders and Public Prosecutors. Mr. Chandrababu Naidu was mentioning that so and so is the son or brother-in-law or relative of the Chief Minister or some other Minister. He also mentioned the names of Sri Venugopal Reddy and Madhava Reddy. Hon'ble Justice Madhava Reddy is a very renowned man. He was Chief Justice of not only Andhra Pradesh High Court, but also Chief Justice of Bombay High Court. If he is appointed to look after our files in the Supreme Court, what harm has been done to our State? He is a person of character and career and he is appointed to a very responsible job.

I would like to tell you that the Government advocates, appointed earlier, least bothered about the Government cases. They do not care to defend them. The Public Prosecuters are also not doing their jobs properly in the districts.

I would like to bring to the notice of the Government that since the courts are situated at a far off distance, some mobile courts are very important. The other day when I mentioned this at the inauguration of District Munisif's Court at Parkal, the District Judge told me that some amounts were earmarked for these mobile courts. The Central assistance has come but the State assistance has not reached them. I would like to request the Hon'ble Minister through you that Government assistance should be provided for the functioning of the mobile courts. He was telling that the judges are idle and though the vans were provided, they do not have the drivers. I would like to tell you that some sort of assistance should be given to see that every mandal should have a court one day. This will enable the disposal of summary trials then and there to do justice to the needy people. Apart from that, in many case, to my knowledge, people suppress their grievances and do not seek justice out of sheer dispair not being able to travel long distances and face other consequential effects like irresponsible behaviour of lawyers and court officials.

I would like to give a suggestion to the Government to establish two or three benches of the High Court at different

places. In this connection, I would like to give some examples also. Ichapuram in Srikakulam is about 700 K.Ms. from Calcutta whereas it is 900 K.Ms. from Hyderabad and we will have to cross Orissa also. There is another place by name Thada in Nellore district which is 40 miles from Madras and 450 miles from Hyderabad. The Government should advice the High Court to have two Benches, one at Cuddapah and the other at Kakinada or Rajamundry. If the High Court Benches are established at these two places, people going to the highest court of the State will get the benefit. If a person, having political influence and money wants to harass an innocent person who is not well monetarily, institutes a case at Hyderabad, how can he come here from Ichapuram and defend himself? If two Benches are established, I think it will solve the problem. This is absolutely necessary. Similar Benches are there in Maharashtra, Madhya Pradesh, Uttar Pradesh and Rajastan.

In the last Assembly, we have passed the Nyaya Panchayats Bill. You are aware that we have walked out. The Bill also was not implemented. Nyaya Panchayats have to be established to fulfil the judicial needs of the villages. Fresh legislation should be taken up and the Lok Adalats should be asked to meet very frequently.

The amounts that we are giving for the Legal Aid Programme are not sufficient. Sufficient amounts should be allotted to the Legal Aid Programme.

Justice should not only be done, but should also appear to be done. As a student of Roman Law, I know 'Ubi Jeus Subi Remidium'. Every right must have a remedy. Unless we have remedies, we cannot implement our rights properly. For implementing our rights and get speedy justice opportunities should be provided to go to the courts and get our things done at the appropriate time.

We are now paying huge amounts towards legal charges for defending the personal cases of Mr. Rama Rao in the Supreme Court and elsewhere. The seven charges which were instituted here in the High Court were taken on appeal to the Supreme Court. To Mr. Ram Jethmalani and Mr. Shanti Bushan they have paid Rs. 13,000 and Rs. 18,000. Enormous amounts were paid to defend the personal cases of Mr. Rama Rao. Now, we are supposed to pay only Rs. 5,000 per case. I would like to ask; how much they have wasted defending the personal cases? They have spent enormous amounts. Is it justified to spend public money on the advocates? In earlier times, they have paid enormous amounts to Mr. Jethmalani and Mr. Shanti Bushan. I request the Government not to repeat this at least in our regime.

With these few words, I conclude my speech. I am thankful to the Speaker for giving me this opportunity.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, ఈ పోలీసు డిమాండ్సులో అయిదారు కలిసి ఉన్నాయి. దీనిలో దాదాపు రెండు వందల నలభయి రెండుకోట్ల రూపాయలు డిమాండు

పెట్టబడింది. ముఖ్యంగా పోలీసు పరిపాలన గురించి మాట్లాడేప్పుడు లా అండ్ ఆర్డర్ గురించి మాట్లాడక తప్పదు. అది అనివార్యం. ఇక్కడ మొన్న ఒక చర్చ సందర్భంలో హోమ్ శాఖ తరఫున సమాధానం చెపుతూన్నప్పుడు ఒక విషయం చెప్పారు రెవిన్యూమంత్రి సమరసింహారెడ్డిగారు - నేను ఆయనతో ఏకీభవిస్తున్నాను. ఏ రాజకీయ పార్టీ అయినా ఈ హత్యలను, దోపిడీలను సమర్థించకూడదు అని అందరికి అభ్యర్థిస్తున్నాను అని చెప్పారు. నేను దానితో పూర్తిగా ఏకీభవిస్తూ మా నుంచి గట్టిగా కృషి చేస్తామని హామీ ఇస్తున్నాను. అందరు కూడా శ్రీవైష్ణవులే అనే సామెత ఉంది - ఆ రకంగా ఉండకూడదు. ఈ లా అండ్ ఆర్డర్ పార్టీలకు అతీతంగా ఉండాలి - అప్పుడే అది సాధ్యం తప్ప లేకపోతే సాధ్యం కాదు. హోమ్ మినిస్టర్ ఇచ్చిన నేరాల సంఖ్య పరిశీలిస్తే నేరాలు రోజు రోజుకు పెరుగుతున్నాయి తప్ప తగ్గడం లేదు. ఇది చాలా ఆందోళనకరమైన విషయం. మౌలికంగా ఈ సమస్య పరిష్కారం పట్ల పార్టీ విభేధాలు మరచి ఆలోచించకపోతే నేరాలు తగ్గించడం సాధ్యం కాదు. ఈ విషయాన్ని ప్రధానంగా ఇవాళ అధికారంలో ఉన్న కాంగ్రెసు పార్టీని, హోమ్ మినిస్టరును ఆలోచించమని కోరుతున్నాను. ఇప్పుడు గౌరవ సభ్యులు చెప్పారు - న్యాయం జరిగేట్లు చూడటమే కాదు కనిపించాలి కూడా అని. లా అండ్ ఆర్డర్ కాపాడడంలో ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రావడంతోనే ఏ విధంగా విఫలమయింది కొన్ని ఉదాహరణలతో చెపుతాను. గత సంవత్సరం విజయవాడలో జరిగిన గౌరవ శాసన సభ్యులు వంగవీటి మోహన రంగాగారి హత్య నిర్ద్వంద్వంగా ఖండించాలి - మా పార్టీ ఖండించింది ఈ శాసనసభలోను, బయట కూడా - అతి దారుణమైన హత్య అని చెప్పి. కాని దురదృష్టం - దీనిని ఆధారం చేసుకుని, దీని తరువాత విజయవాడ చుట్టుప్రక్కల ప్రభుత్వ ఆస్తులకు, ప్రయివేటు ఆస్తులకు జరిగిన నష్టం, లూటీలు, దోపిడీలు గురించి నేను మళ్ళీ చెప్పవలసిన అవసరం లేదు. పోలీసులు రెండు వేల నాలుగు వందల కేసులు దాకా పెట్టారు. ఇవి అన్నీ చేసింది కాంగ్రెసు వారే అని చెప్పడం లేదు. సంఘ విద్రోహ శక్తులు ఉంటారు. కాంగ్రెసు ముందు కక్షతో చేసి ఉండవచ్చు. కాని ప్రభుత్వం రెండు వేల నాలుగు వందల కేసులు ఉప సంహరించుకోవడం ద్వారా సంఘ వ్యతిరేక శక్తులు కాంగ్రెస్ కొమ్ము కాచే పరిస్థితి ఏర్పడింది. దానివల్ల భవిష్యత్తులో తాము ఏమి చేసినా చెల్లుతుందనే ధోరణి ప్రబలే ప్రమాదం ఉంది. నేను బడ్జెటు మీద జనరల్ డిస్కషన్‌లో కూడా చెప్పాను - మా పార్టీ తరఫున. నేను చెప్పే లెక్కలు పరిశీలిస్తే - అందులో తెలుగుదేశం వారు అందరూ మడికట్టుకుని ఉన్నారని అనడం లేదు - అందరికి భాగం ఉంది. కాని మీరు ఈ కేసులు ఉపసంహరించడం ద్వారా [illegible] కాంగ్రెస్ [illegible] ఎక్కువయింది. [illegible]

[illegible]

తెలుసు [illegible]

మరణా [illegible]

అయితే రోజు [illegible]

దారుణంగా హత్య [illegible]

నేను మా పార్టీ వైపు నుంచి ఖండిస్తున్నాను. ఈ రకమైన పద్ధతిలో కాంగ్రెసు హయాంలో యెక్కువగా ఉన్నాయి. ఈ రకంగా యే పార్టీ చేసినా యీ వ్యవహారాన్ని మనము ప్రోత్సహించకూడదు. ముఖ్యంగా దేశంలో గత 43 సంవత్సరాల నుంచి మీరే అధికారంలో ఉన్నారు. గత 7 సంవత్సరాలుగా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉంది. వారు అధికారంలో ఉన్నప్పుడు శాంతిభద్రతలు బాగా ఉన్నాయని నేను అనడం లేదు. కాని యీ హత్య సంఖ్య సంవత్సరం మొత్తం మీద యావరేజ్ పోల్చి వేస్తే యీ నాలుగు నెలల్లోనే యెక్కువగా ఉంది. కొన్ని ఉదాహరణలు చెప్పాను. ముఖ్యంగా పోలీసు మనోనిబ్బరం దెబ్బతినే చర్య యెవరు తీసుకున్నా అది చాలా తప్పు. అది సరియైనది కాదు. పోలీసు మీద ప్రెషర్ వస్తున్నది. మీరు అధికారంలోకి వచ్చిన తరువాత యింతోమందిని ఐ.పి.ఎస్ ఆఫీసర్స్‌ను ట్రాన్స్‌ఫర్ చేసినారు. నల్గొండ జిల్లాలో ఎస్.ఐ. తమకు అనుకూలంగా లేరనే పేరుతో యిక్కడ నుంచి యింకొక చోటకు, ట్రాన్స్‌ఫర్ చేశారు. 3వ రోజున అక్కడ నుంచి యింకొక చోటకు, అట్లాగే మరల 3వ రోజున మరొక చోటకు ట్రాన్స్‌ఫర్ చేశారు. ఆ ఊరు పేరు కూడా మీకు యిదివరకు యిచ్చినాను. ఆ విధంగా లా అండ్ ఆర్డర్ కాపాడడంలో రాజకీయ పక్షంగా లేకుండా వారి పట్ల ఉదారంగా ఉండాలి. అది లేకుండా రాజకీయ కక్షతో జోక్యం చేసుకుంటే మీ అడ్మినిస్ట్రేషన్ దెబ్బతింటుంది. పోలీసుల మనో నిబ్బరం దెబ్బతింటుంది. నక్సలైట్స్ విషయం మీ వైపే కాదు, మా పార్టీ కూడా పదే పదే చెబుతూనే ఉంది. ఈ ప్రభుత్వం కాని యింతకు పూర్వం ఉన్న ప్రభుత్వాలు కాని ఎన్‌కౌంటర్స్ పేరుతో యే సంబంధం లేనివారని విచారణ లేకుండా జైలులో నిర్బంధించి నారు. ఇది తప్పు అని చెప్పాను. మీ ప్రభుత్వం వచ్చిన తరువాత దీనిని సరిదిద్దుకోవడానికి దీని మీద కొన్ని చర్యలు తీసుకున్నారు. మేము బలపరిచినాము. దీనిని మీరు యే పద్ధతిలో తీసుకున్నారు, ఒక పద్ధతి ఉందా, అని తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు మీరే అడిగినారు. కాని మీరు వచ్చిన తరువాత యే విధానం ఉందని అడుగుతున్నాను. గౌరవ కాంగ్రెసు సభ్యులే చెప్పినారు – తెలంగాణా జిల్లాల్లో ప్రభుత్వం లేదు; ఉందని ఆత్మవంచన చేసుకోవద్దు అని అన్నారు. ఎందుచేతనంటే యీనాడు బాన్సువాడాలో కాని మరొక చోట కాని తెలంగాణా జిల్లాల్లో ముఖ్యంగా 6 జిల్లాల్లో పోలీసులను నిరాయుధులను చేసినారు. ఏకపక్షంగా నిర్ణయం ఉండకూడదు. చట్ట వ్యతిరేకంగా ఆయుధాలు ధరించి గ్రామాలలో తిరిగే హక్కు యెవరికి ఉంది? ఏ చట్టం అనుమతిస్తుంది? చట్ట వ్యతిరేకంగా తీర్పులు చెప్పే అధికారం యెవరికి ఉంది. మీరు తీర్పులను వినకపోతే హత్య చేసే అధికారం యెవరికి ఉంది? ఎందుకు ఉండాలి? దీనికి కారణం మీరు పోలీసును నిరాయుధులను చేయడమే. ఈనాడు తెలంగాణా ప్రాంతంలో ముఖ్యంగా 6 జిల్లాలో పోలీసు యంత్రాంగం చేతకాని పరిస్థితులలో పడివుంది. అది యదార్థం. అందువల్ల యింకొక భాగం మీ దృష్టికి తెస్తున్నాను. కొన్ని ఉదాహరణలు చెప్పాలంటే మీరు తెలుగుదేశం పట్ల ఒక పద్ధతిగా కాంగ్రెసు వారి పట్ల యింకొక పద్ధతిగా వ్యవహరించకూడదు. ఎక్కడయినా కాంగ్రెసు వారు హత్య చేసి ఉంటే వారి పట్ల ఉదారంగా వ్యవహరిస్తున్నారు. కాంగ్రెసేతర పార్టీ వారు హత్య చేస్తే వారి పైన కఠినంగా వ్యవహరిస్తున్నారు. నేను మేడేపల్లి గురించి ఉదాహరణకు యింతకు ముందే చెప్పినాను. మంత్రిగారు దీనిని తనకు యిస్తే విచారిస్తానని అన్నారు. అక్కడ ఒక మర్డర్ జరిగింది. కాంగ్రెసు కార్యకర్తలు హత్య చేయబడిన మాట వాస్తవమే. హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించడానికి అభ్యంతరం లేదు. గ్రామాలలో వారు లా అండ్ ఆర్డరును తమ చేతిలోకి తీసుకుని తమకు వ్యతిరేకులనుకున్నవారిని అందరిన్

ఆ ఊర్లో నుంచి వెళ్ళగొట్టినారు. ఈనాటికి అక్కడ మారణహోమం జరుగుతోంది. అక్కడ పంచాయితీ బోర్డు పనిచేయడం లేదు. ఇటువంటి ఉదాహరణలు చెప్పాలంటే చాలా చెబుతాను. కాని టైము లేదు. సంఘ వ్యతిరేక శక్తులు యెంత విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారో చెప్పవలసిన అవసరం లేదు. కొన్ని చోట్ల లా అండ్ ఆర్డరు పరిస్థితి యెట్లా ఉందంటే నిజామాబాద్ జిల్లాలో సదాశివనగరం అనే ఊర్లో పెద్ద మనుష్యులు అందరూ కలిసి ఒకరిని దొంగతనం చేసినాడు అని వేనిని విచారించగా సరియైన సమాధానం చెప్పలేదని 14వ తేదీ రాత్రి అతనిని కాల్చి చంపినారు. అదేవిధంగా కర్నూలు జిల్లాలో ఒక చోట ఉరి తీయించినారు. పత్రికల వారు అక్కడకు పోతే మీరు రావద్దు, వస్తే మీకు కూడా అదే గతి పడుతుందని చెప్పినారు. ఈ రకమైన పరిస్థితులలో లా అండ్ ఆర్డరు ఉంది. కాబట్టి లా అండ్ ఆర్డరును కాపాడాలంటే ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరించి నప్పుడే సాధ్యం అవుతుంది. తమ ద్వారా మనవిచేసేదేమింటే లా అండ్ ఆర్డర్, అనేది లా ఏమో పుస్తకాలలో ఖచ్చితంగా వ్రాయబడి ఉంది. ఆర్డరు ఏమో మీ చేతిలో ఉంది. గ్రామాలలో జనానికి మిగిలింది; యేమీ లేదు. అది యదార్థం. పోలీసు వైఖరి ఎంత అధ్వాన్నంగా ఉందో మిగతా భాగాలు ఉదాహరణగా చెబుతాను. పరిపాలనా పద్ధతులను గురించి, పోలీసుల ఆలోచనా విధానంలో మార్పులు గురించి అనేకమంది చెప్పినారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత యీ పోలీసుల నేర విచారణలో అనుసరించే పద్ధతులు అనాగరిక పద్ధతులో ఉంటున్నాయి. ఎన్నో హైకోర్టు తీర్పులు యిచ్చినాయి. అలహాబాద్ హైకోర్టు జడ్జి ముల్లాగారు ఇండియన్ పోలీసు వ్యవస్థ మీద యిచ్చిన తీర్పు అత్యంత దారుణంగా ఉంది. ఈ పోలీసులు నేరాలు పరిశోధన చేసే సందర్భంలో లాకప్‌లో పెట్టి అత్యంత దారుణంగా హింసించి చంపుతున్నారు. రోజూ యీ అసెంబ్లీ వేదిక నుంచి చర్చిస్తున్నాము. అక్కడ కానిస్టేబులు, ఎస్.ఐ. వ్యవహరించే పద్ధతి చూస్తే యదార్థాన్ని పరిశీలిస్తామనే పరిస్థితి లేదు. అక్కడ వ్యాఘ్రి అనే అధికారి ఆయన యేది చెబితే అదే వేదం. అది చక్కని ఉదాహరణ.. నేర పరిశోధన శాస్త్రీయ పద్ధతులలో అవలంబించకుండా ఉంటే గవర్నమెంటు అంటే యెవరు పోలీసు. పోలీసు స్టేషన్‌లో ఎస్.ఐ. స్థాయికి వెళ్ళి చెప్పుకుంటే అక్కడ వారి బాష చెప్పడానికి వీలులేదు. గత ప్రభుత్వం హయాంలో దాదాపు 800 ఎస్.ఐ. పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మేము పూర్తి చేయమని అడిగితే పూర్తి చేస్తామని చెప్పి, పూర్తిచేయలేదు. కానిస్టేబుల్ స్థాయి నుంచి వచ్చిన వారు ఎస్.ఐ అయి కూర్చుంటున్నారు. వారికి ఏ సభ్యత లేదు. ఎస్.పి. దగ్గరకు పోతే యేమి చేయాలి కానిస్టేబుల్ ఎస్.ఐలు అయి కూర్చున్నారు అన్నారు. వారు అసభ్యతతో ప్రవర్తించే పద్ధతి ఉంది. మంత్రిగారి దగ్గరకు పోతే గౌరవం ఉంటుంది. కాని పోలీసు స్టేషనుకు పోతే నిలబడి మాట్లాడే పరిస్థితులు ఉన్నాయి. పోలీసు వ్యవస్థలో మార్పులు తీసుకుని రావలసిన అవసరం ఉంది. శాంతిభద్రతలు కాపాడే విషయంలో పోలీసులు అనుసరించ వలసినన పద్ధతి చూస్తే గతంలో భారత ప్రభుత్వం పోలీసుల పరిస్థితులు, వాటి సంక్షేమ కార్యక్రమాలు దీనితోపాటు యి నేరాలు అరికట్టే విషయంలో తీసుకోవలసిన చర్యలు గురించి మన రాష్ట్రంలో 2 కమీషన్లు వేసినారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత రామచంద్రారెడ్డిగారు మాజీ డి.జి.పి. గారి తరఫున ఏక సభ్య కమీషన్‌ను వేసినారు. ఆయన కొన్ని సూచనలు చేసినారు. ఆ సూచనలు మన ముందు పెట్టినారు. అందులో ఏ ఒక సూచన అయినా అమలుపరచడానికి ప్రభుత్వం పూనుకున్నదా? ప్రభుత్వం కనీసం దానిని యేమి చేశారు? కొన్ని లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ఆ కమీషనను వేసి సంవత్సరాల తరబడి విచారించిన తర్వాత వేటిని అమలుపరచడానికి పూనుకోరు. ఆయన

కొన్ని సూచనలు చేశారు. అందులో ఒకటి గ్రామాలలో లా అండ్ ఆర్డరు పరిస్థితి తీవ్రంగా ఉన్నప్పుడు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయన సూచన చేశారు. తీవ్రమైనప్పుడు ముందు జాగ్రత్తలు తీసుకోకుండా వారిని తన్నుకోండి అని వదలి వేయడం అనేది మంచి నిర్ణయం మంచి వైఖరికాదని వారు చెప్పారు. ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటే ఆయా గ్రామాలను ఆదుకోవడానికి వీలు ఉంటుందని అవకాశం ఉంటుందని చెప్పారు. అటువంటి పద్ధతులు అనుసరించకుండా – ప్రధానంగా పోలీసులకు అనుకూలంగా ఉంటే ఒక వైఖరి, అననుకూలంగా మరొకవైఖరి అవలంబించడం మంచి పద్ధతికాదని మనవి చేస్తున్నాను. శాస్త్రీయ పద్ధతులు అవలంబించేవిధంగా పోలీసు కానిస్టేబుల్ దగ్గర నుంచి యస్.ఐ. వరకు పునశ్చరణ తరగతులు నిర్వహించాలి. తరువాత పబ్లిక్ ప్రాసిక్యూటర్ల నియామకాలు గురించి చెప్పాలి. పబ్లిక్ ప్రాసిక్యూటర్లు చాలా చోట్ల లేరు. ఉన్నవారిలో హరిజనులకు, గిరిజనులకు ప్రాధాన్యం యిస్తున్నామంటున్నారు. ఆ రకంగా చేయడంలేదు. ఖమ్మం జిల్లాలో ఒక గ్రామంలో పబ్లిక్ ప్రాసిక్యూటరు సరియైన పద్ధతి అవలంబించడంలేదు, పక్షపాతరహితంగా ఉండడంలేదు. భూస్వాములకు మద్దతు పలుకుతున్నారు. ఒక ఉదాహరణ చెబుతాను. హరిజన యిండ్ల స్థలాలు గురించి ఒక గ్రామంలో పట్టాదార్ పొలము యిండ్ల స్థలాలు కోసము పెట్టారు. పటేలు యిండ్ల స్థలము కోసము పెట్టారు. కలెక్టరుగారు ఎంక్వైరి విచారించి ఈ రెండు పేర్ల గెజిట్ నోటిఫికేషనుకు యిచ్చారు. యిద్దరు దొంగలు కలిసి హైకోర్టుకు వెళ్లారు. 10 సంవత్సరాలు అయినది. చివరకు హరిజనులకు వ్యతిరేకంగా తీర్పు వచ్చింది. పట్టణంలో పి.పి.లు వారి తరఫున అవలంబించడంవలన వీరికి వ్యతిరేకంగా వచ్చింది. పబ్లిక్ ప్రాసిక్యూటర్లు రాజకీయాలకు అతీతంగా లేరు. రెండవ విషయం – వారికి సరియైన లేగల్ ఎయిడ్ తీసుకోవడంలేదు. హరిజనులకు, బలహీనవర్గాలకు వారి యిష్టం వచ్చిన ప్లీడరును పెట్టుకొని కేసు వాదించుకునేందుకు అవకాశం కల్పించాలి. ఆ విషయాన్ని ఆలోచిస్తారా? లేకపోతే ఇటువంటి కేసులలో ఇటువంటి అన్యాయాలు జరిగే ప్రమాదం ఉంది. నియామకాలు రాజకీయాలతో చేస్తున్నారు. యిచ్చేటప్పుడు ఏ పద్ధతులు అవలంబిస్తున్నారో చెబుతాను. జడ్జి పదవులు చాలా ఖాళీలు ఉన్నాయి. మంత్రిగారికి బాగా తెలుసు. Justice delayed is Justice denied అని అన్నారు ఆలస్యము చేయడంవలన న్యాయాన్ని నిరాకరించడం అవుతుంది.

**Sri D.K. Samarasimha Reddy:-** Sir, there is another saying. "Justice hurried is Justice burried".

**శ్రీ బి. వెంకటేశ్వరరావు:–** కావచ్చు. కాదనడంలేదు. ఇటు లాగవచ్చు. అటు లాగవచ్చు. హైకోర్టు తీర్పు కూడా సరిగా ఉండడంలేదు. వారు తీర్పులో ఐదర్ దిస్ అన్ని అనడంలో అర్థము కావడం లేదు. ఆ రకమైన పద్ధతిలో ఉంది. ఎడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌లో 15 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ముగ్గురు ఉన్నారు. మిగతా 12 పోస్టులు సంవత్సరాలు తరబడి ఖాళీగా ఉన్నాయి. 50 వేల కేసులు పెండింగులో ఉన్నవి. దాదాపు 50 వేలకేసులలో 10 లక్షలమంది ఉద్యోగస్థులు ఉన్నారు. జిల్లా కోర్టులు తాలూకా మెజిస్ట్రేటు కోర్టులు ఎట్లాగు ఉంటున్నాయో చెప్పనక్కరలేదు. దీని విషయం ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను. కొన్నిచోట్ల ఎక్జిక్యూటివ్ మెజిస్ట్రేట్స్ జుడిషియల్ మెజిస్ట్రేట్స్‌గా పని చేస్తున్నారు. ఆ విధంగా ఉండకూడదు. ఎందుకంటే వారికి సమయం చాలదు. యిట్లా

ండకూడదని నిజాంకాలం నుంచి, బ్రిటీష్‌కాలం నుంచి ఉండకూడదని చెబుతూనే న్నాము. వారే జుడిషియల్ మెజిస్ట్రేట్‌గా ఉంటే కేసులు ఎక్కువగా క్లియరు చేయలేదు. మ్మం జిల్లా భద్రాచలంలో జుడిషియల్ మెజిస్ట్రేట్ వేరేగా లేరు. కర్నూలు జిల్లాలో కూడా ట్లాగే ఉంది పరిస్థితి. దాని నుంచి ఎందుకు విడదీయరు. ఈ విషయాన్ని సీరియస్‌గా లోచించాలని మనవి చేస్తున్నాను.

ప్రింటింగు గురించి 24 కోట్ల రూపాయలు కేటాయించారు. ప్రెస్‌కు 12 కోట్ల రూపాయలు కేటాయించారు. మన దగ్గర దీనికి సంబంధించినంతవరకు పనిచేసే కార్మికులు న్నారు. వారితో పని తీసుకోవడంలేదు. వీరిని ప్రభుత్వము ఉపయోగించుకోకుండా ప్రయివేటు ప్రెస్‌లకు యిస్తున్నారు. దీని వెనుక చిదంబర రహస్యం ఏమిటి? లెటర్ ప్రెస్ ప్రొసెస్ – దీని గురించి ఆధునికమైన మెషినులు లక్షల రూపాయలు ఖర్చు పెట్టి తెప్పించారు. అవి సంవత్సరాలు తరబడి ఐడిల్‌గా పడి ఉన్నాయి. వాటి సీలు తీయకుండా ఉంచారు. యిందుకు కారణం ఆ శాఖామాత్యులు వారి సమాధానంలో చెప్పాలి. యిది యదార్థమైన విషయం. ఈ రకమైన ప్రెస్‌తో పని తీసుకోవాలి. అవసరమైన నిపుణులు ఉన్నారు. ఈ అధునాతనమైన మెషిన్ ఎందుకు మూలపడి ఉందో అందుకు కారణాలు ఏమిటో ఆ వివరాలు కావాలి. దీనికి సంబంధించినంతవరకు అమలు చేయాలంటే సూపర్వైజింగు కమిటీని ఏర్పాటు చేయాలి. అందులో ప్రెస్ డైరక్టరు, పాఠ్యపుస్తకాల డైరక్టరు, ప్రింటింగు డైరక్టరు, సమాచార డైరెక్టరు, సామాన్య కార్మికుల నుంచి ఒకరు మొత్తం అయిదుగురితో కలిసి సూపర్వైజింగు కమిటీ ఉండాలి. ఇక్కడ ప్రెస్ ఉంటే ఎక్కడకో బయటకు పోయి పని చేసుకోమంటారు. అవకాశం ఉండి కూడా బయట పని చేయించడం ఏమిటి? అందువలన ఈ విషయం సీరియస్‌గా ఆలోచించవలసిన అవసరం ఉంది. జైలు శాఖ కూడా ఈ డిమాండులో ఉందనుకుంటున్నాను. దాని గురించి కూడా రెండు విషయాలు చెబుతాను. చాలామంది జైళ్లలో ఉన్నవారే. మంత్రిగారు కూడా జైలులో ఉన్నారనుకుంటున్నాను; స్వాతంత్రోద్యమంలో. నేను నాలుగు సంవత్సరాలు జైలులో నిజాం ప్రభుత్వ, మీ ప్రభుత్వ హయాములో ఉన్నాను. జైళ్లలోని పరిస్థితి ఏమీ మార్పు రాలేదు. చాలా దారుణంగా చెబుతారు. కన్‌విక్ట్స్ ఉంటారు. వారిలో వారికి మధ్యన జైళ్లలో తగవులు పెడతారు. హంగర్‌స్ట్రైక్ చేస్తే వారిని బాదేది బాదేది. మార్పు తీసుకుని వచ్చే పద్ధతి ఉండాలి. పుట్టుకతో ఎవరూ నేరస్థులు కారు. వారిని సంస్కరించవలసిన అవసరం ఉంది. ఒకసారి మేము జైలులో ఉండగా ఒక చిన్న పిల్లవాడు జైలుకు వచ్చాడు. ఏరా జైలుకు ఎందుకు వచ్చావు, ఏమి చేశావంటే నాకు ఆకలివేసి 10 రూపాయలు దొంగతనం చేసి జైలుకు వచ్చాను. యిప్పటికి నాలుగుసార్లు వచ్చాను. ఎక్కడ దొంగతనం జరిగినా నన్ను తంతున్నారు. నేను దొంగతనం చేశానని చెప్పి నన్ను జైలుకు తీసుకొని వచ్చి జైలులో పెడుతున్నారని పిల్లవాడు చెప్పాడు. అంటే వరుసగా నేరస్థులను మనమే చేస్తున్నామన్నమాట. చాలా భాగము మార్పు వచ్చిందనుకోండి. కాదని అనటంలేదు. సబ్ జైళ్ల పరిస్థితి చాలా అధ్వాన్నంగా వుంది అక్కడ పరిశుభ్రతలేదు. నీరు లేదు. లైట్లు లేవు. ఇరుకైన గదులున్నాయి. అటువంటి పరిస్థితులలో మార్పు తీసుకొని రావలసిన అవసరం ఎంతయినా వుంది.

పెన్షన్ కూడా ఇందులో ఒక భాగము. వృద్ధాప్య పెన్షన్, వితంతు పెన్షన్ కేసులు డి.టి.ఓ. ఆఫీసులో సంవత్సరాల తరబడి పెండింగులో వున్నాయి. వారికి పెన్షన్ ఇవ్వడం

లేదు. ఉదాహరణకు 3 సంవత్సరాల నాడు శాంక్షన్ అయినవి ఇప్పటికి ఇవ్వనివి వున్నాయి. అలాంటి కేసులుగల లిస్టు తమరికి అందజేస్తాను. ప్రభుత్వోద్యోగుల పెన్షన్ విషయంలో బ్రతికి వుండగా చంపి, బ్రతికి వున్నట్లుగా సర్టిఫికెట్ తీసుకొని రమ్మని అన్నటువంటి ఉదంతాలున్నాయి. ఉదాహరణకు పత్రికలలో చూస్తున్నాము. ఇందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవడంద్వారా అప్పుడే పరిస్థితిని బాగు చేయగలుగుతామని మనవి చేస్తున్నాను. పోలీసు వుంది. పోలీసుపైన దాడి చేయడమే కాదు మా బాధ్యత. పోలీసులు సమాజంలో ఒక భాగము. ఏ ప్రభుత్వానికైనా పేరురావలెనంటే, పోలీసు వ్యవస్థను గురించిన దానిమీదనే ఆధారపడి వుంటుంది. లా ఎండ్ ఆర్డరు కాపాడడం అత్యంత కీలకమైన వ్యవస్థ. మానవులలో మార్పు తీసుకొని రావలెను. దానితోపాటు, వారి సంక్షేమం పట్ల చాలా జాగ్రత్త వహించవలసిన అవసరం వుంది. ఉదాహరణకు మారుమూల ప్రాంతాలలో పనిచేసే, ఎస్.ఐ.; డి.ఎస్.పి.లు, సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు, కానిస్టేబుల్స్ ప్రతి ఒక్కరూ వుంటారు. వారి పిల్లలు చదువుకోవాలంటే, అక్కడ వారికి ఏ రకమైన అవకాశాలుండవు. అదువల్ల, జిల్లా హెడ్‌క్వార్టర్సులో, రాజధాని నగరంలోనే ప్రభుత్వము తరఫున హాస్టలు నడిపే అవకాశం కల్పిస్తే, వాళ్లకు ఏరకమైన దిగులు వుండదు. అప్పుడే వారి పిల్లలకు మంచిగా చదువుకొనుటకు అవకాశం ఏర్పడుతుంది. అది ఇప్పుడులేనందువల్ల, కుటుంబం ఒకచోట, పిల్లలు ఒకచోట వుండడం జరుగుచున్నది. సమర్థవంతంగా వ్యవహరించే ఆఫీసర్లకు మంచి అవకాశం కల్పించాలి. ఇండ్లకోసము కేటాయించిన మొత్తం చూడండి. ఎంత కేటాయించారు? రిటైర్ అయి ఇంటికి రాగానే వుండడానికి పర్మనెంటు ఇల్లువారికి ఏర్పాటు చేయాలి. ఇండ్లులేని కానిస్టేబుల్స్ చాలా మంది వున్నారు. ఉదాహరణకు మారుమూల ప్రాంతములో పనిచేసే ఒక కానిస్టేబుల్‌కు రోజుకు ఆయన తినాలంటే, ప్రజల దగ్గరకు పోయి తినాలి. ఎవరూ పెట్టకపోతే, బెదిరించాలి. మూడు సంవత్సరాల క్రిందట రూ. 5లు ఇచ్చేవారు. ముందుగా 3–4 నెలలు ఖర్చు పెట్టుకొని, స్వంతంగా తిరగాలి. ఆ తరువాత, 3–4 నెలలకో అప్పుడయినా పై ఆఫీసర్లకు దయవచ్చి, బిల్లు వేస్తే, అది డి.టి.ఓ.లో కోత జరుగకుండా వుంటే 3 నెలలు అయిన తరువాత అతను ఖర్చుచేసిన ఎమౌంట్ వస్తుంది. లేకపోతే తన జీతంలో నుంచి ఖర్చు చేసుకోవలసి వుంటుంది. ఈ ఇబ్బంది లేకుండా వుండాలంటే, ఎవరికయినా గాని ఎడ్వాన్సుగా డబ్బు ఇవ్వాలి. ఈవాళ వారిచ్చే పద్ధతి సరియైనది కాదు.

అనేకచోట్ల పోలీసు స్టేషన్లు లేవు. మండల్ ఆఫీసులున్నచోట పెడతామని అన్నారు. అంతకు పూర్వం వున్నచోట కూడా కాగితాలు పెట్టుకొనే దానికి వీలులేదు. పోలీసు స్టేషన్లు పెడితే వారికి అవసరమైన కాగితాలు ఇవ్వరు. సామాన్లు ఇవ్వరు. నాకు బాగా తెలుసు. నన్ను ఒక కేసులో దుర్మార్గంగా పెట్టారు. చార్జిషీట్ పెట్టమని అంటే, దయచేసి కాగితాలు ఇప్పిస్తే, చార్జిషీట్ పెడతామని అన్నారు. అంటే, పోలీసు స్టేషన్లు ఎంత అధ్వాన్నంగా వున్నాయో అర్థం చేసుకోండి. దయచేసి ఆ పరిస్థితిని మార్చే కార్యక్రమాన్ని చేపట్టాలి. ఏజెన్సీ ఏరియాలో పోలీసు స్టేషన్స్ పెట్టారు. లా ఎండ్ ఆర్డర్ కాపాడమని అంటారు. అక్కడ వెహికల్ వుండదు. 30–40 కి.మీ. పరిధిలో ఆ ఏరియా వుంటుంది. అలాంటి స్టేషన్లను గమనంలోకి తీసుకోవాలి. లా అండ్ ఆర్డర్ అంటే 'లా' పుస్తకాల వరకు పరిమితమై, ఆర్డర్ మీ చేతుల్లో పరిమితమైతే, అప్పుడు, 'లా' అండ్ ఆర్డర్ నిష్పక్షపాతంగా వ్యవహరించాలి. దానితోపాటు, అధికారుల చర్యలు కఠినంగా వుండాలి. తప్పు

చేసిన వారిని కఠినంగా శిక్షించండి. వారి ఎడల కఠినంగా ఉండాలి. ఆ విధంగా వుండకుండా వుంటే చరిత్ర మనలను క్షమించదు. ఏ పార్టీ అయినా క్షమించదు. ప్రభుత్వము చాకచక్యంగా ప్రవర్తించాలి. ఈవాళ లేనిది వుందని చెప్పుకోవడం సరియైనది కాదు. ఏ. ప్రభుత్వమైనా జాగ్రత్తగా వ్యవహరించకపోతే అది సరియైన పద్ధతికాదని మనవి చేస్తూ ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

**Mr. Deputy Speaker:-** The House is adjourned to meet at 8-30 a.m. on 23rd April, 1990.

(The House then adjourned at 1-45 p.m. to meet again at 8.30 a.m. on Monday, the 23rd April, 1990.)